ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
epaper.vaartha.com WWW.VAARTHA.COM
రాజమహేంద్రవరం : fb.com/vaartha
PUBLISHED FROM RAJAHMUNDRY, VIJAYAWADA, HYDERABAD, VISAKHAPATNAM, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM,SRIKAKULAM
4-11-2023 శనివారం సంపుటి : 29 సంచిక : 275, పేజీలు : 12 వెల : 6.50

డ్రైవర్ వద్ద రూ.5 కోట్ల నగదు స్వాధీనం 5లో

అక్రమంగా అమెరికాలోకి.. 97వేల మంది అరెస్టు

# కులగణనకు కేబినెట్ ఓకే

## ఉన్నత పాఠశాలల్లో నైపుణ్యాభివృద్ధి కేంద్రాలు

## ఆర్అండ్‌బిలో 467 పోస్టుల భర్తీకి కేబినెట్ ఆమోదం

## జర్నలిస్టుల ఇళ్ల స్థలాలకు అనుమతి

## హైడ్రోజన్, గ్రీన్ అమ్మోనియా ఉత్పత్తిప్లాంట్‌కు గ్రీన్‌సిగ్నల్



**విజయవాడ,నవంబరు3,ప్రభాతవార్త ప్రతినిధి:** ఏపీ మంత్రి మండలి సమావేశం సీఎం జగన్ అధ్యక్షతన సచివాలయంలో జరిగింది.38 అజెండా అంశాలు కీలకంగా జరిగిన ఈ మండలి బేటీలో కీలక తీర్మానాలు చేసారు.ఏపీ ప్రభుత్వం ఉద్యోగుల ఆర్డర్ డ్రాప్ట్-2023కు మంత్రి మండలి ఆమోదంతెలిపింది. రాష్ట్రంలో కులగణన సర్వే చేపట్టాలనే ప్రతిపాదనకు కేబినెట్ గ్రీన్‌సిగ్నల్ ఇచ్చింది. స్టేట్ ఇన్వెస్ట్‌మెంట్ ప్రమోషన్ బోర్డు(ఎస్ఐపీబీ) సమావేశంలో ఇటీవల మొత్తంగా రూ.19,037 కోట్లు పెట్టుబడులకు ఆమోదం తెలిపింది. 69,5656 మందికి ఈ పరిశ్రమల ద్వారా ఉద్యోగాలు లభిస్తాయి. రూ.4,640కోట్లు పెట్టుబడితో చిత్తూరు జిల్లా పుంగనూరులో ఎలక్ట్రిక్ బస్సుల తయారీ పరిశ్రమ, విజయనగరంజిల్లా ఎస్‌కోటలో జెఎస్‌డబ్ల్యూఇండస్ట్రియల్‌ను రూ.531 కోట్ల పెట్టుబడితో ఏర్పాటు చేస్తారు. శ్రీకాకుళం జిల్లా అచ్యుతాపురం ఎస్ఈజెడ్‌లో స్మైల్ కంపెనీ ఆధ్వర్యంలో రూ.166 కోట్లు పెట్టుబడితో ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్ ఎలక్ట్రానిక్ ప్రొడక్ట్స్ తయారీ యూనిట్‌ను, నెల్లూరుజిల్లా కృష్ణపట్టణం కోస్టల్ ఆంధ్రా పవర్‌లిమిటెడ్(రిలయన్స్ పవర్) తన పారిశ్రామిక కార్యకలాపాన్ని మార్చుకునేందుకు సమావేశంలో నిర్ణయం చేసారు. వీటన్నింటికి ఎస్ఐపీబీ ఆమోదం తెలిపింది. థర్మల్ పవర్ స్థానంలో కొత్త తరహా, సాంప్రదాయేతర పర్యావరణహిత గ్రీన్ హై డ్రోజన్,గ్రీన్ అమ్మోనియా ఉత్పత్తి ప్లాంటుకు ఎస్ఐపీబీ ఆమోదం తెలిపింది.దీనికి రూ.6,174 కోట్లు పెట్టుబడి అవుతుంది.ఇవి కాక తూర్పుగోదావరి జిల్లా కడియం వద్ద రూ.4వేలు కోట్లుతో ఆం ధ్రా పేపరు లిమిటెడ్ విస్తరణ,విశాఖ పట్టణం జిల్లా అచ్చుతాపురం ఎస్ఈజెడ్‌లో ఏటీపీ టైర్ లిమిటెడ్ విస్తరణను రూ. 679కోట్లు పెట్టుబడి చేపట్టాలని సమావేశంలో నిర్ణయించారు.తిరుపతి జిల్లా శ్రీకాళహస్తి సమీపంలో ఎలక్ట్రోస్టిల్ లిమిటెడ్ కంపెనీని రూ.933 కోట్లు పెట్టుబడి విస్తరించేందుకు. ఏలూరు జిల్లా కొమ్మూరు వద్ద రూ.114 కోట్లు పెట్టుబడితో శ్రీవెంకటేశ్వర బయోటెక్ లిమిటెడ్‌కు, విశాఖ పట్టణం జిల్లా పద్మనాభ మండలం మద్దివద్ద రూ.50 కోట్లు పెట్టుబడితో ఒరిల్ ఫుడ్స్ లిమిటెడ్ ఏర్పాటుకు ఎస్ఐపీబీ ఆమోదం తెలిపింది.సంబంధిత ప్రతిపాదనలను మంత్రి మండలి సమావేశం ఆమోదించింది. వైఎస్సార్ సున్నా వడ్డీ పంట రుణాలు,వైఎస్సార్ కల్యాణ్‌మస్తు-షాది తోఫా మూడో విడత,జగనన్న విద్యాదీవెన మూడో విడుతకు ఆమోదం లభించింది. జర్నలిస్టులకు ఇళ్ల స్థలాల కేటా యిం పునకు పచ్చజెండాను సీఎం జగన్ ఊపారు. ≫2

## చంద్రబాబుపై కేసులు

# రాజకీయ కుట్రలే

## సిఎంపై గవర్నర్ కేంద్రానికి ఫిర్యాదు చేయాలి: మీడియాతో టిడిపి నేతలు

**అమరావతి, నవంబర్ 3, ప్రభాతవార్త ప్రతినిధి:** పిచ్చి సిఎం పిచ్చి పనులపై ప్రజలంతా ఆలోచన చేయాలని, కక్షసాధింపులే ధ్యేయంగా బతుకుతున్న జగన్ వద్ద నిజంగా చంద్రబాబు తప్పుచేశారనే ఆధారాలు ఉంటే, నాలుగేళ్లపాటు అగేవారా? అని టిడిపి శ్రేణులు ప్రశ్నించాయి. ఇసుకాసురుడు జగన్ రెడ్డి రూ.40వేల కోట్ల ఇసుక దోపిడీని టిడిపి అధినేత చంద్రబాబు ఆధారాలతో సహా ప్రజల ముందు పెట్టారన్న అక్కసుతోనే ఆయనపై ఇసుక కేసు పెట్టారని విమర్శించారు. నాలుగేళ్లలో టిడిపి నేతలపై ఇటీవల చంద్రబాబుపై పెట్టిన తప్పుడు కేసులకు సంబంధించి ఏ ఒక్క కేసులో అయినా ఈ ప్రభుత్వం చార్జిషీట్ వేసిందా? అని నిలదీశారు. రాజకీయ కక్షసాధింపుల్లో భాగంగా పెడుతున్న కేసులు కాబట్టే చార్జిషీట్లు వేయటంలేదని అన్నారు. శుక్రవారం టిడిపి జాతీయ కార్యాలయంలో పార్టీ పొలిట్ బ్యూరో సభ్యుడు బొండా ఉమామహేశ్వరరావు మాట్లాడుతూ గతంలో దేశంలో అధ్వాన్న రాష్ట్రంగా బీహార్ పేరు చెప్పేవారని, ఇపుడు ఆస్థానాన్ని ఎపి భర్తీ చేసిందన్నారు. ఎపిని పరిపాలిస్తున్న ≫2



## యధావిధిగా చంద్రబాబు

# బెయిలు షరతులు

## రాజకీయ ర్యాలీల్లో పాల్గొన రాదు మీడియాతో మాట్లాడ కూడదు -హైకోర్టు తీర్పు

**విజయవాడ,నవంబరు3,ప్రభాతవార్తప్రతినిధి:** తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబు మధ్యంతర బెయిల్ ఉత్తర్వుల్లో ఇచ్చిన ప్రతి షరత్తును పాటించి తీరాల్సిందేనని ఏపీ హైకోర్టు శుక్రవారం ఇచ్చిన తీర్పు స్పష్టం చేసింది.బెయిల్ షరతులను వక్రీకరించి వివరించే విధానాలపైన చంద్రబాబు న్యాయవాదులు సమన్వయంతో వ్యవహరించాలని హైకోర్టు వెల్లడించింది.హైకోర్టులో న్యాయవాదుల మధ్య వాద,ప్రతి వాదనలు సాధారణ న్యాయ ప్రక్రియని హైకోర్టు వ్యాఖ్యానించింది.ఈ సందర్భంలో కొన్ని అంశాలపై చట్టబద్దంగానే స్పష్టత కోసం ప్రశ్నలు వేస్తోంది.వీటికి అత్యంత ప్రాధాన్యతనిస్తూ ప్రచారం చేయడం సరికాదని న్యాయస్థానం వ్యాఖ్యానించినట్లు సమాచారం.స్కిల్ స్కామ్ అంశాలను మీడియాతో మాట్లాడటం, రాజకీయ ర్యాలీల్లో పాల్గొన వద్దనే అంశాల్లో ఇచ్చిన ఆదేశాలు కచ్చితంగా అమలు చేయాలన్నారు.లేని పక్షంలో మధ్యంతర బెయిల్ రద్దు అంశంపై నిర్ణయం తీసుకుంటామని హెచ్చరించింది.అయితే చంద్రబాబు బెయిల్ షరతులను పాటిస్తున్నారా?లేదా అనే అంశంపై ఇద్దరు డీఎస్పీల పర్యవేక్షణకు సీఐడీ ప్రత్యేకంగా అనుమతికోరడం సరికాదని వ్యాఖ్యానించి, ఈ అభ్యర్ధనను తోసి పుచ్చింది. చంద్రబాబు బెయిల్‌పై అదనపు షరతులు విధించాలంటూ సీఐడీ దాఖలు చేసిన అనుబంధ పిటిషన్‌పై హైకోర్టు తీర్పు వెలువరించింది. స్కిల్ స్కామ్ కేసు అంశాలపై గతంలో ఇచ్చిన అన్ని షరతులు అన్ని పాటించాల్సిందేనన్నారు.

## జగన్ ఆర్థిక వ్యవహారాల కేసు

# సిబిఐకి 'సుప్రీం' నోటీసులు



**విజయవాడ,నవంబరు2,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీ సీఎం జగన్ ఆర్థిక వ్యవహారాలు, లావాదేవిలపై దాఖలైన పిటిషన్‌పై తదుపరి విచారణను శుక్రవారం సుప్రీంకోర్టు 2024 జనవరికి వాయిదా వేసింది.వైకాంగ్రెస్ పార్టీకి చెందిన తిరుగుబాటు అభ్యర్థి నర్సాపురం ఏంపీ కనుమూరి రామ కృష్ణంరాజు ఈ పిటిషన్ దాఖలు చేసారు.సీఎం ఆర్థిక వ్యవహా రాలపై సీబీఐ విచారణను 10ఏళ్ళగా విచారిస్తోందని పిటిషన్‌లో వివరిం చారు.ఈ కేసు విచారణను ఇతర రాష్ట్రాలకు బదలాయించాలని పిటిషనర్ కోరారు.సీబీఐ నమోదు చేసిన 11 కేసులు ఇప్పటి వరకు 3,041 సార్లు వాయిదాపడ్డాయి,వీటి విచారణ త్వరగా జరిపి నిందితులను శిక్షించాలన్న ఉద్దేశంతో సీబీఐలో కన్పించడం లేదని పిటిష నరు ఆరోపించారు.ఈ కేసుల్లో ప్రధాన నిందితుడిగా ఉన్న జగన్‌కు ఇష్టానుసారంగా వాయిదాలు కోరే స్వేచ్ఛను ఇచ్చారు.దీని వల్ల ఈ కేసుల విచారణకు అంతులేకుండా పోతుంది. ప్రస్తుతం పరిస్దితులను బట్టి చూస్తుంటే కేసుల విచారణ ప్రారంభమయ్యే పరిస్దితే కనిపించడం లేదన్నారు. అందువల్ల సర్వోన్నత న్యాయస్దానం జోక్యం చేసుకుని వీటి విచారణను మరో రాష్ట్రానికి బదిలీ చేయాలని ఏంపీ కనుమూరి రామకృష్ణంరాజు తన పిటిషన్‌లో కోరారు. సీఎం జగన్, ఎంపీ విజయసాయిరెడ్డి,సహా ప్రతివాదులుగా ఉన్న అరబిందో, హెటిరో గ్రూప్, ట్రైడెంట్ లైఫ్ సైన్సెస్. ఎం. శ్రీనివాసరెడ్డి, కె.నిత్యానందరెడ్డి, పి.శరత్‌చంద్రరెడ్డి, బీపీ ఆచార్య, యద్దనపూడి విజ యలక్ష్మి,పీఎస్ చంద్రమౌళి, జగతి పబ్లికేషన్స్,జనని ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ సంస్థలకు సుప్రీం కోర్టు నోటీసులు జారీ చేసింది.

# పరాకాష్టకు చేరిన దళితుల అణచివేత

## టిడిపి నేత లోకేష్



**అమరావతి, నవంబర్ 3, ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్రంలో నాలుగున్నరేళ్ల సైకో పాలనలో దళితులకు రక్షణ లేకుండా పోయిందని, జగన్‌రెడ్డి ప్రభుత్వంలో డాక్టర్ సుధాకర్ నుంచి దళిత డ్రైవర్ సుబ్రహ్మణ్యం ≫2






శుక్రవారం న్యూఢిల్లీలో జరిగిన 'చాణక్య డిఫెన్స్ డైలాగ్' కార్యక్రమంలో పాల్గొన్న ఉపరాష్ట్రపతి ధన్‌ఖడ్

# కులగణన సర్వేకు కేబినెట్ ఓకే

వెంటనే ఈ ప్రతిపాదనకు ఆమోదం తెలపాలన్నారు.జగనన్న ఆరోగ్య సురక్షపై స్టేటస్ రిపోర్టుకు ఆమోదం తెలిపింది.పలు పరిశ్రమలకు భూకేటాయింపులకు ఆమోదం తెలిపింది.కర్నూలులో రెండవ నేషనల్ లా యూనివర్సిటీకి మరో 100 ఎకరాల భూకేటాయింపు కేబినెట్ చర్చించి ఆమోద ముద్రవేసారు.పోలవరం నిర్వాశితుల ఇళ్ళపట్టాలు, స్థలాల రిజిస్ట్రేషన్‌కు స్టాంప్ డ్యూటీ, రిజిస్ట్రేషన్ ఫీజు, యూజర్ ఛార్జీల మినహాయింపు నిర్ణయానికి ర్యాటిఫై చేసింది.అణగారిన వర్గాల అభ్యున్నతికి కులగణన మరింత ఉపయోగపడుతుందని సీఎం జగన్ వ్యాఖ్యానించారు.కులగణన బిల్లుపై చర్చ సందర్భంగా సీఎం జగన్ మాట్లడుతూ జాతీయ స్థాయిలో కులగణనలో జరుగుతున్న జాప్యం దృష్ట్యా రాష్ట్ర ప్రభుత్వమే ఈ కార్యక్రమాన్ని చేపట్టిందని సీఎం జగన్ అన్నారు.మంత్రులందరు జగనన్న సురక్ష కార్యక్రమంలో భాగస్వాములు కావాలన్నారు. నవంబర్ 15 నుంచి డిసెంబర్ 15 వరకు ఆరోగ్య శ్రీపై మరోసారి అవగాహన కార్యక్రమం ఏర్పాటుచేస్తున్నామన్నారు.6,790 ప్రభుత్వ స్కూళ్లలో ఫ్యూచర్ స్కిల్స్‌పై బోధన అన్నారు. క్రీడాకారుడు సాకేత్ మైనేనికి గ్రూప్-1 ఉద్యోగం ఇవ్వాలని నిర్ణయం మం త్రి మండలి తీసుకుంది.ఫెర్రో అలైన్ కంపెనీలకు ఎలక్ట్రిసిటీ ఛార్జీలు మినహాయింపు కల్పించారు.దీంతో ప్రభుత్వంపై రూ.766కోట్లు భారం పడుతుంది.50వేల మంది కార్మికులు ఆధారపడినందుకు నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా 6790 ఉన్నత పాఠశాలల్లో నైపుణ్యాభివృద్ధి కోసం కేంద్రాల ఏర్పాటుకు కేబినేట్ ఆమోదం తెలిపింది.కర్నూలు జిల్లాలో 800 మెగా వాట్ల పవన విద్యుత్తు ప్లాంట్ ఏర్పాటుకు ఆమోదం తెలిపింది.పిడుగురాళ్ళ మున్సిపాలిటీకి చెందిన ఎకరం భూమి తనఖాపై కేబినేట్‌లో చర్చ జరిగింది. మున్సిపాలిటీలో రూ.8కోట్ల రుణ సేకరణకు అనుమతించాలని కేబినేట్‌కు పురపాలక శాఖ ప్రతిపాదించింది.రోడ్లు,భవనాలశాఖ గెస్టహౌస్‌లలో ఔట్ సోర్సింగ్ పద్దతిలో 467 పోస్టుల భర్తీకి కేబినేట్ ఆమోదం తెలిపింది.వ్యవసాయ,వ్యవసాయ,సహకార శాఖకు రూ.అయిదువేల కోట్లకు గ్యారంటీ ఇస్తూ మార్క్‌ఫెడ్ ద్వారా రుణం ఇవ్వాలని నిర్ణయించారు.మార్కాపురం మెడికల్ కాలేజీలో న్యూరాలజీ డిపార్ట్‌మెంట్‌లో 21 పోస్టు క్రియేషన్‌కి కేబినేట్ ఆమోదం తెలిపింది. జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు ఇవ్వాలని నిర్ణయించింది మంత్రిమండలి.ఐదేళ్ల అనుభవం ప్రతిపాదనకు మూడు సెంట్లు ఇళ్ల స్థలం ఇవ్వాలని నిర్ణయించారు. ఈ మేరకు ఎన్నికల హామీని నిలబెట్టుకున్నట్లు ఈ ప్రతిపాదనను మంత్రివర్గం ఆమోదించిన సందర్భంగా సీఎం జగన్ వెల్లడించారు. ప్రతి ఒక్కరు ఆరోగ్యశ్రీ యాప్ డౌన్‌లోడ్ చేసుకునే వీలుగా నిర్ణయం తీసుకున్నారు.

**విపక్షాల దుష్ప్రచారాన్ని బలీయంగా తిప్పి కొట్టండి:** ప్రభుత్వంపై విపక్షాల దుష్ప్రచారాన్ని బలీయంగా తిప్పి కొట్టాలని మంత్రిమండలి సమావేశం అనంతరం అందుబాటులో ఉన్న మం త్రులు,ఎంఎల్‌ఏలు, ఎంఎల్‌సీలతో సీఎం జగన్ వ్యాఖ్యానించారు.నేరాలు చేసి,చేసి వ్యవస్థలను మేనేజ్ చేసి బయటపడాలని ప్రయత్నించిన చంద్రబాబు తాను తీసుకున్న గోతిలో తానేపడ్డారని సీఎం జగన్ అన్నట్లు సమాచారం. సామాజిక సాధికార యాత్రకు స్వచ్ఛందంగా జనం తరలివస్తున్నారంటే అది మన ప్రభుత్వంపై ప్రజలకున్న నమ్మకం అన్నారు. 53 నెలల్లో మంచే చేశాం,ధైర్యంగా ప్రజల్లోకి వెళ్లామన్నారు.మనం ధైర్యంగా వెళ్ళగలమన్నారు.చంద్రబాబు ఎన్ని తప్పులు పద్దా, జనం ఆయనను నమ్మరన్నారు.మనం ప్రజలతో మమేకమవుతూ జనం సహాయంతోనే తిరిగి అధికారంలోకి వస్తామన్నారు.

# చంద్రబాబుపై కేసులు రాజకీయ కుట్రలే

ఒక పిచ్చి వ్యక్తి వ్యవస్థలను దుర్వినియోగం చేస్తూ ప్రజలను, ప్రతిపక్షాలను వేధిస్తున్న తీరును గురించి పక్క రాష్ట్రాలు కథలు కథలుగా చెప్పుకుంటున్నాయని, నిజంగా ఏపి ప్రజలకు సిగ్గు చేటని బొండ ఉమా పేర్కొన్నారు. పిచ్చి సిఎం పిచ్చి పాలనపై గవర్నర్ దృష్టి పెట్టాలని, పిచ్చోడి చేతిలో రాయిలా మారిన జగన్ పాలనపై గవర్నర్ కేంద్రానికి నివేదిక ఇవ్వాలన్నారు. నిజమైన కేసులంటే, జగన్‌పై సిబిఐ, ఇడి పెట్టిన కేసులు, ప్రివెంటివ్ ఆఫ్ కరప్షన్ అంటే జగన్ ప్రజల నుంచి కొట్టేసిన రూ.43 వేలకోట్లను ఈడి చేయటమే అన్నారు.

**జగన్‌రెడ్డి ఇసుక కుంభకోణంలో ప్రధాన ముద్దాయిగా వెంకటరెడ్డి జైలుకెళ్లటం ఖాయం:** చంద్రబాబు ఎన్నికల వరకు జైలులోనే ఉంచాలనుకున్న ఈ మంత్రులు, ప్రభుత్వాన్ని, ఏమనాలని మాజీ మంత్రి ఆనంద్ బాబు ప్రశ్నించారు. చంద్రబాబుపై తప్పుడు కేసులు పెడుతూ, ఈ ప్రభుత్వం, సిఎం తమకు కొత్తదారి చూపారన్నారు. భవిష్యత్‌లో టిడిపి అధికారంలోకి రాగానే నేడు తప్పుడు కేసులు పెట్టినవారంతా మూల్యం చెల్లించుకుంటారన్నారు. జగన్‌రెడ్డి ఇసుక కుంభకోణంలో వెంకటరెడ్డి ప్రధాన ముద్దాయిగా జైలుకెళ్లటం ఖాయం అన్నారు. కుట్రలు, కుతంత్రాలతో చంద్రబాబును జైల్లో పెట్టి ఆనందించాలనుకునే వారిని ప్రజలు పిచ్చి కుక్కల్ని తరిమినట్లు తరిమేయటం ఖాయం అని అన్నారు. సీనియర్ టిడిపినేత, పొలిట్ బ్యూరో సభ్యుడు వర్ల రామయ్య మాట్లాడుతూ, నాలుగేళ్లలో టిడిపి నేతలపై ఇటీవల చంద్రబాబుపై పెట్టిన తప్పుడు కేసులకు సంబంధించి ఏ ఒక్క కేసులో అయినా ఈ ప్రభుత్వం చార్జిషీట్ వేసిందా? అని అన్నారు. రాజకీయంగా కక్ష తీర్చుకోవటానికే ప్రభుత్వం తప్పుడు కేసులు పెడుతోందన్నారు. జగన్‌రెడ్డి అవినీతి కేసుల విచారణలో ఏళ్లతరబడి జరుగుతున్న జాప్యంపై న్యాయస్థానాలు సమాధానం చెబుతాయా?, ప్రధాని సమాధానం చెబుతారా? అని ప్రశ్నించారు.

# రాజ్యసభ ఛైర్మన్‌కు క్షమాపణ చెప్పండి.. ఆప్ ఎంపీకి 'సుప్రీం'సూచన

**న్యూఢిల్లీ,నవంబర్3 :** సెలెక్ట్ కమిటీ వ్యవహారంలో రాజ్యసభ ఛైర్మన్ జగదీప్ ధన్‌ఖడ్‌కు బేషరతు క్షమాపణ చెప్పాలని ఆప్ ఎంపీ రాఘవ్ చద్దాకు సుప్రీం కోర్టు సూచించింది. ఢిల్లీ సర్వీసెస్ బిల్లును పరిశీలించే సెలెక్ట్ కమిటీలో కొంతమంది ఎంపీల పేర్లను అనుమతి లేకుండా చేర్చారనే ఆరోపణలతో ఆప్‌ఎంపీ రాఘవ్ చద్దా పై నిరవధిక సస్పెన్షన్ వేటు పడిన విషయం తెలిసిందే. దీని సవాలు చేస్తూ సుప్రీం కోర్టు చద్దా దాఖలు చేసిన పిటిషన్‌పై విచారణ జరుపుతోన్న సీజేఐ జస్టిస్ డీవై చంద్రచూడ్ నేతృత్వంలోని ధర్మాసనం.. కీలక సూచనలు చేసింది.ఈ వ్యవహారంలో రాజ్యసభ ఛైర్మన్ జగదీప్ ధన్‌ఖడ్‌ను కలిసి బేషరతు క్షమాపణ చెప్పాలని చద్దాకు సూచించింది. అదే విధంగా రాజ్యసభ ఛైర్మన్ సైతం ఆప్ ఎంపీ క్షమాపణలను సానుభూతితో పరిగణనలోకి తీసుకుని,వివాద పరిష్కారానికి చొరవ చూపుతారని ఆకాంక్షిస్తున్నట్లు తెలిపింది చద్దా పిటిషన్‌పై దీపావళి సెలవుల తర్వాత తదుపరి విచారణ చేపడతామని సీజేఐ జస్టిస్ డీవై చంద్రచూడ్, జస్టిస్ జేబీ పార్దీవాలా, జస్టిస్ మనోజ్ మిశ్రలతో కూడిన ధర్మాసనం తెలిపింది. ఈమధ్యలో జరిగే పరిణామాలను తమకు తెలియజేయాలని అటార్నీ జనరల్ వెంకట రమణి కోరింది. ఇదిలా ఉండగా.. ఢిల్లీ బిల్లును పరిశీలించే ప్రతిపాదిత సెలెక్ట్ కమిటీ భాగస్వాములను చేయడానికి కొంత మంది ఎంపీల పేర్లను వారి అనుమతి తీసుకోకుండానే చేర్చారనేది చద్దాపై ఉన్న అభియోగం. ఇందుకుగానూ సభ నుంచి సస్పెండ్ చేయాలంటూ భాజపా ఎంపీలు తీర్మానాన్ని ఆమోదించారు. దీంతో ఆగస్టు 11 నుంచి ఆయనపై నిరవధిక సస్పెన్షన్ అమలులో ఉంది. ఈ వ్యవహారంపై సభా హక్కుల కమిటీ విచారణ పెండింగ్ ఉంది.

# పరాకాష్టకు చేరిన దళితుల అణచివేత

వరకు ఎంతోమంది దళిత బిడ్డలు బలికాగా, తాజాగా మరో దారుణం చోటుచేసుకుందని టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ పేర్కొన్నారు. ఎన్టీఆర్ జిల్లా కంచికచర్ల అంబేద్కర్ కాలనీకి చెందిన దళిత యువకుడు కాండ్రు శ్యామ్‌కుమార్‌ను కొందరు శాడిస్టులు నిర్బంధించి, నాలుగు గంటలపాటు చిత్రహింసలపాలు చేయటమే కాకుండా, దాహం వేసి మంచినీళ్లు అడిగితే సభ్యసమాజం తలదించుకునేలా మూత్రం పోసి అవమానించారని లోకేష్ దుయ్యబట్టారు.. సిఎం జగన్‌కు ఏమాత్రం మనస్సాక్షి ఉన్నా ఈ అమానవీయ ఘటనకు బాధ్యులైన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. బాధిత దళితులకు న్యాయం చేసేందుకు ఏర్పాటైన చట్టబద్ధ సంస్థకు అధిపతి అయిన ఎస్సీ కమిషన్ ఛైర్మన్ విక్టర్‌బాబు ఈ ప్రభుత్వంలో నేనే బాధ్యుడిని అని వాపోవటం జగన్ జమానాలో దళితులపై అణచివేత చర్యలకు పరాకాష్ట అని లోకేష్ పేర్కొన్నారు.

SINGAM KUIL ORANGE FRIDAY
DrawDate on:03/11/23

DAY - SINGAM SERIES Dr No:211
1st Prize Rs.100000/- 338350
2nd Prize Rs.7000/- 11504
3rd Prize Rs.3500/-
25166 26148 55136 56268 60308
61530 66513 73312 86440 98720
4th Prize Rs.200/-
2386 2389 3520 4933 7351 7786 9591
9689 9889 9972
5th Prize Rs.100/-
0817 3812 5173 5907 5988 6050 6282
7041 7461 8566
6th Prize Rs.50/-
0036 1555 2688 4216 5235 6604 8993
0087 1597 2726 4232 5258 6903 9000
0199 1629 2734 4287 5322 6906 9056
0432 1673 2764 4297 5365 6937 9117
0610 1760 2789 4415 5484 6991 9145
0664 1808 2847 4676 5549 7008 9162
0692 1864 2877 4680 5572 7024 9231
0737 1914 2946 4768 5717 7136 9633
0827 2010 3121 4844 5722 7166 9752
0863 2109 3255 4910 6064 7241 9908
1013 2267 3369 4924 6197 7249
1025 2284 3448 5004 6200 7833
1176 2330 3544 5156 6332 7849
1260 2482 3979 5157 6462 8081
1380 2494 4146 5234 6534 8904

DAY - KUIL SERIES Dr No:211
1st Prize Rs.100000/- 465872
2nd Prize Rs.7000/- 91292
3rd Prize Rs.3500/-
17362 18014 24279 31099 37039
40432 53978 56256 61498 70023
4th Prize Rs.200/-
0050 1326 1634 3090 3165 3498 5389
7703 9368 9386
5th Prize Rs.100/-
0437 0984 1558 3490 4382 7281 7505
8179 8553 8860
6th Prize Rs.50/-
0026 1426 3098 4704 6391 7327 9159
0188 1565 3172 4760 6513 7425 9224
0379 1622 3245 4837 6546 7599 9242
0483 1640 3294 4934 6547 7793 9394
0556 1644 3437 4937 6663 7850 9485
0790 1668 3444 5046 6698 7867 9508
0911 1705 3627 5075 6806 7868 9613
0992 2324 3664 5255 6811 7897 9614
1034 2463 3864 5291 6836 8030 9728
1104 2719 3930 5535 7029 8271 9840
1213 2762 4028 5772 7092 8558
1224 2781 4270 6099 7096 8743
1238 2914 4422 6148 7176 8806
1346 2961 4641 6232 7288 8888
1383 3051 4648 6255 7292 8981

ROSA DEAR GOLD FRIDAY
DrawDate on:03/11/23

DAY - ROSA SERIES Dr No:211
1st Prize Rs.100000/- 597541
2nd Prize Rs.7000/- 89498
3rd Prize Rs.3500/-
13926 14931 34669 55651 61772
63783 69390 71640 74852 79044
4th Prize Rs.200/-
0615 1870 2149 3790 4269 4853 5411
8048 9270 9450
5th Prize Rs.100/-
0596 1899 2577 2741 4567 5277 5440
6227 7458 9908
6th Prize Rs.50/-
0408 2153 4202 5451 6669 8103 8914
0413 2494 4231 5477 6673 8147 9004
0533 2667 4310 5685 6743 8186 9089
0890 3403 4517 6099 6760 8190 9094
1013 3435 4602 6211 6825 8205 9122
1090 3460 4684 6257 6919 8270 9398
1206 3591 4780 6308 7033 8283 9652
1417 3776 4798 6340 7040 8300 9761
1509 3815 4799 6420 7066 8407 9778
1699 3839 4802 6538 7091 8522 9835
1893 3971 4989 6568 7098 8588
1922 3989 5022 6625 7347 8648
1950 4008 5188 6629 7380 8718
2104 4017 5328 6660 7951 8819
2126 4079 5447 6661 7996 8884

DAY - DEAR SERIES Dr No:211
1st Prize Rs.100000/- 172136
2nd Prize Rs.7000/- 12598
3rd Prize Rs.3500/-
05005 16055 17023 18938 27510
30491 32060 51351 89471 90002
4th Prize Rs.200/-
1219 1697 4320 4527 5042 5265 7038
7286 8073 8536
5th Prize Rs.100/-
0441 1918 2638 2650 3587 3640 6042
7149 7190 9131
6th Prize Rs.50/-
0022 1443 3238 4454 6018 7488 8975
0371 1465 3271 4582 6115 7569 9001
0397 1609 3328 4606 6200 7811 9108
0446 1683 3550 4667 6336 7824 9234
0455 1878 3588 4684 6338 7850 9446
0481 1917 3603 4921 6384 7873 9461
0503 2158 3770 4965 6554 7928 9493
0606 2513 3827 5095 6659 8043 9536
0753 2516 3889 5297 6688 8107 9721
0978 2627 3910 5331 6945 8114 9835
1032 2691 3950 5588 6949 8402
1094 2753 4123 5691 7002 8428
1105 2767 4245 5962 7011 8532
1336 3109 4310 5970 7074 8788
1372 3232 4420 5988 7083 8974

THANGAM VAIRAM CHARM FRIDAY
DrawDate on:03/11/23

DAY - THANGAM SERIES Dr No:211
1st Prize Rs.100000/- 834219
2nd Prize Rs.7000/- 28675
3rd Prize Rs.3500/-
16666 40562 45704 50197 90241
94561 95059 95240 95370 96532
4th Prize Rs.200/-
0971 1724 1813 2411 4012 4388 5517
6242 6807 8085
5th Prize Rs.100/-
0746 0891 1512 2915 3388 4953 5389
5911 6535 6896
6th Prize Rs.50/-
0062 1779 3136 4483 5579 7227 9056
0133 1807 3267 4515 5723 7246 9126
0147 1863 3335 4554 5877 7332 9220
0215 1894 3340 4579 5916 7367 9353
0242 1919 3369 4692 6067 7486 9419
0395 2048 3372 4937 6181 7770 9479
0409 2198 3590 4957 6324 7960 9800
0433 2208 3827 4989 6343 8162 9830
0663 2231 3838 5165 6422 8253 9940
0951 2403 3898 5242 6517 8453 9967
1149 2482 3914 5375 6757 8488
1187 2494 4172 5382 6933 8629
1430 2511 4315 5415 6971 8657
1664 2537 4348 5439 7167 8876
1669 2693 4418 5454 7198 8950

DAY - VAIRAM SERIES Dr No:70
1st Prize Rs.50000/- 527525
2nd Prize Rs.7000/- 81873
3rd Prize Rs.3500/-
02818 28720 40057 41578 53903
58861 68163 72327 97234 99702
4th Prize Rs.200/-
1372 1469 2598 3442 7882 8331 8710
9125 9567 9578
5th Prize Rs.100/-
0449 1420 3622 3720 5887 5987 6450
7206 9823 9914
6th Prize Rs.50/-
0070 1455 2956 4052 5692 7195 8831
0088 1549 3012 4233 5754 7292 9119
0327 1661 3031 4282 5814 7402 9403
0414 1681 3050 4303 6165 7473 9546
0483 1846 3103 4397 6235 7519 9622
0549 1954 3125 4489 6350 7802 9632
0612 1976 3233 4505 6383 7830 9644
0646 2022 3362 4544 6417 7876 9794
0665 2076 3542 4622 6466 8120 9813
0686 2192 3717 4660 6738 8146 9921
0723 2239 3864 4695 6780 8225
0755 2305 3882 4765 7040 8253
0873 2312 3909 4807 7045 8290
1135 2547 3980 4832 7106 8341
1141 2898 4007 4838 7186 8537

NALLANERAM MANI CHARM FRIDAY
DrawDate on:03/11/23

DAY - NALLANERAM SERIES Dr No:211
1st Prize Rs.50000/- 225591
2nd Prize Rs.7000/- 30252
3rd Prize Rs.3500/-
00664 15941 26673 26710 28923
29848 59078 59161 77671 88476
4th Prize Rs.200/-
0384 0585 2048 3021 5408 5862 7268
7870 8256 9135
5th Prize Rs.100/-
3685 4043 4450 4826 4992 5379 6302
6758 7807 8488
6th Prize Rs.50/-
0001 2202 3443 4475 5969 7771 9020
0003 2240 3548 4526 6031 7782 9088
0105 2558 3726 4571 6150 7871 9204
0163 2593 3752 4700 6431 7952 9299
0387 2678 3784 4701 6454 7986 9666
0391 2740 3804 4796 6617 8047 9675
0435 2785 3839 4798 6659 8179 9686
0566 2836 3911 4840 7175 8354 9717
0702 2857 4093 4923 7311 8397 9801
0733 2878 4097 5069 7324 8482 9985
1249 2933 4161 5323 7397 8734
1257 2968 4282 5438 7437 8755
1277 3199 4334 5623 7598 8783
2039 3212 4390 5743 7641 8789
2089 3329 4425 5940 7689 8823

DAY - MANI SERIES Dr No:70
1st Prize Rs.50000/- 713405
2nd Prize Rs.7000/- 19651
3rd Prize Rs.3500/-
09476 13505 32028 57291 64391
72473 75316 77189 95381 99277
4th Prize Rs.200/-
1051 1187 1440 2605 3564 5261 5496
6217 7183 8565
5th Prize Rs.100/-
0988 1478 2728 3300 4955 5903 6647
9294 9337 9566
6th Prize Rs.50/-
0041 1758 3689 4735 6149 7600 9442
0287 1843 3693 4786 6164 7754 9503
0323 1983 3714 4857 6252 8030 9538
0392 2011 3736 5103 6554 8040 9642
0408 2050 3761 5205 6821 8058 9819
0423 2052 3811 5224 6894 8088 9868
0459 2137 3833 5392 6967 8219 9873
0619 2437 3960 5559 6984 8312 9954
0799 2682 4090 5575 7076 8692 9965
0995 2774 4100 5635 7147 8800 9967
1000 2957 4209 5654 7156 8822
1402 2958 4216 5827 7245 9002
1626 3174 4404 5918 7365 9209
1631 3246 4509 5972 7486 9342
1701 3276 4643 6082 7495 9371

KUMARAN VISHNU STORM FRIDAY
DrawDate on:03/11/23

DAY - KUMARAN SERIES Dr No:211
1st Prize Rs.50000/- 825366
2nd Prize Rs.7000/- 77934
3rd Prize Rs.3500/-
16620 46415 49123 51197 52606
56248 66558 71178 79878 97131
4th Prize Rs.200/-
0386 0571 0666 1297 3453 3787 4581
4760 5031 7128
5th Prize Rs.100/-
4280 4834 7120 7506 7660 8080 8492
8870 9062 9127
6th Prize Rs.50/-
0117 1310 2764 5135 6627 8226 9328
0204 1431 2907 5202 6633 8262 9403
0328 1437 2955 5270 6737 8327 9409
0461 1657 3142 5378 7089 8384 9451
0533 1686 3177 5501 7409 8429 9572
0539 1772 3401 5527 7526 8446 9652
0540 1882 3693 5550 7550 8501 9918
0662 2163 4084 5683 7572 8676 9954
0669 2173 4223 5843 7709 8853 9968
0693 2328 4278 6168 7823 8937 9986
0744 2330 4439 6255 7838 8978
0852 2408 4616 6336 7912 9017
0869 2678 4644 6521 7920 9050
0926 2705 4713 6553 8020 9071
0967 2762 4876 6554 8222 9150

DAY - VISHNU SERIES Dr No:211
1st Prize Rs.50000/- 134621
2nd Prize Rs.7000/- 62415
3rd Prize Rs.3500/-
15701 21035 33963 36917 73242
74555 80862 87607 90078 94459
4th Prize Rs.200/-
0636 2033 3532 5748 6504 7788 8565
9164 9803 9858
5th Prize Rs.100/-
0351 0613 1050 5349 5406 5938 7560
8392 8487 9248
6th Prize Rs.50/-
0013 2103 3259 4566 5861 7434 8956
0191 2120 3347 4663 5945 7475 9234
0254 2127 3702 4694 6019 7679 9249
0257 2157 3730 4802 6037 7763 9412
0401 2192 3785 4948 6218 7918 9450
0414 2235 3798 4952 6335 7946 9483
0530 2518 3829 5018 6487 8123 9619
0960 2533 3868 5187 6600 8199 9673
0980 2604 3962 5275 6615 8243 9805
1175 2619 3985 5376 6818 8301 9982
1283 2716 4170 5462 6883 8374
1496 2752 4241 5532 6970 8408
1619 2862 4320 5602 7138 8428
1912 2913 4423 5612 7175 8453
1981 3080 4462 5678 7340 8617

SWARNALAXMI LION DIAMOND FRIDAY
DrawDate on:03/11/23

SWARNALAXMI SERIES Dr No:211
1st Prize Rs.50000/- 574415
2nd Prize Rs.7000/- 96605
3rd Prize Rs.3500/-
17344 17887 28419 39778 41108
41465 52396 63444 74908 96248
4th Prize Rs.200/-
1795 2412 3315 3834 4113 4799 5240
6881 7330 7358
5th Prize Rs.100/-
0391 0853 2600 3010 3018 3962 5578
5968 6158 6381
6th Prize Rs.50/-
0020 2042 3181 4615 6374 7470 8963
0251 2235 3375 4790 6405 7534 9251
0319 2442 3458 4797 6406 7636 9300
0623 2481 3510 5254 6502 7835 9302
1067 2556 3527 5326 6524 7943 9381
1111 2731 3598 5478 6586 8074 9492
1196 2853 3667 5566 6658 8099 9561
1226 2875 3697 5661 6751 8149 9569
1333 2993 3757 5783 6971 8160 9806
1427 3048 3970 5906 6991 8223 9887
1590 3059 4187 5914 7130 8314
1632 3090 4280 6037 7200 8479
1710 3117 4345 6084 7345 8595
1807 3160 4373 6219 7396 8660
1899 3173 4611 6341 7452 8894

DAY - LION SERIES Dr No:70
1st Prize Rs.50000/- 984339
2nd Prize Rs.7000/- 49342
3rd Prize Rs.3500/-
16424 27143 38527 49458 49908
51407 62723 73915 84524 95959
4th Prize Rs.200/-
0008 1256 2161 5097 5975 7572 8097
8548 8672 8868
5th Prize Rs.100/-
0000 2541 2715 4945 4965 5892 5997
6559 6781 7508
6th Prize Rs.50/-
0092 1384 3414 4298 5411 6631 8651
0180 1397 3441 4472 5448 6633 8973
0356 1495 3485 4672 5595 6971 9124
0433 1815 3486 4782 6007 7079 9146
0443 1964 3504 4797 6023 7275 9510
0464 2182 3659 4804 6044 7317 9535
0627 2271 3676 4807 6064 7330 9699
0880 2403 3971 4818 6109 7424 9743
0976 2506 3988 5011 6138 7454 9846
1033 2703 4025 5037 6187 7639 9983
1074 2859 4042 5085 6188 7732
1130 2892 4086 5096 6269 7874
1204 2961 4109 5119 6375 7985
1257 3397 4119 5208 6422 8191
1343 3399 4159 5341 6510 8412

# నామినేషన్ వేస్తాం...మంచి ముహూర్తం చెప్పండి

## జ్యోతిష్యుల వద్దకు అభ్యర్థుల పరుగు
## 9న దివ్యమైన ముహూర్తం, భారీ సంఖ్యలో నామినేషన్లకు ఏర్పాట్లు

**హైదరాబాద్, నవంబర్ 3, ప్రభాతవార్త :** తెలంగాణ అసెంబ్లీ ఎన్నికలలో కీలక ఘట్టానికి తెరలేచింది. నామినేషన్ల దాఖలు ప్రక్రియ శుక్రవారం ప్రారంభమైంది. కేంద్ర ఎన్నికల సంఘం షెడ్యూల్ ప్రకారం నోటిఫికేషన్ విడుదల కావడంతో నామినేషన్ల స్వీకరణ ప్రక్రియ మొదలైంది. అభ్యర్థులు నామినేషన్లు దాఖలు చేసేందుకు ఈనెల 10న చివరి తేదీగా ఎన్నికల సంఘం ప్రకటించడంతో ఆయా పార్టీల అభ్యర్థులు నామినేషన్లు దాఖలు చేసేందుకు సిద్ధమవుతున్నారు. ఇప్పటికే ఆయా పార్టీల నుంచి ఖరారైన అభ్యర్థులు సెంటిమెంట్‌ను సైతం పాలో అవుతున్నారు. మంచి ముహూర్తం చూసుకుని నామినేషన్ వేస్తే తమ గెలుపు ఖాయమనే విశ్వాసంతో ఆ తేదీ కోసం పంతుళ్ల వద్దకు పరుగులు పెడుతున్నారు. తమకు తెలిసిన పంతుళ్ల వద్దకు వెళ్లి పంచాంగం ప్రకారం తమ పేరు మీద ఏ రోజు ముహూర్త బలం బాగుందో అడిగి తెలుసుకుంటున్నారు. ఎన్నికలలో విజయం సాధించడానికి ఈ వారం రోజుల్లో ఏ రోజు ముహూర్తం బాగుందో తెలుసుకోవడానికి జ్యోతిష్యుల వద్దకు క్యూ కడుతున్నారు. వారి సలహా మేరకు తిధి, వార, నక్షత్రం వంటివి అన్నీ కలిసే రోజు చూసుకుని ఆ రోజు నామినేషన్ వేయడానికి అన్ని ఏర్పాట్లు చేసుకుంటున్నారు. ఈ క్రమంలో ఈనెల 3, 6, 9 తేదీల్లో ఎక్కువగా ముహూర్తాలు బాగున్నాయని జ్యోతిష్యులు పేర్కొంటున్నారు. మిగతా రోజుల్లోనూ కొంత వరకు బాగున్నప్పటికీ ఈ మూడు రోజుల్లో ముహూర్త బలం విశేషంగా ఉందని చెబుతున్నారు. ఇందులో భాగంగా నామినేషన్ల స్వీకరణ తొలి రోజయిన శుక్రవారం కొందరు నామినేషన్లు దాఖలు చేశారు. 6వ తేదీ ఉదయం 10.40 గంటల నుంచి మధ్యాహ్నం 2.16 వరకు, 7వ తేదీ ఉదయం 11 గంటల నుంచి 3 గంటల వరకు, 8వ తేదీ ఉదయం 10.11 గంటల నుంచి 3.16 గంటల వరకు నామినేషన్ల దాఖలుకు మంచి ముహూర్తాలు ఉన్నట్లు వివరిస్తున్నారు. ఇక 9వ తేదీ, ఏకాదశి, ద్వాదశి రెండు తిథులు ఒకే రోజు వస్తున్నాయనీ, వర్జ్యం కూడా లేని కారణంగా దివ్యమైన ముహూర్తం ఉందనీ, ఆరోజు ఉదయం 10.30 నుంచి మధ్యాహ్నం 3.16 వరకు నామినేషన్లు దాఖలు చేస్తే అభ్యర్థులకు శుభ ఫలితాలు ఉంటాయని సూచిస్తున్నారు. అలాగే, 10వ తేదీ ఉదయం 9.16 గంటల నుండి మధ్యాహ్నం 2.51 వరకు శుభ ముహూర్తాలు ఉన్నాయని జ్యోతిష్యులు చెబుతున్నారు. దీంతో ఈనెల 9న నామినేషన్లు దాఖలు చేయడానికి పెద్ద ఎత్తున అభ్యర్థులు ఏర్పాట్లు చేసుకుంటున్నట్లు సమాచారం. ఈ ఎన్నికల్లో రెండు అసెంబ్లీ స్థానాల నుంచి పోటీ చేస్తున్న సీఎం కేసీఆర్ సైతం నవంబర్ 9ననే నామినేషన్ వేయనున్నట్లు ఆ పార్టీ వర్గాల సమాచారం. కాగా, నవంబర్ 15వ తేదీ వరకు నామినేషన్ల దాఖలు, పరిశీలన, ఉపసంహారణ ప్రక్రియ పూర్తి కానుంది. నవంబర్ 30న పోలింగ్ జరగనుంది. డిసెంబర్ 3వ తేదీన అసెంబ్లీ ఎన్నికల ఫలితాలు విడుదల కానున్నాయి.



త్రిపుర కొత్త గవర్నర్ ఇంద్రసేనారెడ్డి శుక్రవారం న్యూఢిల్లీలో ప్రధాని మోడీతో భేటీ దృశ్యం

# వాగ్నర్ ముఠా నుంచి హిజ్బుల్లాకు ఆయుధాల సరఫరాకు ఏర్పాట్లు

**జెరూసలెం,నవంబర్3 :** హెజ్‌బొల్లాకు మద్దతుగా రష్యాకు చెంది వాగ్నర్ గ్రూపు ఆయుధాలను సరఫరా చేసే అవకాశం ఉన్నట్లు అమెరికా వర్గాలు గుర్తించాయి. ముఖనయంగా ఇజ్రాయెల్ వైమానిక దాడులను ఎదుర్కొనేందుకు ఎయిర్ డిఫెన్స్ వ్యవస్థను అందించనుందని అమెరికా పత్రికలు పేర్కొన్నాయి. ఇజ్రాయెల్‌పై యుద్ధానికి సిద్ధంగా ఉన్నలెబనాన్‌లోని హెజ్‌బొల్లా మిలిటెంట్లకు రష్యా కిరాయి ముఠా నుంచి ఆయుధాలు సరఫరా చేసేందుకు సన్నాహాలు జరుగుతున్నట్లు అమెరికా ఇంటలిజెన్స్ వర్గాలు గుర్తించాయి. ఈ విషయాన్ని వాల్‌స్ట్రీట్ పత్రిక కథనంలో పేర్కొంది. అత్యాధునిక ఎయిర్ డిఫెన్స్ వ్యవస్థలను హెజ్‌బొల్లాకు అందించేందుకు వాగ్నర్ గ్రూప్ సన్నాహాలు చేస్తోందని వెల్లడించారు. ప్రస్తుతం వాగ్నర్ -హెజ్‌బొల్లా మధ్య చర్చలు జరుగుతున్న విషయాన్ని అమెరికా నిఘా సంస్థలు గుర్తించినట్లు చెబుతున్నాయి. రష్యా కిరాయిముఠా నుంచి ఎస్‌ఏ-22 వ్యవస్థ తరలించే అవకాశాలున్నాయి. దీనిలో విమాన విధ్వంసక క్షిపణులు, యాంటి ఎయిర్ క్రాఫ్ట్ గన్స్ ఉంటాయి. దీనిని పింట్‌సర్-ఎస్1 వ్యవస్థగా పిలుస్తారు. ఇపపటికే రష్యా ఉక్రేయిన్ యద్ధంలో దీనిని వినియోగిస్తున్నారు. గాజాలో హామాస్ ఇజ్రాయెల్ దళాలు పోరు తీవ్రమైన కొద్దీ హెజ్‌బొల్లా కూడా ఈ పోరు లోకి దూకేఅవకాశం ఉంది. ఇప్పటికే రెండు గ్రూపులకు చెందిన కీలక వ్యక్తులు సిరియాలో ఉన్నట్లు న్యూయర్క్ పోస్టు పత్రిక పేర్కొంది. ఈ ఆరోపణలపై రష్యా స్పందచలేదు. మరోవైపు ఇప్పటికే రష్యా చెందిన రెండు విమాన వాహక నౌకలను మధ్యధరా సమునరదంలో మోహరించారు. ఇప్పటికే హెజ్‌బొల్లా వద్ద లక్షలకు పైగా రాకెట్లు ఉన్నాయని ఇజ్రాయెల్ నిఘావర్గాల అంచనా. ఆర్థికంగా ఆయుధపరంగానూ ఈ సంస్థకు ఇరాన్ సాయం చేస్తోంద. హమాస్ ఉగ్రదాడి అనంతరం కొన్ని రాకెట్లను ఇఆజయెల్ భూభాగంపై ప్రయోగించింది. దీనికి స్పందనగా ఇజ్రాయెల్ వీరి స్థావరాలపై వైమానిక దాడులు చేస్తోంది. 1980ల్లో లెబనాన్‌లో ఏర్పడిన ఈ సంస్థ రాజకీయంగానూ, సాయుధ పరంగానూ బలోపేతమైంది. హమాస్ మిలిటెంట్లతో పోలిస్తే వీరి సంఖ్య అధికంగా ఉంది 1985, 2000, 2006 దళాలు, హెజ్‌బొల్లా మధ్య ఘర్షణలు జరిగాయి.

# దేశంలో కరోనా తాజా కేసులు-14

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్, నవంబర్3:** భారత్‌లో కరోనా వైరస్ వ్యాప్తి కొనసాగుతోంది.గడిచిన 24 గంటల్లో దేశవ్యాప్తంగా 14 కేసులు నమోదయ్యాయి. మృతి నమోదు కాలేదు. ఇప్పటివరకు దేశంలో కరోనా బారిన పడిన మొత్తం బాధితుల సంఖ్య 4,50,01,343 కు చేరిందని కేంద్ర ఆరోగ్య,కుటుంబ సంక్షేమ శాఖ వెల్లడించింది.మొత్తం బాధితుల్లో ఇప్పటి వరకు 4,44,67,802మంది కోలుకోగా 247 మంది దేశంలోని వివిద ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్నారు. ఇప్పటి వరకు దేశంలో కరోనా కారణంగా మృతి చెందినవారి సంఖ్య 5,33,294కు చేరినట్లు కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది.ప్రస్తుతం దేశంలో కరోనా వైరస్ బారినపడి కోలుకుంటున్న వారి(రికవరీ రేటు) 98.81 శాతంగా ఉంది. దేశంలో కరోనా కారణంగా మరణాల రేటు 1.19 శాతంగా ఉంది. మహారాష్ట్రలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 81,71,916కి చేరగా,80,23,311 మంది వరకు కోలుకున్నారు.1,48,563 మంది ప్రాణాలు కోల్పోయారు.కేరళలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 69,07,415కి చేరింది.అందులో 68,35,348మంది కోలుకున్నారు. 72,043 మంది మరణించారు. కర్ణాటకలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 40,88,910కి చేరింది.అందులో 40,48,539మంది కోలుకున్నారు. 40,359 మంది మరణించారు.తమిళనాడులో కరోనా బాధితుల సంఖ్య 36,10,722కి చేరింది.అందులో 35,72,632మంది కోలుకున్నారు. 38,081 మంది మరణించారు. ఉత్తరప్రదేశ్‌లో 21,45,492 మందికి కరోనా సోకింది. 21,21,721మంది కోలుకున్నారు.23,713మంది మరణించారు. పశ్చిమబెంగాల్‌లో కేసుల సంఖ్య 21,26,540కి చేరింది.అందులో 21,04,916మంది కోలుకున్నారు. 21,555మంది మరణించారు. దేశ రాజధాని ఢిల్లీలో 20,41,109మందికి కరోనా సోకగా, అందులో 20,14,437మంది డిశ్చార్ అయ్యారు.26,666 మంది మరణించారు. ఒడిశాలో 13,48,433మందికి కరోనా సోకగా, అందులో 13,39,164మంది కోలుకున్నారు. 9,215మంది మరణించారు. రాజస్థాన్‌లో 13,26,466మందికి వైరస్ సోకగా, అందులో 13,16,730 మంది కోలుకున్నారు.9,736 మంది మృతి చెందారు. గుజరాత్‌లో పాజిటీవ్ కేసుల సంఖ్య 12,91,441కి చేరగా,12,80,352మంది డిశ్చార్జ్ అయ్యారు.11,079మంది మరణించారు.

# గచ్చిబౌలి ఏఐజీ నుంచి చంద్రబాబు డిశ్చార్జి

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి**
**హైదరాబాద్,నవంబర్2:** టిడిపి అధ్యక్షుడు చంద్రబాబునాయుడు ఆసుపత్రి నుంచి డిశ్చార్జి అయ్యారు. మధ్యాహ్నం ఒంటి గంట సమయంలో గచ్చిబౌలిలోని ఏఐజీ ఆసుపత్రి వైద్యులు ఆయన్ను డిశ్చార్జి చేశారు. చంద్రబాబు వెంట ఆయన సతీమణి నారా భువనేశ్వరి ఉన్నారు. రాజమండ్రి జైలులో అసౌకర్యాలతో... చంద్రబాబు తీవ్ర అనారోగ్య సమస్యలతో ఇబ్బంది పడ్డారు. చంద్రబాబుకు గతంలో కంటి వైద్య చేసిన హైదరాబాద్ ఎల్వీ ప్రసాద్ ఐ ఇనిస్టిట్యూట్‌కు చెందిన వైద్య నిపుణులు... ఆయనకున్న కంటి సమస్యలు, చేయాల్సిన చికిత్స, తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి ఓ నివేదికలో వివరించారు. కంటిలో శుక్లాలు ఏర్పడ్డాయని ఎడమ,కుడి కంటి చూపుల్లో వ్యత్యాసం ఎక్కువగా ఉన్నందున 3 నెలల్లో కుడి కంటి శుక్లానికి కూడా సర్జరీ చేయాలని సూచించారు. అది కూడా ఇంట్రా ఆక్యులర్ ప్రెజర్‌ను మేనేజ్ చేస్తూ... గ్లకోమా వైద్య నిపుణుల పర్యవేక్షణలో, అన్ని వసతులూ ఉన్న ఐ ఇనిస్టిట్యూట్‌లోనే చేయాల్సి ఉంటుందని తెలిపారు. జైలులో ఉన్న సమయంలో కంటి సమస్య మరింత ఎక్కువైంది.
ఈ నేపథ్యంలో జూబ్లీహిల్స్‌లోని ఎల్వీ ప్రసాద్ కంటి ఆసుపత్రికి వెళ్లనున్నారు. అక్కడే క్యాటరాక్ట్ సమస్యకు వైద్యులు చంద్రబాబుకు శస్త్రచికిత్స చేసే అవకాశం ఉంది.

## వారం - వర్జ్యం

తేది : 4-11-2023, శనివారం
శ్రీ శోభకృత్ నామ సంవత్సరం,
ఆశ్వీయుజ మాసం, దక్షిణాయనం,
శరదృతువు, బహుళపక్షం
సప్తమి రా.12.59,
పునర్వసు ఉ.7.57,
వ.సా.4.47-6.34,
దు.ఉ.6.06-6.52
శుభసమయం ఉ.7.45-8.30, స్వాతి కార్తె
రాహుకాలం ఉ.9.00-10.30 వరకు

## వార్తాఫలం

**మేషం :** ఈ రోజు సామాజిక చర్చలలో నూతన వ్యక్తులతో పరిచయాలు ఏర్పడతాయి.

**వృషభం :** ప్రజా సంబంధాలు అధికంగా ఉన్నటువంటి వ్యాపారస్తులకు అనుకూలంగా ఉంది.

**మిథునం :** మరింతగా అభివృద్ధిని సాధించడానికి ఏమి చేస్తే మంచిదనే అంశంపై దీర్ఘాలోచనలు సాగిస్తారు.

**కర్కాటకం :** స్థిరాస్తికి సంబంధించిన వివాదాలలో స్పష్టత ఏర్పడుతుంది. వాహన సౌఖ్యం.

**సింహం :** గృహం కొనుగోలు యత్నాలు ముమ్మరం చేయాలని భావిస్తారు. నూతన వస్తుకొనుగోలు

**కన్య :** ఎంతోకాలంగా కనుమరుగైన ఒకానొక ముఖ్యమైన ఆర్థిక పత్రం నేడు తిరిగి మీకు కనిపిస్తుంది.

**తుల :** ముఖ్యమైన విషయాలలో అభిప్రాయ భేదాలు చోటు చేసుకునేందుకు అవకాశం ఉంది.

**వృశ్చికం :** ధన వ్యయాన్ని అధికంగా గ్రహస్థితి సూచిస్తోంది. రాజకీయ ప్రచారాలలో పాల్గొంటారు.

**ధనుస్సు :** వృత్తి, ఉద్యోగ వ్యాపారాలలో అధిక శ్రమ వత్తిడి కలిగి ఉంటారు. సభలో పాల్గొంటారు.

**మకరం :** ఇతరులు అడిగే ప్రశ్నలకు ఓర్పుగా సమాధానం చెప్పడం మంచిది. ధనలాభం.

**కుంభం :** వివాదాలకు, కోపతాపాలకు దూరంగా ఉండటం అన్నివిధాలా మంచిది.

**మీనం :** క్రయవిక్రయాలలో జాగ్రత్తలు పాటించండి. కళ్ళు అలసటకు లోనుకాకుండా శ్రద్ధ వహించండి.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

# డిసెంబర్ 23నుండి వైకుంఠద్వార దర్శనం

### 23న వైకుంఠ ఏకాదశి,24న ద్వాదశిఘడియలు, ఈనెల 10న ఆన్‌లైన్‌లో దర్శన టిక్కెట్లు విడుదల

### ఆన్‌లైన్‌లో పదిరోజులకు 2.25లక్షల టిక్కెట్లు, ఆఫ్‌లైన్‌లో పదిరోజులకు 4.25లక్షలు టైమ్‌స్లాట్ టోకెన్లు




**తిరుమల,నవంబర్ 3ప్రభాతవార్తప్రతినిధి:** ప్రసిద్ధ వైష్ణవాలయాలలో అత్యంత పవిత్రమైన ధనుర్మాసంలో వచ్చే ఏకాదశి,ద్వాదశిఘడియల్లో వైకుంఠద్వారదర్శనం ముక్తికి మార్గంగా హిందూభక్తులు భావిస్తారు. ఈ ఏడాది డిసెంబర్ 23వతేదీ వైకుంఠ ఏకాదశి ఘడియలు రావడంతో ఏడుకొండల వేంకటేశ్వరస్వామి ఆలయంలో వైకుంఠద్వారాన్ని పదిరోజులపాటు తెరచి ఉంచి భక్తులకు మోక్షమార్గం ప్రవేశం కల్పిస్తారు. ఈ ఏడాది కూడా తిరుమల ఆలయంలో డిసెంబర్ 23వ తేదీ నుండి 2024 జనవరి 1వతేదీ వరకు వైకుంఠద్వార దర్శనం కల్పించేందుకు తిరుమల తిరుపతి దేవస్థానం నిర్ణయించింది. ఇందుకు అవసరమైన దర్శన టిక్కెట్లను ఆన్‌లైన్,ఆఫ్‌లైన్‌లోవిడుదల చేయడానికి సిద్ధమైంది. వైకుంఠద్వార దర్శనాలకు సంబంధించి ఈనెల 10వతేదీ ఆన్‌లైన్‌లో 300 రూపాయలు ప్రత్యేక ప్రవేశ దర్శన టిక్కెట్లు 2.25లక్షలు విడుదల చేయనున్నట్లు టిటిడి ఇఒ ఏవి ధర్మారెడ్డి తెలిపారు.ఇక ఆఫ్‌లైన్‌లో తిరుపతిలోని 9కేంద్రాలలో 100 కౌంటర్లలో డిసెంబర్ 22వతేదీ నుండి 10రోజుల వైకుంఠద్వార దర్శనాలకు సంబంధించి సర్వదర్శనం టైమ్‌స్లాట్ టోకెన్లు రోజుకు 50వేల లెక్కన 4.25లక్షలు విడుదల చేస్తారు. డిసెంబర్ 23వతేదీనుంచి జనవరి 1వతేదీ వరకు తిరుమలేశుని ఆలయంలో ప్రత్యేక దర్శనాలు చంటిపిల్లలు, దివ్యాంగులు,వృద్ధులు, ఎన్‌ఆర్‌ఐలు దర్శనాలను రద్దుచేయడం జరిగిందని ఇఒ వెల్లడించారు.

**వైకుంఠద్వార దర్శనాలకు రోజుకు 2వేలు శ్రీవాణి:** శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయంలో డిసెంబర్ 23నుంచి జనవరి 1వతేదీ వరకు పదిరోజులపాటు తెరచివుంచే వైకుంఠద్వార దర్శనాలకు సంబంధించి శ్రీవాణి విఐపి బ్రేక్ దర్శనాలను రోజుకు 2వేల టిక్కెట్లు ఆన్‌లైన్‌లో విడుదల చేస్తారు. భక్తులు శ్రీవాణి ట్రస్ట్‌కు 10వేల రూపాయలువిరాళమిచ్చినా 300 రూపాయలు దర్శన టిక్కెట్లు కొనుగోలు చేయాల్సి ఉంటుంది. ఈ టిక్కెట్లు పొందిన భక్తులకు మహాలఘు(జయవిజయులవరకే)దర్శనం మాత్రమే ఉంటుంది.భక్తులు ఈ విషయాన్ని గమనించి ఆన్‌లైన్‌లో వైకుంఠ ద్వార దర్శన టిక్కెట్లు పొంది, టిటిడికి సహకరించాలని ఇఒ ధర్మారెడ్డి కోరారు.

# 19న తిరుమలేశుని పుష్పయాగం

### నేడు ఆన్‌లైన్‌లో టిక్కెట్లు విడుదల, 14నుండి డిసెంబర్ 12వరకు కార్తీకమాసోత్సవాలు: టిటిడి ఇఒ ధర్మారెడ్డి

**తిరుమల,నవంబరు 3ప్రభాతవార్తప్రతినిధి:** శ్రీవేంకటేశ్వరస్వామి సాలకట్ల,నవరాత్రి బ్రహ్మోత్సవాలను అందరి సహకారంతో విజయవంతంగా నిర్వహించామని టిటిడి ఇఒ ఏవి ధర్మారెడ్డి సంతోషం వ్యక్తం చేశారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా వాహనసేవలతోబాటు మూలమూర్తి దర్శనం కల్పించామన్నారు. ఇదేరీతిలో తిరుచానూరు పద్మావతి అమ్మవారి కార్తీక బ్రహ్మోత్సవాలను ఈనెల 10వతేదీ నుండి 18వరకు జరిపించేందుకు విస్తృత ఏర్పాట్లు చేపడుతున్నట్లు తెలిపారు. శుక్రవారం ఉదయం అన్నమయ్యభవనంలో'డయల్ యువర్ ఇఒ"కార్యక్రమం జరిగింది.ఈ కార్యక్రమానికి ముందు టిటిడి జెఇఒలు సదాభార్గవి, వీరబ్రహ్మం, సిఇ నాగేశ్వరరావు, సివిఎస్ఒ నరసింహకిశోర్, ఎస్వీబిసి సిఇఒ షణ్ముఖకుమార్, టిటిడి పిఆర్ఒ డాక్టర్ తలారి రవి,ఇతర అధికారులతో కలసి ఇఒ ధర్మారెడ్డి భక్తులనుద్దేశించి మాట్లాడారు. తిరుచానూరు పద్మావతి అమ్మవారి కార్తీక బ్రహ్మోత్సవాల్లో 10న ధ్వజారోహణం, 14న గజవాహనం, 15న స్వర్ణరథం, గరుడవాహనం, 17న రథోత్సవం, 18నపంచమీతీర్థం, 19న పుష్పయాగం నిర్వహిస్తామన్నారు. విశేషమైన పంచమీతీర్థంకు అశేష భక్తులు వచ్చే అవకాశం ఉన్నందున మరింత భద్రతా ఏర్పాట్లుచేపడతామన్నారు. బ్రహ్మోత్సవాల్లో భక్తులకు అసౌకర్యం కలగకుండా చూస్తామన్నారు. 19వతేదీ తిరుమల ఆలయంలో పుష్పయాగమహోత్సవం జరుగుతుందన్నారు. మధ్యాహ్నం 1 నుండి సాయంత్రం 5గంటల వరకు సుగంధపుష్పాలతో ఉత్సవమూర్తులకు అభిషేకం చేస్తారు. పుష్పయాగం కార్యక్రమంలో పాల్గొనేందుకు భక్తులకు నేడు శనివారం ఉదయం ఆన్‌లైన్‌లో 1000టిక్కెట్లు విడుదలచేస్తామన్నారు. పుష్పయాగం ధర 700రూపాయలుగా నిర్ణయించామన్నారు. గృహస్థ భక్తులకు ఒక లడ్డూ, ఉత్తరీయం, రవికె బహుమానంగా ఇస్తామన్నారు. నవంబర్ 14వతేదీ నుంచి డిసెంబర్ 12వరకు కార్తీకమాసోత్సవాలు తిరుమల,తిరుపతితోబాటు విశాఖపట్నం, గుంటూరులో కార్తీకమాస దీపోత్సవాలు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. 12వతేదీ దీపావళి ఆస్థానం, 24న కైశికద్వాదశి ఆస్థానం జరుపుకుంటున్నట్లు ఇఒచెప్పారు. అక్టోబర్‌నెలలో 21.75లక్షలమంది భక్తులు స్వామివారిని దర్శించుకున్నారు. భక్తులు తమ మొక్కుబడుల్లో కానుకల ద్వారా హుండీ ఆదాయం 108.65కోట్లు రూపాయలు ఆదాయం లభించింది. 1.05కోట్లు లడ్డూలు విక్రయాలు జరిగాయి. 8.30లక్షలమంది భక్తులు తలనీలాలు సమర్పించారు. కాగా త్వరలో భక్తులకు గోవిందకోటి పుస్తకాలు అందుబాటులోకి తీసుకురానున్నట్లు ఇఒ ధర్మారెడ్డి తెలిపారు. ఈ గోవిందకోటి పుస్తకాలను టిటిడి ముద్రిస్తోందని, ఆన్‌లైన్‌తోబాటు టిటిడి కల్యాణమండపాలు,సమాచార కేంద్రాల్లో అందుబాటులో ఉంచుతామన్నారు.



# కొండపై అధిక ధరలను కట్టడిచేయండి

### శ్రీవారి ఆలయంలో భక్తులందరికీ ఒకే దర్శనం కల్పించండి

### శేషవస్త్రం నాణ్యత సరిగా లేదు

### 'డయల్ యువర్ ఇఒ'కు భక్తులు

**తిరుమల,నవంబరు 3ప్రభాతవార్తప్రతినిధి:** ఆపద మొక్కులవాడు..అనాధరక్షకుడు శ్రీవేంకటేశ్వరస్వామి దర్శనంలో తిరుమల ఆలయంలో రకరకాల పాయింట్ల నుండి దర్శనికి అనుమతిస్తున్నారని, అలాగాక భక్తులందరికీ ఒకే దర్శనం కల్పించాలని కొందరు భక్తులు అభిప్రాయం వ్యక్తం చేశారు. అంతేగాక తిరుమలకు వచ్చిన భక్తులను పాస్ట్‌పుడ్‌సెంటర్లు, ట్యాక్సీలనిర్వాహకులు అధిక ధరలు వసూలుచేస్తున్నారని ఆదోనికి చెందిన శేఖర్, హైదరాబాద్‌నుండి శ్రీనివాస్ ఫిర్యాదు చేశారు. ఈ ప్రశ్నలకు టిటిడి ఇఒ ఏవి ధర్మారెడ్డి సమాధానమిస్తూ తిరుమలకొండపై చాలా సంవత్సరాలుగా స్థానికులు ఫాస్ట్‌పుడ్ సెంటర్లు, ఇతర వ్యాపారాలు చేస్తున్నారు. అధిక ఛార్జీల వసూలు నియంత్రణకు చర్యలు తీసుకుంటాం.శ్రీవారి ఆలయంలో 1980 ప్రాంతంలో కులశేఖరపడి వరకు భక్తులు వెళ్ళి స్వామివారిని దర్శించుకునేవారు. ఆ తరువాత క్రమంగా రోజుకు 35వేలమంది భక్తులు దర్శనానికి రావడంతో కొలువు మండపం వరకువెళ్ళేవారు. 2006వ సంవత్సరం తరువాత భక్తుల సంఖ్య అనూహ్యంగా 70వేలమందినుండి 80వేలకు పెరగడంతో జయవిజయుల వద్దనుండి మహాలఘు దర్శనం అమలుచేస్తున్నారు. విఐపిలకు మూడు గంటలు మాత్రమే నిబంధనల ప్రకారం దర్శనం కల్పిస్తున్నాం. ఈ వ్యవస్థ అన్ని ఆలయాల్లోనూ ఉందన్నారు. తిరుమల అన్నమయ్యభవనంలో శుక్రవారం ఉదయం 'డయల్ యువర్ ఇఒ'కార్యక్రమం జరిగింది. టిటిడి జెఇఒలు సదాభార్గవి, వీరబ్రహ్మం, సిఇ నాగేశ్వరరావు, సివిఎస్ఒ నరసింహకిశోర్, ఎస్వీబిసి సిఇఒ షణ్ముఖకుమార్, టిటిడి పిఆర్ఒ డాక్టర్ తలారి రవి,ఇతర అధికారులతో కలసి ఇఒ ధర్మారెడ్డి ఈ కార్యక్రమంలో భక్తులు అడిగిన 28ప్రశ్నలకు సావధానంగా సమాధానమిచ్చారు. ప్రకాశంనుండి భరత్ మాట్లాడుతూ దేవుని దర్శనానికి వచ్చామని, శేషవస్త్రానికి దరఖాస్తుచేసుకుంటే ఇచ్చారని, అయితే వస్త్రం నాణ్యతలేదని ఫిర్యాదు చేశాడు. దీనిపై స్పందించిన ఇఒ మాట్లాడుతూ మీతో మాట్లాడి వివరాలు తీసుకుని తదుపరి చర్యలు తీసుకుంటామన్నారు. హైదరాబాద్‌నుండి శంకర్ మాట్లాడుతూ నా వద్ద మూడు,నాలుగు దాతల రశీదులు ఉన్నాయని, అన్నీ కలిపితే 10లక్షలు దాటుతుందన్నారు. ఈ మేరకు ప్రయోజనాలు వర్తిస్తాయా?అని కోరారు. ఈ ప్రశ్నకు సమాధానంగా దాతలు విరాళం అందించిన తరువాత ప్రయోజనాలు పొందకుండా ఉన్నట్లయితే రిసిప్టలను కలిపి ఒక విరాళంగా పరిగణించి కొత్త ప్రయోజనాలు వర్తింపజేస్తామన్నారు.



అనంతపురంనుండి రఘు మాట్లాడుతూ మా గ్రామంలో టిటిడి కల్యాణమండపం పక్కనే ఉన్న స్థలంలో శ్రీవారి ఆలయం నిర్మించాలని కోరారు. దీనిపై ఇఒ స్పందనగా స్థలం పరిశీలించిన అవసరముంటే శ్రీవాణి ట్రస్ట్‌నిధుల ద్వారా ఆలయం నిర్మించేందుకు ప్రయత్నిస్తామన్నారు. పల్నాడు నుండి చరణ్, అనంతపురంనుండి ఏలుస్వామి, తమిళనాడుకు చెందిన సెల్వం మాట్లాడుతూ వైకుంఠద్వార దర్శనానికి టిక్కెట్ ఉన్న భక్తులనే అనుమతినిస్తారా?అని కోరారు. దీనిపై ధర్మారెడ్డి సమాధానమిస్తూ వైకుంఠ ఏకాదశి సందర్భంగా డిసెంబర్ 23నుంచి 2024 జనవరి 1వతేదీ వరకు 10రోజులపాటు భక్తులకు వైకుంఠద్వార దర్శనం కల్పిస్తామని, ఇందుకోసం నవంబర్ 10వతేదీ ఆన్‌లైన్‌లో 300 రూపాయలు దర్శన టిక్కెట్లు 2.25లక్షలు విడుదల చేస్తామన్నారు. ఆ పదిరోజులు దర్శన టిక్కెట్లు లేనివారికి దర్శనం సాధ్యంకాదన్నారు. ఇలాంటి సమయంలో తిరుమలకు వచ్చి తలనీలాలు సమర్పణ, స్వామివారి లడ్డూప్రసాదం పొందవచ్చన్నారు. దర్శన టిక్కెట్లు లేకుండా భక్తులను అనుమతినిస్తే కిలోమీటర్ల మేరకు క్యూలైన్లలో భక్తులు వేచివుండి ఇబ్బందులు పడే అవకాశం ఉంది. గత ఏడాది తరహాలోనే ఈ ఏడాది వైకుంఠద్వార దర్శనాలు అమలుచేస్తామన్నారు. నెల్లూరునుండి వెంకటరమణ మాట్లాడుతూ వైకుంఠద్వార దర్శనాల సమయాల్లో లాకర్లు కూడా దొరకడంలేదని తెలిపారు. దీనిపై సమాధానంగా ఇఒ ఆ పదిరోజులు తిరుమలకు వచ్చే భక్తుల సంఖ్య ముందుగానే నిర్ణయించి టోకెన్లు, టిక్కెట్లు విడుదల చేయడంతో భక్తులు గదులు,లాకర్లు పొంది 24గంటల్లో గదులు ఖాళీ చేస్తే ఇతర భక్తులకు అవకాశం కలుగుతుంది. హైదరాబాద్ నుండి సూరిబాబు, వరంగల్ నుండి బాలాజీ, తాడేపల్లినుండి రామ్మోహన్ మాట్లాడుతూ దర్శనం టిక్కెట్ బుక్‌చేసుకున్నామని, అడ్వాన్స్ బుకింగ్‌లో గది దొరకలేదన్నారు. దీనిపై ఇఒ ధర్మారెడ్డి సమాధానంగా తిరుమలలో 7వేల గదులు మాత్రమే ఉన్నాయని,అడ్వాన్స్‌లో గదులు లభించని భక్తులు నేరుగా తిరుమలకు వచ్చి సిఆర్‌ఓలో నమోదు చేసుకుని కొంతసమయం వేచివుంటే గదులు పొందవచ్చన్నారు. లేకుంటే తిరుపతిలో కూడా గదులు పొందే అవకాశం ఉందన్నారు. విశాఖనుండి శ్రీనివాస్ మాట్లాడుతూ పరకామణి సేవకులకు కూడా లక్కీడిప్‌లో ఆలయ డ్యూటీలు ఇవ్వండని సూచించారు. దీనికి ఇఒ స్పందిస్తూ పరకామణి సేవ ముగిసిన తరువాత ఆలయంలో విధులు కేటాయించేందుకు ప్రయత్నిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో టిటిడి డిప్యూటీ ఇఒలు లోకనాథం(శ్రీవారిఆలయం),భాస్కర్ (వసతి కల్పనవిభాగం), సెల్వం (కల్యాణకట్ట), ఉద్యానవనవిభాగం డిప్యూటీడైరెక్టర్ శ్రీనివాసులు, ఆరోగ్య అధికారిణి డాక్టర్ శ్రీదేవి, విఎస్ఒ నందకిశోర్, ఏపిఆర్ఒ నీలిమ తదితరులు పాల్గొన్నారు.

# 10నుండి పద్మావతి అమ్మవారి కార్తీక బ్రహ్మోత్సవాలు

### 9న అంకురార్పణ, 14న గజవాహనం, 15న గరుడవాహనం,18న పంచమీతీర్థం



**తిరుమల,నవంబరు3ప్రభాతవార్తప్రతినిధి:** తిరుచానూరు శ్రీపద్మావతిఅమ్మవారి కార్తీక బ్రహ్మోత్సవాలు ఈనెల 10వతేదీ నుండి 18వరకు తొమ్మిదిరోజులు జరగనున్నాయి. ఈ బ్రహ్మోత్సవాల్లో ప్రధానంగా 9వతేదీ గురువారం సాయంత్రం అంకురార్పణ, 10వతేదీ శుక్రవారం ధ్వజారోహణం, 14న మంగళవారం గజవాహనం, 15న బుధవారం ఉదయం స్వర్ణరథం,రాత్రికి గరుడవాహనం, చివరగా 18వతేదీ శనివారం అమ్మవారి పంచమీతీర్థం ఘట్టాలు నిర్వహిస్తారు. తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామి బ్రహ్మోత్సవాల తరహాలోనే తిరుచానూరు అమ్మవారి బ్రహ్మోత్సవాలు జరిపించేందుకు తిరుమల తిరుపతి దేవస్థానం ధర్మకర్తలమండలి, అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు. 7వతేదీ మంగళవారం కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం జరగనుంది. 9వ తేదీ గురువారం లక్షకుంకుమార్చన, అంకురార్పణ నిర్వహిస్తారు. అమ్మవారి వాహనసేవలు ఉదయం 8గంటల నుండి 10గంటలవరకు,రాత్రి 7గంటల నుండి 9గంటల వరకు నిర్వహిస్తారు. బ్రహ్మోత్సవాల్లో విశేషమైన పంచమీతీర్థానికి తిరుపతి చుట్టుపక్కల ప్రాంతాల నుండి లక్షలామంది భక్తులు విచ్చేసి పుణ్యస్నానాలు ఆచరిస్తారు. ఇందుకు భారీగా భద్రతా ఏర్పాట్లు ,ఇతర సౌకర్యాలను కల్పిస్తున్నారు. దాదాపు 9కోట్ల రూపాయల వ్యయంతో అమ్మవారి పుష్కరిణీ ఆధునీకరణ పనులు జరుగుతున్నాయి. త్వరలో నీటిని నింపి పుష్కరిణి అందుబాటులోకి తీసుకువస్తారు.



# ఆ రెండు మండపాల పునరుద్ధరణకు పురావస్తుశాఖ అనుమతులు అవసరం లేదు

### ఇవి పురావస్తుశాఖ పరిధిలోకి రాదు

**తిరుమల,నవంబర్ 3ప్రభాతవార్తప్రతినిధి:** తిరుమలలోని పాపవినాశనం మార్గంలో ఉన్న పార్వేట మండపం పునర్నిర్మాణం అత్యంత సుందరంగా ఉందని,అలాగే అలిపిరి వద్ద భక్తుల విశ్రాంతి మండపం మరమ్మతులకు ఆస్కారం లేనివిధంగా శిధిలావస్థకు చేరుకుందని టిటిడి ఇఒ ఏవి ధర్మారెడ్డి తెలిపారు. ఈరెండు మండపాల పునర్నిర్మాణం కూడా పురావస్తుశాఖ అనుమతులు అవసరం లేదని చెప్పారు. ఇవి పురావస్తుశాఖ పరిధిలో లేవన్నారు. పార్వేటమండపం, అలిపిరి పాదాలమండపం వద్ద విశ్రాంతిమండపాల పునర్నిర్మాణానికి సంబంధించి బిజెపి నేత భానుప్రకాష్‌రెడ్డి చేసిన వ్యాఖ్యలను టిటిడి ఇఒ ధర్మారెడ్డి ఖండించారు. అన్నమయ్య భవనంలో శుక్రవారం మీడియాతో మాట్లాడుతూ పార్వేటమండపం స్థానంలో కళాఖండాలను యధాతధంగా ఏర్పాటుచేసి నూతన మండపాన్ని పునర్నిర్మించామని,ఇతి అత్యంత సుందరంగా ఉందని ఇఒ చెప్పారు.అయితే బిజెపినేత పాతమండపమే బాగుందని వ్యాఖ్యానించడం బాధాకరమన్నారు.ఈ విషయానికి సంబంధించి భానుప్రకాశ్ రెడ్డి నేరుగా వస్తే పాతమండపం ఫోటోలనూ, నూతన మండపాన్ని పరిశీలించి ఏది బాగుందో మీడియా సమక్షంలో స్పష్టం చేస్తామని తెలిపారు. అలిపిరి వద్ద పాడుబడిన విశ్రాంతి మండపాన్ని టిటిడి ఇంజనీరింగ్ అధికారులు ఆ మండపాన్ని పరిశీలించి పునరుద్ధరించాలని ఇచ్చిన నివేదిక మేరకు జీర్ణోద్ధారణ చేస్తున్నామన్నారు. సున్నితమైన ఇలాంటి విషయాలను వక్రీకరించి,స్వార్థంకోసం అసత్యప్రచారం చేస్తే వ్యవస్థపైన భక్తులకు అపనమ్మకం ఏర్పడుతుందని, ఇది హిందూ సమాజానికి అన్యాయం చేసినట్లవుతుందని తెలిపారు.

# స్వామి అమ్మవార్లకు కల్యాణోత్సవం:భక్తుల సంబరాలు

### అమ్మవారికి బంగారు పుష్పాలతో అభిషేకం

**శ్రీకాళహస్తి,నవంబర్ 3 ప్రభాతవార్త:** తిరుపతి జిల్లాలోని ప్రముఖ పుణ్యక్షేత్రం శ్రీకాళహస్తి. శ్రీకాళహస్తీశ్వరాలయం కంచుగడప నుంచి ప్రవేశిస్తే మొదట దర్శనమిచ్చేది గురుదక్షిణామూర్తి. కుడివైపు చూస్తే మృత్యుంజయస్వామి ప్రతిష్టిత లింగం దర్శనమిస్తుంది. ఎడమవైపు నిత్యకళ్యాణోత్సవం దర్శనమిస్తుంది. ఇక శుక్రవారం ఆలయంలో నిత్యోత్సవం ప్రత్యేక ఆకర్షణ. భక్తులకు పండగే పండగ అన్నట్లు ఉంటుంది. ఆలయంలో నిత్యకళ్యాణం పచ్చ తోరణంలా పూజలు అభిషేకాలు నిర్వహించబడుతుంది. ఓ వైపు స్వామి అమ్మవార్లకు అభిషేకాలతో పాటు రాహుకేతుదోష నివారణ పూజలు, శనీశ్వరునికి ప్రత్యేకాభిషేకాలు, ఇక స్వామి అమ్మవార్లకు నిత్యకళ్యాణం, మృత్యుంజయస్వామికి అభిషేకాలతో పునీతమౌతుంది. శుక్రవారం ఆలయంలో వెలసిన దేవేరి జ్ఞాన ప్రసూనాంబ అమ్మవారికి బంగారు చీర, వజ్రకిరీటంతో పాటు సాయంత్రం బంగారు పుష్పాలతో అభిషేకం ప్రత్యేకార్షణగా మారింది.ఈ సేవలకు స్థానిక భక్తులు విశేష సంఖ్యలో పాల్గొంటారు. అయితే అమ్మవారికిబంగారుపుష్పాల అభిషేకానికి దేవస్థానం అధికారులు అంతగా ప్రచారం చేయలేదు.దాంతోఈ సేవలకు స్థానికులు మాత్రమే హాజరౌతున్నారు. అంతేకాక మహాన్యాసపూర్వక ఏకాదశ రుద్రభిషేకానికి ఇచ్చినట్లు వారంలో ఒక్క రోజు నిర్వహించే పూజలకు ప్రాధాన్యత ఇవ్వాల్సి ఉంది. కాళహస్తీశ్వరాలయంలో ప్రవేశిస్తే ఎనలేని మధు రానుభూతి కల్గుతుంది.ఇక్కడి ఆలయ నిర్మాణామో స్వామి అమ్మవార్ల మహాత్యమో కాని ఆలయంలోని కంచుగడప దాటితే ఇక బయటి ప్రపంచం గుర్తుకురాదు. ఆద్యాత్మిక చింతన కల్గుతుంది. ఇక ఆలయంలో ప్రవేశిస్తూనే ఎదురుగా చిన్మయముద్ర కల్గిన గురు దక్షిణామూర్తి దర్శనం లభిస్తుంది. ఇక ఎడమవైపును ఆకాశ గణపతి, ఆకాశ గంగ దర్శనం లభిస్తుంది. పక్కనే స్వామి అమ్మవార్ల విగ్రహాలను ఏర్పాటు చేసి నిత్యకళ్యాణం నిర్వహిస్తున్నారు. ఆలయంలోని స్వామి అమ్మవార్ల నిత్యకళ్యాణోత్సవానికి విశేష స్పందన వచ్చింది.గణపతి పూజలు, నవగ్రహా పూజలు, యజ్ఞోపవేత పూజలు, మాంగల్యధారణ కార్యక్రమాలు నిర్వహించారు.



శ్రీకాళహస్తీశ్వరాలయంలో స్వామి అమ్మవార్ల కళ్యాణోత్సవం నిర్వహిస్తున్న దృశ్యం



జర్నలిస్టులకు ఇళ్లస్థలాలు కేటాయించినందుకు సీఎం జగన్‌ను సత్కరిస్తున్న మంత్రులు



# వెంకన్న ఆశీస్సులకు వెంకయ్యనాయుడు

### నేటి ఉదయం శ్రీవారి దర్శనం

**తిరుమల,నవంబర్ 3ప్రభాతవార్తప్రతినిధి:** మాజీ ఉపరాష్ట్రపతి ఎం.వెంకయ్యనాయుడు వేంకటేశ్వరస్వామి దర్శనార్థమ్ శుక్రవారం సాయంత్రం తిరుమలకు విచ్చేశారు. పద్మావతిఅతిధి గృహం సమీపంలోని రచన అతిథి గృహం వద్ద టిటిడి ఇఒ ఏవి ధర్మారెడ్డి పుష్పగుచ్ఛంతో స్వాగతం పలికారు. రాత్రికి ఇక్కడే బసచేస్తున్న ఆయన శనివారం ఉదయం విఐపి బ్రేక్‌దర్శనం సమయంలో ఇష్టదైవాన్ని దర్శించుకోనున్నారు. వెంకయ్యనాయుడుతోబాటు మాజీ టిటిడి బోర్డు సభ్యుడు భానుప్రకాష్‌రెడ్డి ఉన్నారు.



# స్వామివారి ఆశీస్సులతో ప్రపంచకప్‌ను టీమిండియా కైవసం చేసుకోవాలి

### -క్రికెటర్లు పంత్,అక్షర్

**తిరుమల,నవంబర్ 3ప్రభాతవార్తప్రతినిధి:** తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామి ఆశీస్సులతో వరుస విజయాలతో టీమిండియా క్రికెట్‌లో దూసకెళుతోందని, ఈ సారి పోటీల్లో ప్రపంచకప్‌ను టీమిండియా కైవశం చేసుకోవాలని స్వామివారిని ప్రార్థించినట్లు క్రికెటర్లు రిషబ్‌పంత్, అక్షర్‌పటేల్ తెలిపారు. ఇటీవల వరుస విజయాలతో ఆనందంగా క్రికెటర్లు శుక్రవారం తిరుమలకు వచ్చారు. దేవవుని ఆశీస్సులు పొందామని రానున్న క్రికెట్ పోటీల్లో ప్రపంచకప్ సాధించాలనేది తమ లక్ష్యమన్నారు. అందుకు స్వామివారి ఆశీస్సులు తీసుకున్నామన్నారు. ఉదయం విఐపి బ్రేక్ దర్శన సమయంలో ఆలయంలోనికి చేరుకున్న వీరివురూ స్వామివారిని దర్శించుకున్నారు. వేదపండితులు వేదాశీర్వచనం చేశారు. టిటిడి అధికారులు స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు.

# వాగ్దానాలు అమలు సిఎం జగన్ నైజం: మంత్రి వేణు

**విజయవాడ,నవంబరు3,ప్రభాతవార్తప్రతినిధి:** ఎన్నికల సమయంలో వాగ్దానాలు చేసి,అమలు చేయకుండా తప్పించుకుని తిరిగే నైజం సీఎం జగన్‌కులేదని సమాచారశాఖ మంత్రి చెల్లుబోయిన శ్రీనివాస వేణుగోపాలకృష్ణ(వేణు) స్పష్టం చేసారు. గత ప్రభుత్వం పాత్రికేయులతో సహా అందరిని శుష్కవాగ్దానాలను ఇచ్చి మోసం చేసిందన్నారు. శుక్రవారం రాష్ట్ర మంత్రిమండలిలో జర్నలిస్టులకు ఇళ్లస్థలాలు కేటాయించాలని నిర్ణయం తీసుకున్నారు.ఈ సందర్భంగా ఉపముఖ్యమంత్రులు కొట్టు సత్యనారాయణ, కె.నారాయణస్వామి, బూడి ముత్యాలనాయుడు, అంజాద్ బాషా, మంత్రులు మెరుగునాగార్జున,జోగి రమేష్. ఆదిమూలపు సురేష్,డాక్టర్ సిదిరి అప్పలరాజు,తానేటి వనతి,కెవి ఉషశ్రీచరణ్,కారుమూరు నాగేశ్వరరావులతో కలిసి చెల్లుబోయిన ముఖ్యమంత్రి జగన్‌ను కలుసుకున్నారు. జర్నలిస్టులకు ఇళ్ళ స్థలాలు ఇస్తున్నందుకు సీఎం జగన్‌కు ధన్యవాదాలు తెలిపారు..అనంతరం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మంత్రి చెల్లుబోయిన మాట్లాడుతూ తమ శాఖా పరిధిలోని జర్నలిస్టుల కనీస హక్కుగా ఇళ్ళ స్థలాలు ఇవ్వడం మంచి నిర్ణయమన్నారు.జర్నలిస్టుల హెల్త్‌కార్డులు సదుపాయాన్ని మరింత మెరుగుపరుస్తామన్నారు మంత్రి మండలిలో జర్నలిస్టుల అంశంతో పాటు ధాన్యం సేకరణకు రూ.5వేల రుణం తీసుకునేందుకు పౌరసరఫరాల కార్పొరేషన్ ఆమోదం లభించినట్లు వివరించారు.ప్రతి ఒక్కరు ఆరోగ్యశ్రీ యాప్ డౌన్‌లోడ్ చేసుకునే విధంగా చర్యలు తీసుకోవాలని నిర్ణయించినట్లు తెలిపారు. ప్రభుత్వ ఉన్నత పాఠశాలల్లో సాంకేతిక నైపుణ్యం కోసం ఇంజినీరింగ్ కళాశాలలతో మ్యాపింగ్, గ్రీన్ హైడ్రోజన్ హబ్ ఏర్పాటుకు ఎన్టీపీసీకి అనుమతి మంత్రి మండలి ఇచ్చిందన్నారు.ఫెర్రో అల్లాయ్స్ పరిశ్రమలకు విద్యుత్తు డ్యూటీ 6పైసలకు తగ్గిస్తూ నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు.పాత్రికేయుల ఇళ్ళ స్థలాల విషయంలో ఎటువంటి అనుమానాలకు తావులేదన్నారు.సంక్రాంతి కానుకగా వీటిని అందజేస్తామని స్పష్టం చేసారు.చంద్రబాబు తాను చేసిన తప్పులకు జైలుకు వెళ్ళాడన్నారు. తప్పులు చేసి,జైలుకు వెళ్లి ఆరోగ్యకారణాలు చూపించి, షరతులతో కూడిన బెయిల్‌పై బయటకు రావడం అంటే నేరం చేయలేదని అర్ధమా? అన్నారు. నేరం చేసి సమర్ధించుకునే నీచ నైజం చంద్రబాబుదన్నారు.

వార్త


మార్పు అనివార్యం. అభివృద్ధి చెందుతున్న దేశాలలో మార్పు స్థిరాంశం.

-బెంజమిన్ డిజ్రాయిలి

# వణికిస్తున్న విషజ్వరాలు!

జనారోగ్యమే జాతి మహాభాగ్యమనే ఆశయం, లక్ష్యంకోసం అహర్నిశలు కృషి చేస్తున్నామని, దేశప్రజలందరికీ వైద్య సేవలు అందుబాటులోకి తెస్తామని పాలకులు ఎంతగా చెప్తున్నా స్వాతంత్ర్యం వచ్చినప్పటి నుంచి ఎన్నో లక్షల కోట్ల రూపాయలు వెచ్చిస్తున్నా ఆశించిన ఫలితాలు చేకూరడం లేదు. దేశానికి పట్టుగొమ్మలైన గ్రామసీమల్లో ఆరోగ్య పరిస్థితి ఆందోళనకరంగా ఉందని చెప్పొచ్చు. అందరికి వైద్యం అనేది ఎన్నేళ్లు దాటిపోయినా కనుచూపుమేరలో కన్పించడం లేదు. ఇప్పటికీ భారత్‌లో దాదాపు నలభైఏడు కోట్ల మందికి అత్యవసర మందులు అందుబాటులో లేవని అధికార గణాంకాలే వెల్లడిస్తున్నాయి. అన్నింటికంటే ముఖ్యంగా దేశంలో దిగువ మధ్య తరగతి పెట్టే ఖర్చులో దాదాపు 70శాతంపైగా మందుల కొనుగోలుకే ఖర్చు చేస్తున్నారు. మందుల్లో నాసిరకం, నకిలీవి కూడా జనారోగ్యాన్ని పతనం అంచుకునకు తీసుకుపోతున్నాయి.దేశవ్యాప్తంగా దాదాపు ఇరవైఐదువేల రకాలకుపైగా మందులు నమోదైఉంటే అందుకు రెట్టింపు స్థాయిలో అనధికారికంగా చెలామణి అవుతున్నాయి. నకిలీ, నాణ్యతలేని మందులు విచ్చలవిడిగా సరఫరా చేస్తున్నారు. ప్రజారోగ్యాన్ని గుల్లచేస్తున్న ఈ నకిలీ మందులను ఒక వ్యూహం ప్రకారం ప్రవేశపెడుతున్నారు. మందుల్లో ప్రామాణికత దెబ్బతినడం వల్ల చోటుచేసుకుంటున్న అనర్థాలు అన్నీఇన్నీకావు. గతంలో ఇలా నకిలీ మందులు వాడడంతో ఎందరో ప్రాణాలు గాలిలో కలిసిపోయాయి. ముంబయిలో నాసిరకం మందులతో డజన్ మందికిపైగా మరణించడంతో ప్రభుత్వం జస్టిస్ లెంటిన్ కమిషన్ నియమించింది. మంత్రిత్వస్థాయి మొదలు దిగువ స్థాయివరకు ఆరోగ్య ఔషధవిభాగాల్లోని లొసుగులను వైఫల్యాలను, అవినీతిని ఎత్తిచూపుతూ లెంటిన్ తన నివేదికలో ఆనాడే స్పష్టంగా పేర్కొన్నారు. ఆ నివేదికలో చేసిన ప్రతిపాదనలు ప్రభుత్వం ఏమాత్రం పట్టించుకోలేదని చెప్పొచ్చు. నకిలీ మందుల వల్ల కలిగే దుష్ప్రభావాలు అటుంచి జబ్బు తగ్గకపోతే వైద్యుడి వైఫల్యమా? ఉపయోగించిన మందులు కారణమా? అర్థంకాక వైద్యులు మళ్లీ, మళ్లీ పరీక్షలు చేయిస్తూ ఇతర మందులతో రోగులపై ప్రయోగాలు చేస్తున్నారు. దానివల్ల రోగి ఆరోగ్యంతోపాటు ఆర్థికంగా కూడా కుప్పకూలిపోతున్నాడు. అసలు వైద్యఆరోగ్య విషయంలో నిర్దిష్టమైన ప్రణాళిక, ముందుచూపు లేకపోవడం వల్లనే ఈ పరిస్థితులు దాపురిస్తున్నాయి. దేశంలో గత నెల రోజులుగా విస్తరిస్తున్న విషజ్వరాలు ప్రధానంగా గ్రామీణ ప్రాంతాలను అతలాకుతలం చేస్తున్నాయి. ఇటీవల కాలంలో డెంగ్యూ వ్యాధి ప్రబలిపోతున్నది. భారతదేశంలోనే కాదు ప్రపంచ వ్యాప్తంగా కూడా ఈ వ్యాధి మానవాళిపై పంజా విప్పుతున్నది. యేటా దాదాపు నలభైకోట్ల మంది ఈ వ్యాధి బారిన పడుతున్నారని అందులో నలభైవేల మందికిపైగా అసువులు కోల్పోతున్నట్లు అంచనా. ఆసియా ఖండంలోనే ఇది అధికంగా విస్తరిస్తున్నది. భారత్‌లో అధికారిక లెక్కల ప్రకారం ఈ యేడాది గత నెలవరకు దాదాపు 94వేల కేసులు నమోదయ్యాయి. తొంభై మందికిపైగా మరణించారు. రాష్ట్రాల వారీగా చూస్తే కేరళలో అత్యధిక కేసులు నమోదుకాగా ఆ తర్వాత ఆంధ్రప్రదేశ్, తెలంగాణలో వేలాది కేసులు నమోదయ్యాయి. గత యేడాది దేశవ్యాప్తంగా రెండులక్షల ముప్పైవేల కేసులు నమోదుకాగా మూడువందల మందికిపైగా మృత్యువాతపడ్డారు. దేశవ్యాప్తంగా దాదాపు అన్ని రాష్ట్రాల్లోనూ ఈ వ్యాధి విస్తరిస్తున్నట్లు వార్తలు అందుతున్నాయి.అయితే గ్రామీణ ప్రాంతాల్లో డెంగ్యూ వ్యాధి సకాలంలో గుర్తించలేకపోతున్నారు. వ్యాధి ముదిరి ప్రాణాలకు ముప్పు తెస్తున్నది. ఇక వైద్యం విషయంలో కూడా ఒక స్పష్టత లేదని చెప్పొచ్చు. అన్నింటికంటే ముఖ్యంగా డెంగ్యూ వ్యాధికి ఇప్పటివరకు ఖచ్చితమైన ఔషధం,టీకా లేకపోవడంతో విస్తరణను అడ్డుకోలేకపోతున్నారు. ఇక వ్యాధితోపాటు స్వైన్‌ఫ్లూ, చికెన్‌గున్యాలాంటి వ్యాధులు ప్రబలిపోతున్నాయి. అందుకు తగినట్లుగా ఆస్పత్రులు కానీ, సిబ్బంది కానీ లేరనే చెప్పొచ్చు.దారిద్ర్యరేఖకు దిగువనున్న బడుగు వర్గాల కుటుంబాలకు వైద్యం అందుబాటులోలేదు. దీంతో గ్రామాల్లో వచ్చీరాని వైద్యంతో డాక్టర్లుగా చెలామణి అవుతూ తోచిన మందులు ఇచ్చేవారు కూడా తక్కువ సంఖ్యలో లేరు. కనీసం మందుల పేర్లు రాయలేనివారు కూడా డాక్టర్ల జాబితాలో చేరిపోతున్నారు. చిన్న చిన్న ఆపరేషన్లు చేయడానికి కూడా వెనుకాడడం లేదు. అర్హత లేని వైద్యులు చేసే ఇలాంటి చికిత్సల్లో కొన్ని సందర్భాల్లో ప్రాణాలు గాలిలో కలిసిపోతున్నాయి. ఈ పరిస్థితి అంత కంతకు పెరుగుతుండడం ఆందోళన కలిగించే అంశం. ప్రపంచ ఆరోగ్య సంస్థ విడుదల చేసిన నివేదిక ప్రకారం అల్లోపతి వైద్యం చేసేవారిలో యాభైఏడు శాతానికిపైగా ఎటువంటి విద్యార్హతలు లేవని బయటపడింది. అలాగే వైద్యులుగా చెలామణి అవుతున్నవారిలో 18.8 శాతం మందికి మాత్రమే అర్హత ఉన్నట్లు వెలుగు చూసింది. అల్లోపతితోపాటు హోమియోపతి, ఆయుర్వేదం యునాని, సిద్ధ, యోగ విధానాల్లో వైద్యులతో కలిపి భారత్‌లో లక్ష జనాభాకు కేవలం ఎనభై మంది మాత్రమే ఉన్నారు. వారిలో సంబంధిత పట్టా కలిగినవారు ముప్పై ఆరు మంది మాత్రమే. ప్రమాణాల ప్రకారం వైద్యుల రోగుల నిష్పత్తి ప్రతి వెయ్యి మందికి ఒక డాక్టరు ఉండాలి. కానీ భారత్‌లో లక్షాపదహారువేల మందికి డెబ్బైనాలుగు మంది డాక్టర్లు ఉన్నారు. రాబోయే రోజుల్లో ప్రజారోగ్యం అత్యంత క్లిష్టపరిస్థితులు ఎదుర్కోబోతున్నట్లు వైద్యనిపుణులే అభిప్రాయపడుతున్నారు. పాలకులు ఇప్పటికైనా గత అనుభవాలతో పాఠాలు నేర్చుకొని ప్రజారోగ్యం ఎదుర్కోబోతున్న సవాళ్లకు అనుగుణంగా సమాయత్తం కావాలి.

> మాటల ద్వారా నీ శత్రువుని మిత్రునిగా మార్చుకోలేక పోవచ్చు. కానీ మిత్రుని శత్రువుగా మార్చుకోవచ్చు.



బెంజమిన్ ఫ్రాంక్లిన్

> ఎవరైనా చక్రవర్తిగా, రాజుగా, న్యాయమూర్తిగా జీవించవచ్చుగాని మనిషిగా అతను మరణించి తీరాలి.



డేనియల్

# విశ్వసనీయత లోపమే పార్టీలకు శాపం?

**కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతాలతో, గుర్తుతో పోటీచేసి ఎన్నికల్లో విజయం సాధించిన తర్వాత రాత్రికిరాత్రే పార్టీ మార్చి అధికార పార్టీలోకి అడుగులీడుతున్న సంప్రదాయం కాంగ్రెస్‌లో పెరిగిపోయింది. అందుకే ప్రజల్లో కూడా మనం కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపిస్తే వారు మళ్లీ అధికారం కోసమో, లేక మరే ఇతర కారణాలతో పార్టీ మారిపోతారనే అనుమానాలు బలంగా ఉన్నాయి. వారు పార్టీ మార్చే అవకాశం ఇచ్చేకంటే అదేదో అధికార పార్టీ అభ్యర్థులకు అవకాశం ఇస్తే సరిపోతుంది కదా అనే భావన ప్రజల్లో విస్తృతంగా ఉంది. దీనికి తగినట్టు కొందరు కాంగ్రెస్ నాయకుల వ్యవహార శైలి, వారు ప్రవర్తిస్తున్న తీరు కాంగ్రెస్‌వాదుల్లో ఆవేదన కలిగిస్తున్నది.**

దామెర్ల సాయిబాబ

ఎవరికి కాలం ఒకే విధంగా ఉండదు. కాలం కలిసి వచ్చినప్పుడు పరిస్థితులు వాటంతట అవే అనుకోకుండా ఎలా తోసుకు వస్తాయో, కలిసి రానప్పుడు ఒక్కొక్కటి వికటిస్తుంటాయి. 'కలిమి నిలువదు లేమి నిలువదు కలకాలం ఒక్క రీతి గడవదు, నవ్విన కళ్లే చెమ్మగిల్లవా,వాడిన బతుకే పచ్చగిల్లదా...' అంటూ ప్రముఖ కవి డాక్టర్ భుజంగరాయ శర్మ ఓ గీతం రాశారు. గత నాలుగైదు దశాబ్దాల క్రితం నుంచి ఎన్నో ఎన్నికలు చూశాం. ఒకనాడు ఒక వెలుగు వెలిగి మరుసటి ఎన్నికల నాటికే రాజకీయ జీవితం పరిసమాప్తం చేసుకున్నవారిని చూశాం. మరికొందరి జీవితాలపై కొన్ని ఎన్నికలతో చీకటి మబ్బులు కమ్మినా మొక్కవోని ధైర్యంతో పోరాడి వెలుగులోకి వచ్చిన వారిని కూడా చూశాం, చూస్తున్నాం. కొందరు కలిసి వచ్చినప్పుడు అంతా తమగొప్పే అన్నట్లుగా ఆనందోత్సవాలతో ఊగిసలాడడం, కలిసి రాననప్పుడు పరనిందలు, నిర్వేదవిషాదంతో మునిగి తేలుతుంటారు. ఇది మానవనైజమే కావొచ్చు. ఈ జయాపజయాలకు మూల కారణం మానవ ప్రయత్నం అనేది విస్మరించలేం. అయితే కలిసిరాని కాలంలో ప్రయత్నాల్లో అన్ని తప్పటడుగులే పడుతుంటాయనేది వేదాంతుల వాదన. 'ఓటమి అనేది కృంగిపోవాల్సిందికాదు. మరింత మెరుగైన స్థితికి చేరుకోవడానికి పనికి వచ్చే నిచ్చెన అది' అని పెద్దలు ఏనాడో అన్నారు. ఎంతో అనుభవంతో చెప్పిన మాటలు అవి. గతంలో ఎందరో ఎన్నోసార్లు పరాజయంపాలై అందులో నుంచి పాఠాలు నేర్చుకొని తిరిగి నూతనోత్సాహంతో ఎన్నికల కదనరంగంలోకి దూకి లక్ష్యాన్ని సాధించిన వారెందరో ఉన్నారు.అయితే పరాజయంపాలుకావడానికి కారకులు, కారణాలు, తప్పిదాలు, పొరపాట్లు కూలంకషంగా చర్చించి భవిష్యత్తులో అవి దొర్లకుండా చర్యలుచేపట్టి ముందుకు అడుగులు వేసిన నాడే అది నిచ్చెనలా పనికిచేస్తుంది. తెలంగాణ రాష్ట్రంలో వరుసగా రెండుసార్లు అవమానకర పరాజయాల తర్వాత కాంగ్రెస్‌పార్టీ ఈసారి పటిష్టమైన ప్రణాళికతో, వ్యూహాలతో అడుగులు వేస్తున్నది. అయితే గత అసెంబ్లీ ఎన్నికలలో పరాజయం పాలుకావడానికి కారణాలేమిటి? కారకులు ఎవరు? ఎక్కడ పొరపాట్లు జరిగాయి? తదితర అంశాలపై లోతుగా అధ్యయనం చేసినట్లు కన్పించడం లేదు. ఎన్నో సమీక్షలు, సమావేశాలు చేశారు. ఒకనాడు కాంగ్రెస్‌పార్టీకి బ్రహ్మరథం పట్టిన తెలంగాణరాష్ట్ర ప్రజలు ఎందుకు వరుసగా రెండుసార్లు తిరస్కరించారు? పార్టీపరంగా జరుగుతున్న లోపాలు ఏమిటి? గ్రూపుల వల్ల జరిగిన నష్టమెంత? ఏయే నాయకుడు పార్టీకి ద్రోహం చేశాడు?తదితర అంశాలకు జోలికి వెళ్లినట్లు కన్పించడం లేదు. రాష్ట్రంలోని వివిధవర్గాలను ఆకర్షించేందుకు కనీవినీ ఎరుగని రీతిలో బిఆర్ఎస్ అధినేత ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు అనేక పథకాలు ప్రకటించారు. అందులో నిరుపేద, పేద, ముఖ్యంగా రైతులు,వృద్ధులకు చేయూతనిచ్చేందుకు వృద్ధాప్య పెన్షన్, కళ్యాణ లక్ష్మి, రైతుబంధు, రైతుబీమా లాంటి పథకాలతోపాటు ఉచిత నాణ్యమైన కరెంటు ఏకంగా 24 గంటలు నిరంతరాయంగా అందివ్వాలి అనే కార్యక్రమాలను అమలు చేస్తున్నారు.పేదల అవసరాలను అన్ని తీర్చేందుకు నడుం కట్టినట్లుగా ఉపన్యాసాలతో వాయుమార్గంలో సుడిగాలి పర్యటన చేస్తున్నారు. చేసినవి, చేయబోయేవి చెబుతూ ఇంటికెళ్లి బాగా ఆలోచించి నిర్ణయాలు తీసుకోవాల్సిందిగా కెసిఆర్ తనదైనశైలిలో ఓటర్లను అభ్యర్థిస్తున్నారు. ఆయన చెప్పిన పథకాలు కొన్ని అసంపూర్తిగా ఉన్నా మరికొన్ని కళ్లముందు కన్పిస్తున్నాయి. బిజెపి పార్టీకి సంబంధించినంత వరకు అభ్యర్థుల ఎంపికలోనే ఇంకా మునిగితేలుతున్నారు. గురువారం మూడోజాబితాతో కలిపి 88 మంది అభ్యర్థులను ప్రకటించారు. ప్రేరణ ఎవరో, కారకులు ఎవరో కానీ రాష్ట్రంలో బిజెపి కేడర్‌లోనూ, ప్రజల్లోనూ కొంతమేరకు నూతనోత్సాహాన్ని నింపి సమస్యలతో మమేకమై పార్టీకి రాష్ట్రవ్యాప్తంగా ఒకగుర్తింపు తీసుకువచ్చే ప్రయత్నంలో మునిగి తేలుతున్న ఆ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్‌ను ఆకస్మికంగా పక్కకు తప్పించడంతో కేడర్‌లో నిరుత్సాహం ఏర్పడింది. దాన్ని పూడ్చుకునేందుకు చేస్తున్న ప్రయత్నాలు అంతగా సఫలీకృతంకావడం లేదు.వ్యూహాత్మకపొరపాటుగానే కొందరు రాజకీయపరిశీలకులు అభిప్రాయపడుతుంటే ఇందులో పరమార్థం

## ఒక్క మాట

అంతర్గత లక్ష్యం వేరే ఉన్నదనేది మరికొందరి వాదన. ప్రధానమంత్రితోసహా కేంద్రహోంమంత్రి మరెందరో కేంద్ర మంత్రులు పర్యటనల మీద పర్యటనలు చేస్తున్నా ఆశించినస్థాయిలో ప్రజల్లో స్పందన కన్పించడం లేదు. మళ్లీ ప్రధానమంత్రితో సహా పలువురు కేంద్రపెద్దలు ప్రచారంలో పాల్గొబోతున్నారు. అయితే అధికారంలోకివస్తే బిసిని ముఖ్యమంత్రిని చేస్తామని ఆపార్టీ ప్రకటించడం వెనుకబడిన వర్గాల్లోఆలోచింప చేస్తున్నది. ఇక కాంగ్రెస్ పార్టీకి సంబంధించి రాష్ట్రవ్యాప్తంగా మహిళలకు బస్సుల్లో ఉచిత ప్రయాణంతోపాటు ఆరు పథకాలను ప్రకటిం చారు.ఉన్న పథకాలను కూడా కొనసాగిస్తామని హామీలిస్తున్నారు. కాంగ్రెస్‌పట్ల ఈసారి మౌత్ పబ్లిసిటీ బాగా ఉన్నా కాంగ్రెస్‌లోని స్థానిక నాయకుల పట్ల ఇంకా ప్రజలకు అంత విశ్వాసం ఏర్పడలేదు. అధికారంలో ఉన్నప్పుడు ఏం చేశారనే ప్రశ్న ఉదయిస్తున్నది. దానికి సంతృప్తికరమైన సమాధానం చెప్ప లేకపోతున్నారు. అన్నింటికంటే నమ్మకం అనేది ఎంతో ముఖ్యం. అది లోపించిన నాడు ఎన్ని మాటలు చెప్పినా, మరెన్ని పథకాలు ప్రకటించినా నిరుపయోగం అనే విషయం ఈ ఎన్నికల్లో మరోసారి రుజువైంది. విశ్వసనీయత అనేది ఒక సంఘటనతోనో, ఒక్కరోజులోనో ఏర్పడేది కాదు. ఎంతోకాలంగా నిశితంగా పరిశీలించి ప్రవర్తన, చెప్పే మాటలు, చేసే పనులు అన్నింటిని బేరీజు వేసుకున్న తర్వాత తనే ఒక వ్యక్తిపై అభిప్రాయం ఏర్పడు తుంది. నమ్మకం, విశ్వసనీయత ఏర్పర్చుకోవడం ఎంత కష్టమో అది పోగొట్టుకోవడం అంత సులభం. అందుకే తమ పార్టీ ప్రకటించిన పథకాలు కాంగ్రెస్ అగ్రనేత సోనియాగాంధీని రాష్ట్రాని కి పిలిపించి ఆమెతోనే చెప్పించారు. తెలంగాణ ఇచ్చిన నేతగా ఇప్పటికీ కొన్ని వర్గాల్లో ఆమెపట్ల కృతజ్ఞత ఉన్నది. వాస్తవానికి కూడా తెలంగాణ రాష్ట్రం ఏర్పడడంలో ఆమెకృషి విస్మరించలేనిది. అందుకే ఆమె నోటి నుండే ఈ పథకాలు ప్రకటింపచేశారు. ప్రజల్లో కూడా ఆలోచన మొదలైంది.ఎన్నికల లోగా మరోకసారి ఆమెను ప్రచారంకు తీసుకరావాలనే ప్రయత్నంలో రాష్ట్ర కాంగ్రెసు పెద్దలు ఉన్నారు.ఆమె నోటి నుండి వెలువడితేనే ప్రజల్లో విశ్వాసం మరింత బలపడుతుందనేది నేతల ప్రగాఢ నమ్మకం. విశ్వసనీయత లేకపోతే సాక్షాత్తు భగవంతుడే దిగివచ్చినా నమ్మరనే చెప్పడానికి ఎన్నో పౌరాణిక ఉదంతాలు న్నాయి. వ్యాసభారతంలో సాక్ష్యాత్తు శ్రీకృష్ణ భగవానుడే ఈ విషయాన్ని లోకానికి చాటిచెప్పారు. పాండవులు విజయంసాధించిన తర్వాత వారికి రాజనీతి బోధించడం శ్రీకృష్ణుడు అంపశయ్యపై ఉన్న భీష్మాచార్యుడిని కోరుతాడు.అవసానదశలో ఉన్నతాను ఎలా చెప్పగలను, తనకేమీ గుర్తురావడం లేదని, అయినా మాట్లాడే శక్తి లేదని తన అనాసక్తిని వ్యక్తంచేశాడు. జ్ఞాపకశక్తితోపాటు సంపూర్ణ ఆరోగ్యం అన్నీ ఇస్తాను చెప్పండి అని కృష్ణుడు కోరగా అవన్నీ నాకు ఇచ్చి నాతో చెప్పించడం కన్నా మీరే చెప్పవచ్చు కదా అని భీష్మాచార్యుడు బదులిచ్చారు. కౌరవుల,పాండవుల పోరు జరుగుతున్నప్పుడు యుద్ధభూమిలోని అర్జునుడికి భగవద్గీత బోధించాను. కానీ ప్రయోజనం లేకుండాపోయింది. మీ జీవితానుభవంతో రాజనీతిని వడబోసి చెబితే అదివారికి ఉపయోగపడుతుంది. భావి తరాల కోసం నిలిచిపోతుందని కృష్ణుడు భీష్ముడి ఔన్నత్యాన్ని చెప్పకనే చెప్పాడు. ఇచ్చిన మాట కోసం రాజ్యాన్ని త్యజించడమే కాదు. ఆజన్మాంతం బ్రహ్మచారిగా,ఆదర్శజీవితం గడిపిన భీష్ము డిపైన పాండవులకే కాదు ఆనాటి ప్రజలకు కూడా అపార నమ్మ కం, విశ్వాసం ఉన్న కారణంగానే ఆయనతో కృష్ణుడు రాజనీతి చెప్పించాడు. ఇది విశ్వసనీయతకున్న ఉదాత్తత. తెలంగాణ కాంగ్రెస్ పార్టీలో విశ్వసనీయత లోపించిన విషయం తెలియంది కాదు. కాంగ్రెస్ పార్టీ గుర్తుతో పోటీచేసి కాంగ్రెస్ సిద్ధాంతాలను ప్రజలకు చెప్పి ఎన్నికలైన తర్వాత రాత్రికిరాత్రే పార్టీమార్చి అధి కార పార్టీలోకి అడుగులీడుతున్న సంప్రదాయం కాంగ్రెస్‌లో పేరుకుపోయింది. ప్రజల్లోకూడా మనం కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపిస్తే వారు మళ్లీ అధికారం కోసమో, లేకమరే ఇతర ప్రలోభాలకో ఆశపడి పార్టీ మారి పోతారనే అనుమానాలు బలంగా ఉన్నాయి. అందుకే వారికి పార్టీ మార్చే అవకాశం ఇచ్చేకంటే అదేదో అధికార పార్టీ అభ్యర్థు లకు అవకాశం ఇస్తే సరిపోతుంది కదా అనే భావన ప్రజల్లో విస్తృతంగా ఉంది. దీనికి తగినట్టు కొందరు కాంగ్రెస్ నాయకుల వ్యవహార శైలి, వారు ప్రవర్తిస్తున్న తీరు లోపాయికార ఒప్పందాలపై జరుగుతున్న ప్రచారంకాంగ్రెసు అభిమానుల్లో ఆవేదన అనుమానాలు కలిగిస్తున్నాయి. ఒక్కమాట కాంగ్రెస్ నేటికీ సజీవంగా ఉందంటే స్వాతంత్ర్యసమరంలో పెద్దలు చేసిన త్యాగమే. ఆ తర్వాత ఇందిరాగాంధీ పేద ప్రజల అభ్యున్నతికి చేపట్టిన సంస్కర ణలు నేటికీ కాంగ్రెస్‌కు కొన్ని వర్గాల మనసుల్లో స్థానం సంపాదించి పెట్టాయి. ఆ వర్గాలు కూడా కొందరి నాయ కుల చేష్టలతో క్రమేపీ దూరమవుతున్నాయి.కాంగ్రెసు పార్టీ ఒక్కటే కాదు మిగిలిన పార్టీల పెద్దలు కూడా మనసు పెట్టి ఆలోచించాలి. ప్రజాభిమానం, విశ్వాసం అనేది చాలా సున్నితమైనవి. ఒకసారి విశ్వాసం సన్నగిల్లిడం ఆరంభమైతే ఎంతటి దుర్భేద్యమైన కోటలైనా బీటలు బారక తప్పదు. ●

# ఉచిత హామీలకంటే ఉపాధి మేలు!

అంజద్ మీయా

అవును తెలంగాణ వస్తే మా బతుకులు బాగుపడతాయి. మా నీళ్లు, మా నిధులు మా నియామకాలు మాకు వస్తాయని గల్లీ నుండి ఢిల్లీ దాకా నాటి నాయకులు నుండి నేటి యువకుల దాకా ఢిల్లీ గుండెల్లో రైళ్లను పరిగెత్తించి, దాదాపు 1200 మంది యువకుల ప్రాణత్యాగాల ఫలితంగా సాధించుకున్న రాష్ట్రం తెలంగాణ. కానీ ఏం జరుగుతోంది. నేడు దేశంలో తెలంగాణ రాజకీయంగా, సామాజికంగా ఆర్థికంగా అన్ని రంగాల్లో అగ్రస్థానంలో ఉందని, సగర్వంగా ప్రకటించుకునే నాయకులకు ఇటీవల విడుదలైన నివేదికల ఆధారంగా తెలంగాణలో నిరుద్యోగ రేటులోనూ అగ్రస్థానంగా ఉందన్న విషయం బోధపడటం లేదా అన్న విమర్శలు వ్యక్తమవుతున్నాయి. నేడు రాష్ట్రాన్ని పీడిస్తున్న సమస్యల్లో నిరుద్యోగ సమస్య అతికీలకమైంది. అలాంటి సమస్యను పెడదారిపట్టిస్తూ, ప్రస్తుత ఎన్నికల తరుణంలో ప్రధాన రాజకీయ పార్టీలు రాజకీయ లబ్ధికై ప్రకటించే తమ ఎన్నికల మేనిఫెస్టోలో ఆ అంశాన్ని గుర్తించకపోవడం దారుణం. ఎంతసేపు వృద్ధాప్య పెన్షన్, వికలాంగుల పెన్షన్,ఆసరా పెన్షన్, ఒంటరి మహిళ పెన్షన్ అంటూ ఒకవైపు కులాల పేరుతో దళితబంధు, బిసి బంధు, మైనార్టీ బంధు అంటూ మరోవైపు ఒకరిని మించి ఒకరు హామీలిస్తున్నారే కానీ మరి ఈ రాష్ట్ర భవిష్యత్తుకు వెన్నెముక అయినటువంటి యువకుల ప్రస్తావనేది? గత యేడాది అసెంబ్లీ సాక్షిగా అతిత్వరలో 86వేల ఉద్యోగాల భర్తీకి నోటిఫికేషన్లు ఇస్తామని స్వయంగా ప్రకటించిన ముఖ్యమంత్రి అందుకు అనుగుణంగా నామమాత్రంగా వివిధ ఉద్యోగాలకు నోటిఫికేషన్లు జారీ చేశారు. కానీ అందులో ఒక్కటంటే ఒక్క నోటిఫికేషన్ సమర్థవంతంగా విజయవంతంగా నిర్వహించిన దాఖలాలు లేవు.ఇవే కాదు గత దశాబ్దకాలంగా 200 పై చిలుకు నోటిఫికేషన్లు జారీ చేసినప్పటికీ లీకేజీల పేరుతో, వాయిదాల పేరుతో ఇలా ఏదో ఒక



కారణంగా విడుదల చేసిన అన్ని నోటిఫికేషన్లు కోర్టులలో పెండింగ్లో ఉన్నాయి. ప్రభుత్వం కావాలనే నిరుద్యోగుల జీవితాలతో చెలగాటమాడుతూ ఓటు బ్యాంకు రాజకీయాలకు పాల్పడుతుందనే ఆరోపణలు వ్యక్తమవుతున్నాయి. అంతేకాదు గతంలో ఇదే అసెంబ్లీ సాక్షిగా బడ్జెట్ సమావేశంలో రాష్ట్రముఖ్యమంత్రి వచ్చే యేడాది నుంచి రాష్ట్రంలోని ప్రతి అర్హత కలిగిన నిరుద్యోగికి నిరుద్యోగ భృతిని కల్పిస్తామని ప్రకటించారు.కానీ నేటికీ ఆ మాటలు నీటిమూటలుగానే మిగిలిపోయాయి.అప్పుల ఊబిలో చిక్కుకొని తలమునకలవుతున్న పక్క రాష్ట్రం ఓవైపు రాష్ట్రరాజధాని నిర్మాణం కోసం మరోవైపు పాలనాపరంగా నిధుల కొరతతో సతమతమవుతున్నా విద్యారంగానికి పెద్దపీట వేస్తూ విద్యదీవెన, నిరుద్యోగ భృతి, ఆంగ్ల విద్య, ఉపాధికల్పన కేంద్రాలను ఏర్పాటుచేస్తూ యువత అభివృద్ధికి కృషి చేస్తున్నాయి. కానీ మిగులు నిధులతో ఉన్న తెలంగాణలో మాత్రం యువతకు సరైనఅవకాశాలు లభించక ఆత్మహత్యలకు పాల్పడుతుంటే ప్రభుత్వం మాత్రం మొక్కుబడి పేరుతో పండుగల పేరుతో ఇనాముల పేరుతో,నజరానాల పేరుతో కోట్లాను కోట్లరూపాయలు ప్రజాధనాన్ని వృథ చేయడం ఘోరం. ఉద్యోగం వస్తే మా బతుకులు బాగుపడతాయని అనేక మంది నిరుద్యోగులు ఏళ్లకుయేళ్లు కన్నతల్లిదండ్రులని పుట్టిన నేలను వదిలేసి ఉన్న కాసింత పొలాలను అమ్ముకొని కోటిఆశలతో ఈ విశ్వనగరానికి వచ్చి బతుకు జీవుడా అంటూ తిండితినో తినకనో రాత్రనకా పగలనకా ఉద్యోగాలకై సన్నద్ధమవుతుంటే నోటిఫికేషన్ రాక వచ్చినా వాయిదా పడుతూ లేదా రద్దవుతూ, పరీక్ష ఫలితాలు విడుదలవ్వక సమతమవుతూ ఇటు నచ్చని ఉద్యోగం చేయలేక అనేక మంది యువకులు మానసిక క్షోభను అనుభవిస్తూ ఆత్మహత్యే శరణ్యమనుకుంటున్నారు.ఈ తప్పు ఎవరిది?ఎంచుకున్న ప్రభుత్వానిదా లేదా వ్యవస్థదా? వీటికోసమా కొట్లాడి తెలంగాణ సాధించుకున్నది.ఇప్పటికైనా సమాజంలోని రాజకీయ పార్టీలు మేల్కొనిజరగబోయే ఎన్నికల్లోప్రజలను సోమరులుగామార్చే ఉచిత హామీ పథకాల కంటేస్వయం కృషితో ఎదిగే పథకాలకు అలాగే విద్య,వైద్యరంగాలకు పెద్దపీటవేస్తూ తెలంగాణశ్రేయస్సు కోసం పాటుపడాలి.ఎందుకంటే ఉచితపథకాలు ప్రస్తు తానికి రాజకీయంగా లబ్ధిచేకూర్చినా భవిష్యత్తు చాలాప్రమాదకరం. ●

## ప్రజావాక్కు

### ఇక దళిత సిఎం లేనట్టేనా?

ప్రత్యేక తెలంగాణ సాకారం అనంతరం ముచ్చటగా మూడోసారి ఎన్నికలకు నగారా మోగింది. ప్రత్యేక తెలంగాణ రాష్ట్రానికి తొలి ముఖ్యమంత్రిగా దళితున్ని సిఎంగా చేసి రాష్ట్రానికి కాపలా ఉంటానని కెసిఆర్ ఎన్నో సార్లు హామీ ఇచ్చారు. తాజాగా పదేళ్లు సిఎం సీటుపై కూర్చున్నాక కూడా కెసిఆర్‌కి పదవిపై మోజు తీరనట్టున్నది. వరుసగా రెండుసార్లు సిఎంగా దాదాపు పదేళ్లుగా పదవిని అనుభవించి రికార్డు సృష్టించారు. దళితులకుమూడెకరాల భూమిపై కూడా సిఎంమాట తప్పారు. దళితబంధు కూడా తూతూమంత్రంగానే అమలు చేస్తున్నారు. ఎస్సీ కార్పొరేసన్ పత్తా లేకుండాపోయింది. ఇప్పటికైనా బిఆర్ఎస్ పార్టీ మూడోసారి అధికారంలోకి వస్తే దళితున్ని సిఎం చేయాల్సిన అవసరంఉంది. దీనికి సంబంధించి కెసిఆర్ ఖచ్చితంగా పదవి త్యాగం చేయాలి. రాష్ట్రంలోని దళిత ప్రజలు కూడా దళిత సిఎం హామీపై బిఆర్ఎస్ పార్టీతో పోరాడాలి.

-పసునూరి శ్రీనివాస్, మెట్‌పల్లి, జగిత్యాలజిల్లా

### ఆర్టీసీ డ్రైవర్‌పై దాడి తగదు

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని నెల్లూరుజిల్లా కావలి వద్ద ఆర్టీసీ డ్రైవర్‌పై పలువురు మూకుమ్మడిగా దాడి చేసి గాయపరిచిన ఘటనలో ఆర్టీసీ ఉద్యోగుల రక్షణ చర్చనీయాంశం అయింది. ఈ ఉదంతాన్ని బస్సులోని ఓ ప్రయాణికుడు చరవాణిలో వీడియో తీస్తుండగా అతనిపై దాడికి పాల్పడి చరవాణిని ధ్వంసం చేశారు. బస్ డ్రైవర్‌పై జరిగిన దాడిని ఆర్టీసీ ఉద్యోగ సంఘాలు తీవ్రంగా ఖండించాయి.

-వాసిలి సురేష్, నెల్లూరుజిల్లా

### ఎన్నికలే తాత్కాలిక ఉపాధి అజెండాలు

కాస్తంత మీసంపై నుండే రోషాన్ని పక్కనబెడితే ఎన్నికల సీజన్‌లో తాత్కాలిక స్వయం ఉపాధి పొందడంతేలికే కావచ్చు. దీనికి లింగబేధం కానీ, వయసు అర్హత కాలనీ, చదువులో డిగ్రీలు కానీ ఏమీ అవసరం లేదు. నచ్చిన సమయంలో తాత్కాలికంగా మెచ్చిన నాయకుడు ఇచ్చిన పైకం పుచ్చుకుంటే చాలు. ఉదయం నుంచి మధ్యాహ్నా వరకు ఒక పార్టీ జెండా, మధ్యాహ్నాం సమయంలో మరోరంగు జెండా,సాయంత్రం ఇంకో జెండా. ఎరుపైనా, పసుపైనా, నీలమైనా, గులాబీ అయినా, కాషాయమైనా, భాష ఏదైనా, భావమేదైనా, రంగం ఏదైనా, రంగేదైనా సాయంత్రానికి కుటుంబ పోషణకు, సొంత ఖర్చులకు డబ్బు, ఆకలి తీర్చే బిర్యానీ, అందలమెక్కించే బీరు ప్రతిరోజూ సమయం బిజీగా గడిచిపోతుంది.

-జోస్యుల వేణుగోపాల్, హైదరాబాద్

### అవగాహన కల్పించాలి

వస్తుసేవలను వినియోగించే వినియోగదారులకు హక్కులను కాపాడటానికి ఏమైనా నకిలీ వస్తువుల వల్ల ప్రజలు నష్టపోయినప్పుడు వారు ఫిర్యాదు చేయడానికి కేంద్ర వినియోగదారుల వ్యవహారాల శాఖ 'జాగృతి పేరుతో' 2005 సంవత్సరం నుంచి మేలుకో వినియోగదారుడా మేలుకో' అని పత్రిక, టీవీ, వంటి ప్రసార మాధ్యమాల ద్వారా ప్రచారాన్ని నిర్వహించేది. కానీ ఇటువంటి ప్రచార కార్యక్రమాలు ప్రస్తుతం ఎలాంటి ప్రసార మాధ్యమాల్లో కనిపించడం లేదు. ప్రజలు కొనుగోలు చేసిన వస్తువుల్లో ఏమైనా లోపాలున్నా వాటిలో నాణ్యత ప్రమాణాలు సరిగా లేకపోయినా వాటిని విక్రయించిన వారిపై ఫిర్యాదు చేయడానికి వినియోదారుల కమిషన్ అధికారులు గ్రామస్థాయిలో ఉంటున్న ప్రజల దగ్గరి నుంచి మొదలు పట్టణ ప్రాంతాల్లోని వారందరికి వినియోగదారుల హక్కుల పరిరక్షణ చట్టం గురించి తెలిసేలా అవగాహన కార్యక్రమాలు చేపట్టాలి.

-ఎ.త్రివిక్రమ్, హైదరాబాద్

### అందరూ అవినీతిపరులే

ఎల్లకాలం ఒక పార్టీయే అధికారంలో ఉండలేదు. ఈరోజు అధికార పార్టీగా ఉన్న పార్టీ రేపటికి ప్రతిపక్ష పార్టీగా మారిపోవచ్చు.ముఖ్యమంత్రులు, మంత్రులు, మాజీలైపోవచ్చు. ఇలా ఇప్పటికి ఎన్నోసార్లు జరిగింది. భవిష్యత్తులో జరుగుతూనే ఉంటుంది.కేంద్ర మాజీ మంత్రులు, ఎమ్‌పిలు, జగన్ ఈమధ్య చంద్రబాబు, ఇక తెలంగాణ ముఖ్యమంత్రి కెసిఆర్‌పై అవినీతి ఆరోపణలుఎప్పటినుంచో వస్తున్నాయి. అధికారాన్ని అడ్డుపెట్టుకొని ఆయన అడ్డగోలుగా అవినీతికి పాల్పడుతున్నారని, ఎన్నికలలో ఓడిపోయి ప్రతిపక్షంలోకి పోతే అందరిలాగానే ఈయనపైన దర్యాప్తులు, దాడులు మొదలవుతాయి. చంద్రబాబులాగే చంద్రశేఖర్ కూడా అరెస్టు అవుతారు. ఎపిలో జగన్ ఓడిపోతే ఈయనపై కూడా కేసులు రీ ఓపెన్ అవుతాయి.

-ఎమ్.ఎస్.శర్మ, హైదరాబాద్

### ప్రజాదరణ ఉంటే చాలు

కాంగ్రెస్‌పార్టీ ఎన్నోసార్లు చీలిపోయింది. దాన్నుంచిమరెన్నో కాంగ్రెస్ పార్టీలు పుట్టుకొచ్చాయి. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో ఎన్టీరామారావు చంద్రబాబు హయాంలో కూడా ఇలానే జరిగింది.కాంగ్రెస్ పార్టీలోనే తెలుగుదేశంపార్టీ కూడా ఎన్నో సంక్షోభాలను, ఆటుపోట్లను,ఒడిదుడుకులను ఎదుర్కొంది. పరాజయాలను చవిచూసింది.అయినా తన ఉనికిని కోల్పోలేదు. అలానే ఉంది. ఈరెండు పార్టీలే కాదు ప్రజాదరణ ఉన్న ఏ పార్టీ అయినా ఎంత కాలమైనా ఉంటాయి.

-ఎం.శ్రీనివాస్, హైదరాబాద్

# మౌలిక సదుపాయాలలో తెలంగాణ ముందంజ

మోటె చిరంజీవి


తెలంగాణ రాష్ట్రంలో రాష్ట్రం రాకముందు ఎలా ఉండే, ఇప్పుడు ఎలా ఉంది. తెలంగాణలో తొమ్మిది ఏళ్ల క్రితం ఉన్న కష్టాలేవి ఇప్పుడు లేవు. పల్లెల్లో మౌలిక సౌకర్యాలు మెరుగుపడ్డాయి. గ్రామాల రూపురేఖలు మారిపోయాయి. అదే విధంగా 2.5 కోట్ల రాష్ట్ర గ్రామీణ జనాభా కోసం తొమ్మిదేళ్లలో వెచ్చించింది రూ.8.41 కోట్లు. అంటే ప్రతి పౌరుడి కోసం తెలంగాణ ప్రభుత్వం ఖర్చు చేసిన మొత్తం రూ. 3,36,000. ఫలితంగా ప్రజల జీవన ప్రమాణాలు పెరిగాయి. కాళేశ్వరం జలాలతో పోటీపడ్డట్టే గత తొమ్మిదేళ్లలో తెలంగాణ పల్లెల్లో నిధుల ప్రవాహం జరుగుతుంది. సంక్షేమ పథకాలు అభివృద్ధి కార్యక్రమాల ద్వారా కెసిఆర్ ప్రభుత్వం అనేక పథకాలను రూపొందించి అమలు చేస్తున్నది. కల్యాణలక్ష్మి నుంచి పింఛన్ల వరకు అందిస్తుంది. అనేక కార్యక్రమాలు పేదల బతుకులలో వెలుగులు నింపాయి. వారికి కొండంత భరోసాను, ఆర్థిక అవసరాలు కల్పించాయి. జీవన స్థితిగతుల్ని మార్చడం ద్వారా ఆర్థిక శక్తిని పెంచాయి. తద్వారా సమాజ పురోగతికి కారణమయ్యాయి. అందుకు తొమ్మిదేళ్లలో తెలంగాణ ప్రజల జీవన స్థితిగతుల్లో వచ్చిన మార్పే ఒక ఉదాహరణ. రాష్ట్ర ఆవిర్భావంతో స్వపరిపాలన సాధ్యంకాగా, సిఎం కెసిఆర్ నాయకత్వంలో రాష్ట్రం కొత్త పుంతలు తొక్కుతుంది. ప్రగతి పదం వైపు నడుస్తుంది. సుదీర్ఘ మధనం తర్వాత అమలు చేసిన పలు సంక్షేమ పథకాలు తెలంగాణ ప్రజల ఆర్థికస్థితిని మెరుగుపరిచి దేశానికే రోల్‌మోడల్‌గా నిలిచాయి. ఒకప్పుడు బుక్కెడు బువ్వ కోసం ఏడ్చిన పల్లెలు నేడు 10 మందికి బువ్వ పెట్టే స్థాయికి ఎదిగాయి. స్వరాష్ట్రం రాకముందు తెలంగాణ భూములకు ధర తక్కువగా ఉంది. నేడు వ్యవసాయ భూముల ధరలు భారీగా పెరిగాయి. రాష్ట్రంలో 9 ఏళ్లలో ప్రజల బ్యాంకు ఖాతాల్లోకి నేరుగా రూ. 4,46,276 కోట్లు జమ అయింది.మరో 3,94,803 కోట్లు వివిధ అభివృద్ధి మౌలిక సదుపాయాల పథకాల ద్వారా గ్రామీణ ప్రాంతాల్లో ఖర్చు చేశారు. మొత్తంగా రూ. 8,41,079 ఒట్లను ప్రభుత్వం ఖర్చుచేసింది. వీటితోపాటు ప్రభుత్వ ఉద్యోగుల ఖాతాల్లో వేతనాలను నేరుగా జమ చేస్తున్నది. వ్యవసాయ రంగాన్ని ప్రోత్సహించడానికి ప్రభుత్వం ఉచిత విద్యుత్‌ను నిరంతరాయంగా అందిస్తుంది. కావలసినంత సాగునీరు అందించడం చేస్తుంది. అవసరమైన పెట్టుబడిని అందిస్తూ పంటలను ప్రభుత్వమే కొంటున్నది. 2014-15లో కేపిటల్ వ్యయం కేవలం రూ. 11,583 కోట్లు ఉండగా, 2021-22తో ముగిసిన ఆర్థిక సంవత్సరానికి అది రూ. 61,343 కోట్లకు చేరింది. అంటే ఐదు రెట్లకుపైనే వృద్ధి నమోదయింది.ఇవి కేంద్ర ప్రభుత్వ ఆధీనంలోని నీతి ఆయోగ్ స్పష్టం చేస్తున్న గణాంకాలు. మిషన్ భగీరథ, మిషన్ కాకతీయ, రోడ్లు,విద్యుత్, నీటిపారుదల ప్రాజెక్టులు, తదితర పథకాలకు 87 శాతం క్యాపిటల్ వ్యయాన్ని అదనంగా నిధులను ఖర్చు చేసిందని లెక్కలు చెబుతున్నాయి. ప్రభుత్వం గ్రామాల ప్రజలకు నేరుగా నిధుల్ని అందిస్తుండడంతో ప్రజల ఆర్థిక స్థితి మెరుగైంది. ప్రజల కొనుగోలు శక్తిపెరిగింది. వ్యవసాయ భూములకు పుష్కలంగా సాగునీరు అందించడం, 24 గంటల విద్యుత్, సరైన సమయంలో ఎరువులు, విత్తనాలు సరఫరా అన్నింటికి మించి రైతుబంధుతో అన్నదాతలకు పంట పెట్టుబడి సాయంతో, వ్యవసాయ భూములకు భారీ డిమాండ్ పెరిగింది. ప్రజల కొనుగోలు శక్తి పెరగడం ద్వారానే ఇవన్నీ సాధ్యమయ్యాయి. తద్వారా వారి ఆదాయం,రాబడి పెరిగింది. ఆసరా పింఛను, రైతుబీమా, రుణమాఫీ, ధాన్యం కొనుగోలు, దళితబంధు, ఉపాధి హామీ కూలి, సిఎంఆర్ఎఫ్, కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్, గొర్రెల కొనుగోలు, ఉద్యోగుల వేతనాలు, ఇలా అనేక మార్గాల్లో ప్రభు త్వం బ్యాంకు ఖాతాల్లో డబ్బులను జమ చేస్తున్నది. వ్యవసాయం దాని అనుబంధ రంగాలు, పరిశ్రమలు, ఐటి, ఫార్మా,రియల్ ఎస్టేట్, పర్యాటకం, మెడికల్, టూరిజం రంగాల్లో జరుగుతున్న వర్తక వాణిజ్యంతోపాటు గ్రామీణ ప్రాంతాల్లో కులవృత్తులను ప్రోత్సహించడం మూలంగా అనేక లాభాలను ఆర్జిస్తున్నారు.వివిధ కులవృత్తుల వారిని ఆర్థికంగా బలోపేతం చేయడం లక్ష్యంగా పెట్టుకొని రూ.లక్ష ఇచ్చి ప్రతి కుటుంబాన్ని ఆదుకోవాలని రాష్ట్ర కేబినెట్ నిర్ణయం తీసుకొని,నిధివిధానాలపై సబ్ కమిటీ వేసింది. ఇవే కాకుండా గొర్రెల పంపిణీ, చేపపిల్లల పంపిణీ, పట్టణ ప్రగతి పల్లెప్రగతి సహా అనేక పథకాలను అమలుచేసింది. వీటన్నింటితో గ్రామాల్లో అవసరమైన మౌలిక సదుపాయాలు ప్రజలకు స్థాని కంగా ఉన్న వనరులు, రవాణా వాహనాలు, మొదలైన వాటికి డిమాండ్ ఏర్పడడంతోపాటు స్థానికులకు ఉపాధి దొరుకుతుంది. రోడ్లు, భవనాలు ఇతర మట్టిపనులకు స్థానికంగా అందుబాటులో ఉండే కూలీలను వినియోగిస్తున్నారు. ఇలా సోషల్ ఇన్వెస్ట్మెంట్ ప్రధానంగా ప్రభుత్వ సంక్షేమ పథకాల ద్వారా అనేక మంది లబ్ధి పొందుతున్నారు. అందుకే పల్లె పచ్చగా ఉంది. 9 ఏళ్లలో రాష్ట్ర ప్రభుత్వం నేరుగా ప్రజల ఖాతాల్లో వేసింది రూ. 4.5 లక్షల కోట్లు. అంటే యేడాదికి రూ.56వేల కోట్లు ప్రజల చేతికి అందించింది. తెలంగాణలో ఉన్న మొత్తం 12,769 గ్రామపంచా యతీల వారిగా చూస్తే 9ఏళ్లలో రాష్ట్ర ప్రభుత్వం నుంచి సగటున ఒక్కో గ్రామానికి అందించిన మొత్తం రూ. 66 కోట్ల పైమాటే. అందుకే తెలంగాణ పల్లె పరిఢవిస్తున్నది. జాతీయ స్థాయిలో మెరుస్తున్నది. ●

ఎడిట్ పేజీకి..

ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail : editpage@vaartha.com

# గాజా గగనతలంలో అమెరికా డ్రోన్లు

**గాజా, నవంబరు 3:** హమాస్ అపహరించిన బందీల జాడ తెలుసుకునేందుకు అమెరికా డ్రోన్లు రంగంలోకి దిగాయి. తాజాగా గాజా గగనతలంలో అమెరికా నిఘా డ్రోన్లు చక్కర్లు కొడుతున్నాయి. బందీలను దాచిన ప్రదేశాలకు సంబంధించిన



ఇంటెలిజెన్స్‌ను సేకరిస్తున్నాయి. దాదాపు వారం క్రితం నుంచే ఇవి గాలింపు చేపట్టాయని ఇజ్రాయెల్ అధికారి ఒకరు వెల్లడించారు. పదుల సంఖ్యలో అమెరికన్లు హమాస్ వద్ద బందీలుగా ఉన్నారు. ఇజ్రాయెల్‌కు తమ దేశాన్ని రక్షించుకునే హక్కుందని జో బైడెన్ పేర్కొన్నారు. ఆయన వాషింగ్టన్‌లో చిలీ, డొమినికన్ రిపబ్లిక్ నాయకులతో మాట్లాడుతూ ఈ వ్యాఖ్యలు చేశారు. తనను తాను రక్షించుకోవడానికి ఇజ్రాయెల్ చేసే ప్రయత్నాలకు అమెరికా మద్దతు ఉంటుందని పేర్కొన్నారు. అదే సమయంలో గాజాలోని ప్రజలకు మానవతా సాయం అందిస్తామని అమెరికా పేర్కొంది. ఈ సమావేశంలో చిలీ అధ్యక్షుడు గాబ్రియెల్ బోరిక్, డొమినికన్ రిపబ్లిక్ అధ్యక్షుడు లూయిస్ ఉన్నారు. గాజాలో పౌర మరణాలు జరుగుతుండగా ఏమైనా నిబంధనలు విధించి ఇజ్రాయెల్‌కు ఆయుధాలను సరఫరా చేస్తారా? అని అమెరికా ఉపాధ్యక్షురాలు కమలా హ్యారిస్‌ను లండన్‌లో విలేకర్లు ప్రశ్నించారు. దీనికి ఆమె స్పందిస్తూ, 'మేం ఇజ్రాయెల్‌కు మద్దతు కొనసాగిస్తాం. ఒక విషయం స్పష్టం చేయదల్చుకున్నా. అక్టోబరు 7న 1400 మంది అమాయక ప్రజలను చంపేశారు. ఓ కార్యక్రమానికి హాజరైన వందల మందిని హత్య చేశారు. అందుకే మేము మద్దతు ఇవ్వడానికి ఎలాంటి నిబంధనలు విధించదల్చుకోలేదు. యుద్ధం ఎలా చేయాలనేది మేము ఇజ్రాయెల్‌కు చెప్పదల్చుకోలేదు' అని స్పష్టం చేశారు. అమెరికా మద్దతు లేకపోతే కొన్ని రోజుల్లోనే ఇజ్రాయెల్ ఓడిపోతుందని ఇరాన్ అగ్రనేత ఆయతుల్లా అలీ ఖమేనీ పేర్కొన్నారు. ఆయన ఈ మేరకు ఎక్స్‌లో మెసేజ్ చేశారు. ఇజ్రాయెల్‌ను యూదు సంస్థతో పోల్చారు. 'యూదు సంస్థ మీకు అబద్ధం చెబుతోంది. అది నిస్సహాయంగా, గందరగోళంలో ఉంది. అమెరికన్ల మద్దతు లేకపోతే కొన్ని రోజుల్లోనే కుప్పకూలిపోయేది' అని తన ట్వీట్‌లో పేర్కొన్నారు.



# 'మోడీ గ్యారంటీ' 2023 పేరుతో మేనిఫెస్టో విడుదల

**రాయ్‌పూర్, నవంబర్ 3:** ఛత్తీస్‌గఢ్ అసెంబ్లీ ఎన్నికల బిజెపి మేనిఫెస్టోను కేంద్ర హోం మంత్రి అమిత్‌షా శుక్రవారం విడుదల చేశారు. మోడీకి గ్యారంటీ 2023 పేరుతో రాయపూర్‌లో జరిగిన కార్యక్రమంలో ఈ మేనిఫెస్టోను రిలీజ్‌చేశారు. రాబోయే ఐదేళ్లలో ఛత్తీస్‌గఢ్‌ను పూర్తి అభివృద్ధి చెందిన రాష్ట్రంగా తీర్చిదిద్దుతామని ఈ సందర్భంగా అమిత్‌షా హామీ ఇచ్చారు. ఛత్తీస్‌గఢ్ మాజీ సీఎం రమణ్‌సింగ్ ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. కృషి ఉన్నతి యోజన కింద ఎకరాకు 21 క్వింటాళ్ల వంటను సేకరిస్తామని, వివాహిత మహిళలందరికీ ఏడాదికి రూ.12,000 చొప్పున ఇవ్వాలని నిర్ణయించామని అమిత్‌షా చెప్పారు. రెండేళ్లలో లక్ష ఉద్యోగాలు భర్తీ చేస్తామని హామీ ఇచ్చారు. ప్రధానమంత్రి ఆవాస్ యోజన కింద 18 లక్షల ఇళ్లు నిర్మిస్తామని, ట్యాప్‌ల ద్వారా ఇంటింటికీ స్వచ్ఛమైన నీళ్లు అందిస్తామని, కౌలు రైతులకు వార్షికంగా రూ.10,000 సాయం అందిస్తామని, కొత్తగా 500 జన్ ఔషధి కేంద్రాలు ఏర్పాటు చేస్తామని చెప్పారు. దీనికి ముందు, పండారియా అసెంబ్లీ నియోజకవర్గంలో జరిగిన ఎన్నికల ప్రచారసభలో అమిత్‌షా మాట్లాడుతూ, కాంగ్రెస్ హయాంలో ఉండేవన్నీ కుంభకోణాలేనని, బిజెపికి అధికారం ఇస్తే అవినీతికి పాల్పడే వాళ్లను జైళ్లకు పంపుతామని అన్నారు. ముఖ్యమంత్రి భూపేష్ బఘేల్ కాంగ్రెస్ ప్రీపెయిడ్ సిఎం అని విమర్శించారు. రాష్ట్ర ఖజానాను కాంగ్రెస్ పార్టీకి ఏటిఎంగా మార్చారని ఆరోపించారు. కాంగ్రెస్ హయాంలో మత మార్పిడులు పెరిగిపోతుంటాయని, రాజ్యాంగం ప్రతి మనిషికి తమకు నచ్చిన మతవిశ్వాసాలు పాటించే హక్కు ఇచ్చినప్పటికీ పేద గిరిజనుల మతమార్పిడికి రాష్ట్ర యంత్రాంగాన్ని కాంగ్రెస్ వినియోగిస్తోందని ఆరోపించారు. ఫలితంగా రాష్ట్రంలోని ప్రతి ఇంట్లో, గ్రామంలో ఘర్షణలు తలెత్తుతున్నాయని, శాంతి భద్రతల పరిస్థితి క్షీణిస్తోందని అన్నారు. కాగా 90 అసెంబ్లీ స్థానాలున్న ఛత్తీస్‌గఢ్ అసెంబ్లీకి తొలి విడతగా నవంబర్ 7న 20 నియోజకవర్గాల్లో పోలింగ్ జరగనుంది. తక్కిన 70 నియోజకవర్గాల్లో నవంబర్ 17న తుది విడత పోలింగ్ ఉంటుంది. డిసెంబర్ 3న ఫలితాలు వెలువడతాయి. ఛత్తీస్‌గఢ్‌లో జరిగిన 2018 అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ 90 సీట్లకు 68 స్థానాలు గెలుచుకుని అధికారంలోకి వచ్చింది. బిజెపి కేవలం 15 సీట్లకే పరిమితమైంది. మాజీ సిఎం అజిత్ జోగి సారథ్యంలోని జనతా కాంగ్రెస్ ఛత్తీస్‌గఢ్ (జె) 5 సీట్లు, బిఎస్పీ 2 సీట్లు గెలుచుకున్నాయి.

## ప్రమాదస్థాయిలో ఢిల్లీలో వాయు నాణ్యత



**న్యూఢిల్లీ, నవంబరు 3:** ఢిల్లీలో మరోసారి కాలుష్య తీవ్రత ప్రమాదస్థాయికి చేరింది. శుక్రవారం తెల్లవారుజామున నగరంలోని చాలా ప్రాంతాల్లో గాలి నాణ్యతే తీవ్రస్థాయి'కి చేరుకుంది. మొత్తంగా సెంట్రల్ సొల్యూషన్ బోర్డు గణాంకాల ప్రకారం వాయునాణ్యత సూచి 346గా నమోదైంది. లోధీ రోడ్, జహంగీర్‌పురి, ఆర్కేపురం, ఐజిఐ ఎయిర్‌పోర్టు టి3 వద్ద పొగమంచు తీవ్రత చాలా ఎక్కువగా ఉంది. ఈ ప్రాంతాల్లో వరుసగా 438, 491, 486, 463గా వాయు నాణ్యత నమోదైంది. లోధి రోడ్డు ఢిల్లీ మున్సిపల్ కార్పొరేషన్ నీటిని చల్లుతోంది. ఉత్తరప్రదేశ్‌లోని నోయిడాలోని సెక్టార్ 62, సెక్టార్ 1, సెక్టార్ 116 వద్ద గాలి నాణ్యత పరిస్థితి తీవ్రంగా ఉన్నట్లు అధికారులు వెల్లడించారు. అనవసరమైన నిర్మాణ పనులకు తక్షణమే నిలిపివేయాలని అధికారులు ఆదేశాలు జారీచేశారు. 'శ్వాసకోశ సమస్యలతో ఇబ్బందిపడే వారి సంఖ్య గణనీయంగా పెరిగింది. చాలా మంది దగ్గు, జలుబు, కళ్ల నుంచి నీరు కారడం, కళ్లు మండడం వంటి సమస్యలతో బాధపడుతున్నారు' అని నిఃల్ మోడీ అనే వైద్యుడు వెల్లడించారు. ఈ పరిస్థితుల నేపథ్యంలో రాజధానిలో ఐదు రోజుల పాటు నిర్మాణ పనులు చేపట్టకూడదని ఢిల్లీ పర్యావరణ మంత్రి గోపాల్ రాయ్ ఆదేశాలు జారీచేశారు. వాహనాల నుంచి వచ్చే వాయు కాలుష్యాన్ని తగ్గించేందుకు నగరంలో రెడ్ సిగ్నల్ పడగానే వాహన ఇంజిన్ ఆపేసే కార్యక్రమాన్ని చేపట్టారు. దీంతో పాటు 1,000 సిఎన్‌జి ప్రైవేట్ బస్సులను ప్రవేశపెట్టేందుకు యత్నాలు చేస్తున్నారు.

# హైకమాండ్ అడిగితే సిఎం పదవి చేపట్టేందుకు సిద్ధం: ప్రియాంక్ ఖర్గే

**బెంగళూరు,నవంబర్3 :** కర్ణాటక ఐటీ శాఖ మంత్రి ప్రియాంక్ ఖర్గే సీఎం పదవిపై కీలక వ్యాఖ్యలు చేశారు. మరోవైపు కాంగ్రెస్ ప్రభుత్వాన్ని కూల్చేందుకు భాజాపా ప్రయత్నాలు చేస్తోందని ఆరోపించారు. కర్ణాటక ముఖ్య మంత్రి మార్పు అంశం మరోసారి చర్చనీయాంశంగా మారింది. సీఎం సిద్ధరామయ్య , డిప్యూటీ సీఎం డీకే శివకుమార్‌లు దీనిపై స్పష్టత ఇచ్చినప్పటికీ, మంత్రు లు, ఎమ్మెల్యేలు సీఎం కుర్చీపై తమ మనసులోని కోరికను వెలిబుచ్చుతూనే ఉన్నారు. తాజాగా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మల్లిఖార్జున ఖర్గే కుమారుడు, కర్ణాటక ఐటీశాఖ మంత్రి ప్రియాంక్ ఖర్గే సైతం సీఎం పీఠంపై కీలక వ్యాఖ్యలు చేశారు. అధిష్ఠానం ఆదేశిస్తే ముఖ్య మంత్రి పదవి చేపట్టేందుకు తాను సిద్ధమేనని



అన్నారు. శుక్రవారం విలేకరులు అడిగిన ప్రశ్నకు సమాధానంగా ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. 'ముఖ్య మంత్రి పదవి చేపట్టాలని హైకమాండ్ నన్ను అడిగితే.. నేను సరే అంటాన్ను అని అన్నారు. దీంతో ప్రియాంక్ ఖర్గే వ్యాఖ్యలు కర్ణాటకలో రాజకీయాల్లో మరోసారి చర్చనీయాంశంగా మారాయి. మరోవైపు కాంగ్రెస్ ప్రభుత్వాన్ని కూల్చేందుకు రాష్ట్ర భాజపా నాయకులకు కేంద్ర హోం మంత్రి అమిత్‌షా రూ. వెయ్యికోట్లు పంపారని ప్రియాంక్ ఖర్గే ఆరోపించారు. అంతకుముందు కాంగ్రెస్ ఎమ్మెల్యేలు పార్టీ మారితే రూ. 50కోట్లు నగదు, మంత్రి పదవి ఇస్తామని కొందరు భాజపా నాయకులు ఆశ చూపారని కాంగ్రెస్ ఎమ్మెల్యే రవికుమార్ గనిగ ఆరోపించారు. రాజకీయ వర్గాల్లో సంచలనంగా మారింది. గురువారం సీఎం మార్పు అంశంపై సిద్ధరామయ్య మాట్లాడుతూ.. రాష్ట్రంలో అధికార మార్పు ప్రసక్తే లేదని ఐదేళ్లపాటు తానే ఈ పదవి కొనసాగుతానని తేల్చిచెప్పారు. ఓసారి ఆపరేషన్ కుమలం విజయం సాధించడంతో మరోసారి అలాగే చేయచ్చని ప్రయత్నిస్తున్నారు. కానీ ఈసారి శివకుమరాన సైతం భాజాపాపై విమర్శలు చేశారు.



# కేసుల వరుస వాయిదాలపై సిజెఐ అసహనం

**న్యూఢిల్లీ, నవంబరు 3:** న్యాయస్థానాల్లో కేసులు పదేపదే వాయిదా పడడంపై సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ డివై చంద్రచూడ్ ఒకింత అసహనం వ్యక్తం చేశారు. సెప్టెంబర్, అక్టోబర్ నెలల్లో 3,668 కేసుల్లో వాయిదాలు కోరినట్లు వెల్లడించారు. ఈ వివరాలు వెల్లడిస్తూ ఆయన బాలీవుడ్ సినిమా దామినిలోని తారిక్ పే తరిక్' (వాయిదా మీద వాయిదా) అనే డైలాగ్‌ను ప్రస్తావించారు. 'ఈ ఒక్కరోజే 178 కేసులు వాయిదా వేయాలని డిమాండ్లు వచ్చాయి. ఈ న్యాయస్థానాలు వాయిదాల మీత వాయిదాలు వేసే వాటిగా ఉండాలని మేం కోరుకోవడం లేదు. దానివల్ల కేసుల్ని త్వరతగతిన పరిష్కరించాలనే ఉద్దేశం నెరవేరదు' అని సిజెఐ అభిప్రాయం వ్యక్తం చేశారు. బాలీవుడ్ చిత్రం 'దామిని'లో సన్నీదేఓల్ న్యాయవాదిగా నటించారు. ఆయన అత్యాచార బాదితురాలి తరపున కేసు వాదిస్తారు. నిందితుడి తరపు న్యాయవాది అతడిని కేసు నుంచే తప్పించే ఉద్దేశంతో వాయిదాలు కోరతాడు. ఈ క్రమంలోనే సన్నీ తారిక్ పే తరిక్ డైలాగ్ ఉపయోగిస్తారు. న్యాయస్థానాల్లో ఖాళీలు, వాటి మూలంగా పెరుగుతున్న పని భారం కేసుల్లో తీర్పులు ఆలస్యం అయ్యేందుకు కారణమవుతున్నాయనే వాదనా ఉంది. సుప్రీంకోర్టుతో సహా దిగువ న్యాయస్థానాల్లో పలు పోస్టులు ఖాళీగా ఉన్నాయి. మణిపూర్, మేఘాలయ, సిక్కిం, త్రిపుర హైకోర్టులు మాత్ర మే పూర్తి సిబ్బందితో సేవలు అందిస్తున్నాయి. ఇక పెండింగ్ కేసుల విషయంలో డిసెంబరు 31, 2022 వరకు అందుబాటులో ఉన్న సమాచారాన్ని ఈ యేడాది ఫిబ్రవరిలో కేంద్ర న్యాయశ్ పార్లమెంట్‌కు వెల్లడించింది. జిల్లా, దిగువ స్థాయి కోర్టుల్లో 4.32 కోట్లకుపైగా కేసులు పెండింగ్‌లో ఉన్నాయని పేర్కొంది. సుప్రీంకోర్టులో 69వేలకుపైగా, హైకోర్టుల్లో 59 లక్షల కేసులు పెండింగ్‌లో ఉన్నాయని తెలిపింది. గణాంకాలపై అప్పటి న్యాయశాఖ మంత్రి కిరణ్ రిజిజు మాట్లాడుతూ, ఇది న్యాయమూర్తి తప్పుకాదని, వ్యవస్థలో లోపం అని అన్నారు. ఆ లోపాన్ని సరిదిద్దే దిశగా ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందన్నారు.

# పాము విషంతో రేవ్ పార్టీ బిగ్‌బాస్ ఒటిటి విజేతపై కేసు!

**నోయిడా, నవంబరు 3:** నోయిడాలోని సెక్టార్ 49లో జరుగుతున్న ఓ రేవ్‌పార్టీపై పోలీసులు గురువారం రాత్రి దాడి చేశారు. ఈ సందర్భంగా ఐదురుగు వ్యక్తులపై కేసులు నమోదు చేశారు. బిగ్‌బాస్ ఒటిటి హిందీ) సీజన్-2 విజేత, ప్రముఖ సోషల్ మీడియా ఇన్‌ఫ్లుయెన్సర్ ఎల్విష్ యాదవ్ పేరును కూడా ఎఫ్ఐఆర్‌లో చేర్చారు. ఈ విషయాన్ని పోలీసులు వెల్లడించారు. కొన్ని పాములను స్వాధీనం చేసుకోగా వాటిల్లో ఐదు త్రాచులు, ఒక కొండ చిలువ, రెండు తలల పాము, ర్యాట్ స్నేక్ ఉన్నాయి.



వీటితో పాటు పార్టీలో 20 ఎంఎల్ పాము విషాన్ని కూడా గుర్తించి సీజ్ చేశారు. ఎల్విష్ ఒక పామును చేత్తో పట్టుకొని ఆడుతున్న విడియో బయటకు రావడంతో అతడిపై కేసు పెట్టినట్లు పోలీసులు చెప్పారు. ఈ దాడి సందర్భంగా అరెస్టు చేసిన వారిని ప్రశ్నించగా, ఎల్విష్ పేరు బయటకు వచ్చింది. ఎల్విష్ నిర్వహించే పార్టీలకు తరచూ పాములను సరఫరా చేస్తుంటామని వారు వెల్లడించారు. ఇందుకోసం భారీ మొత్తంలో డబ్బు తీసుకుంటామని అంగీకరించారు. ఈ దాడుల్లో మాదకద్రవ్యాల నిరోధక శాఖ, అటవీ శాఖ, నోయిడా పోలీసులు పాల్గొన్నారు. కేసు నమోదు చేసిన విషయం బయటకు రాగానే ఎల్విష్ పరారయ్యాడు. అతడి కోసం పోలీసులు గాలింపు చేపట్టారు. మరోవైపు ఈ కేసుపై ఢిల్లీ మహిళా కమిషన్ చైర్మన్ స్వాతీ మాలీవాల్ స్పం దించారు. ఎల్విష్‌తో కలిసి హర్యానా ముఖ్య మంత్రి మనోహర్ లాల్ ఖట్టర్ దిగిన ఫోటోలను సామాజిక మాధ్యమాల్లో షేర్‌చేశారు. 'ఎల్విష్‌పై ఎఫ్ఐఆర్ నమోదైందని తెలిసింది. అతడు రేవ్ పార్టీలు నిర్వహిస్తుంటాడని, పాము విషం మత్తు వాటిల్లో వాడతారని పోలీసులు ఆరో పించారు. ఇలాంటి వ్యక్తిని సిఎం వేదికపై ప్రమోట్ చేశారు. మరోవైపు ఆయన ప్రభుత్వం సాక్షిమాలిక్, బజరంగ్ పునియా వంటి ప్రతిభా వంతులను కర్రలతో కొడుతుంది.ఇతడు విడియోల్లో మహిళలను దూషిస్తుంటాడు' అని ఆరోపణలు చేశారు.



## విమానాశ్రయంలో ఎన్నారై అరెస్టు భార్యను కడతేర్చి విదేశాలకు పారిపోయే యత్నం

**చండీగఢ్, నవంబరు 3:** ఓ ఎన్నారై తన భార్యను చంపేసి విదేశాలకు పారిపోయేందుకు యత్నించాడు. అయితే విమానాశ్రయంలో గుర్తించిన పోలీసులు నిందితుడిని అరెస్టు చేశారు. పంజాబ్‌లోని కపుర్తలా జిల్లాలో ఈ సంఘటన జరిగింది. సంధు చాతా గ్రామానికి చెందిన ఎన్నారై సుఖ్‌దేవ్‌సింగ్‌కు 2007లో హర్‌ప్రీత్ హర్‌ప్రీత్‌కౌర్‌తో వివాహం జరిగింది. ఇటలీలో నివసిస్తున్న భర్త వద్దకు కొన్ని నెలల కిందట భార్య వెళ్లింది. అయితే ఆ దంపతుల మధ్య ఉన్న విభేదాల నేపథ్యంలో ఆమె పంజాబ్‌కు తిరిగి వచ్చింది. కాగా, గత నెల 30న సుఖ్‌దేవ్‌సింగ్ ఇటలీ నుంచి పంజాబ్ చేరుకున్నాడు. ఆ మరునాడు గ్రామంలోని తన ఇంట్లో భార్య హర్‌ప్రీత్ కౌర్‌ను హత్య చేశాడు. ఆమె తలను నేలకేసి బాది చంపి పారిపోయాడు.ఈ విషయం తెలుసుకున్న పోలీసులు నిందితుడు సుఖ్‌దేవ్‌సింగ్ కోసం వెతికారు. ఇటలీ వెళ్లేందుకు నిందితుడు ఢిల్లీ విమానాశ్రయానికి చేరుకున్నట్లు పోలీసులు తెలుసుకున్నారు. ఈ నేపథ్యంలో అక్కడకు వెళ్లి నిందితుడిని అరెస్టు చేశారు.

## ఛత్తీస్‌గఢ్‌లో డ్రైవర్ వద్ద రూ.5కోట్ల నగదు స్వాధీనం

**రాయ్‌పుర్,నవంబర్3 :** అసెంబ్లీ ఎన్నికలు జరుగుతోన్న తరుణంలో మహదేవ్ యాప్ ప్రమోటర్లు ఛత్తీస్‌గఢ్‌కు భారీస్థాయిలో గనదు సరఫరా చేసేందుకు ప్రయత్నిస్తున్నట్లు సమాచారం.అసెంబ్లీ ఎన్నికల వేళ ఛత్తీస్‌గడ్‌లో కీలకపరిణామం చోటుచేసుకుంది. భిలాయ్‌లోని ఓ డ్రైవర్ ఇంట్లో ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్ట రేట్(ఇడి)సోదాలు జరిపింది.ఈ క్రమంలో భారీగా నోట్ల కట్టలను ఈడీ గుర్తించింది. ఆ నగదు మొత్తంగా రూ.5కోట్లుగా పేర్కొంది రాయ్‌పుర్‌లోని ఓ హోటల్‌లోని తడి కారులో రూ.3.12కోట్లు కలిపి మొత్తంగా రూ.5కోట్లు సీజ్ చేసినట్లు



తెలిపింది. ఛత్తీస్‌గఢ్‌లో వీఇని సరఫరా చేసేందుకు దుబాయ్ నుంచి వచ్చిన ఇతన్ని అదుపులోకి తీసుకున్నట్లు వెల్లడించింది.ఈ నగదు మహదేవ్ బెట్టింగ్ యాప్ ప్రమోటర్లు పంపించినట్లు అధికారులు అనుమానిస్తున్నారు. యూఏఈ నుంచి వచ్చిన ఆసీం దాస్ అలియాస్ బపాపను ఈడీ అధికారులు రాయ్‌పుర్ల్వని ఓ హోటల్‌లో అదుపులోకి తీసుకున్నారు. ఇతన్ని మహదేవ్ బెట్టింగ్ యాప్ ప్రమోటర్లు పంపించినట్లు భావిస్తున్నారు. ఇతడి వాహనంలో రూ.3.12 కోట్లను సీజ్‌చేశారు. అదే సమయంలో భిలాయ్‌లోని రహస్యప్రదేశంలో దాడి చేశారు. అతడి ఇంటికి తాళం ఉండటంతోవాటిని పగలగొట్టిన అధికారులు లొనికి ప్రవేశించారు. అనంతరం పరిశీలించగా బెడ్,బాత్‌రూమ్‌లలో భారీసంఖ్యలో నోట్ల కట్టలు గుర్తించారు. వాటి విలువ రూ.1.8కోట్లుగా ఉన్నట్లు తేల్చారు. మొత్తంగా ఈ రూ.5కోట్లు మహదేవ్ ఆన్‌లైన్ బెట్టింగ్ యాప్ కార్యకలాపాలకు చెందినదిగా అంచనాకు వచ్చారు. భిలాయ్‌కు చెందిన ఓ కౌన్సిలర్ వద్ద గతంలో ఇతడు డ్రైవర్‌గా పనిచేసినట్లు సమాచారం. అసెంబ్లీ ఎన్నికలు జరుగుతోన్న తరుణంలో మహదేవ్ యాప్ ప్రమోటర్లు ఛత్తీస్‌గఢ్‌కు భారీస్థాయిలో నగదు సరఫరాకు ప్రయత్నం చేస్తున్నారనే విశ్వసనీయ సమాచారం ఈడీకి అందింది. దీంతో రంగంలోకి దిగిన అధికారులు పలు బినామీ అకౌంట్లను గుర్తించినట్లు సమాచారం. వాటిలోని నగదు కలిపితే ఈ మొత్తం రూ. 10కోట్ల వరకు ఉండనున్నట్లు అంచనా. ఇందులో కొందరు ప్రభుత్వ అధికారుల ఖాతాలు కూడా ఉండటం గమనార్హం. మహదేవ్ బెట్టింగ్ యాప్ ప్రమోటర్లుగా ఉన్నసౌరభ్ చంద్రశేఖర్, రవి ఉప్పల్‌లు ఛత్తీస్‌గఢ్‌కు చెందినవారే. ప్రస్తుతం వారు యూఏఈ కేంద్రంగా ఈ కార్యకలాపాలు సాగిస్తున్నట్లు అనుమానిస్తున్నారు.

## పోలీసులే టార్గెట్.. పాకిస్థాన్‌లో భారీ బాంబు దాడి!

**ఇస్లామాబాద్, నవంబరు 3:** పాకిస్థాన్‌లో మళ్లీ ఉగ్రవాదులు రెచ్చిపోయారు. పోలీసులే లక్ష్యంగా డేరా ఇస్మాయిల్ ఖాన్‌లో భారీ బాంబుదాడి జరిగింది. ఈ మేరకు పాక్‌కు చెందిన డాన్ పత్రిక



పేర్కొంది. ఈ ఘటనలో ఐదుగురు మరణించగా.. మరో 20 మంది తీవ్రంగా గాయపడ్డారు. తక్షణమే భద్రతా బలగాలు అక్కడకు చేరుకొని సహాయక చర్యలు చేపడుతున్నాయి. పోలీసు గస్తీ బృందాన్ని లక్ష్యంగా చేసుకొని బాంబు పేల్చినట్లు మహమ్మద్ అద్నాన్ అనే అధికారి పేర్కొన్నారు. పేలుడుకు సంబంధించిన అదనపు సమాచారం వెల్లడించలేదు. గత యేడాది పోలీసులను లక్ష్యంగా చేసుకుని పెషావర్‌లో జరిగిన దాడిలో 63 మంది చనిపోయిన విషయం విదితమే. గత కొన్ని నెలలుగా పాకిస్థాన్‌లో భారీగా బాంబుదాడులు జరుగుతున్నాయి. ముఖ్యంగా కేపీ ప్రావిన్స్, బలోచిస్థాన్‌లలో అత్యధికంగా ఉగ్రదాడులు చోటుచేసుకున్నాయి. ప్రభుత్వంతో కాల్పుల విరమణ ఒప్పందం నుంచి పాక్ తాలిబన్ సంస్థ వైదొలిగిన నాటి నుంచి ఇవి ఎక్కువయ్యాయి. జూలైలో బలోచిస్థాన్‌లో జరిగిన ఉగ్రదాడుల్లో 12 మంది సైనికులు మృతి చెందారు. గత నెలే పాకిస్థాన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ కాన్ఫ్లిక్ట్ అండ్ సెక్యూరిటీ స్టడీస్' వెల్లడించిన గణాంకాల ప్రకారం ఈ యేడాది ఆగస్టులో అత్యధికంగా 99 మంది ఉగ్రదాడు జరిగాయి. గత తొమ్మిదేళ్లలో ఎప్పుడూ ఈ స్థాయిలో దాడులు జరగలేదని వెల్లడించింది.

# జల్ జీవన్ మిషన్ స్కామ్

## రాజస్థాన్‌లో 25 ప్రాంతాల్లో ఇడి దాడులు

**జైపూర్, నవంబరు 3:** రాజస్థాన్‌లో సంచలనం సృష్టించిన జల్ జీవన్ మిషన్ కుంభకోణంలో ఆరోపణలు ఎదుర్కొంటున్న వారిపై ఇడి దాడులు కొనసాగుతున్నాయి. శుక్రవారం ఏకకాలంలో రాష్ట్రంలోని 25 ప్రాంతాల్లో ఇడి దాడులు నిర్వహించింది. జైపూర్‌లోని పబ్లిక్ హెల్త్ ఇంజినీరింగ్ విభాగానికి చెందిన ఐఎఎస్ అధికారి సుబోధ్ కూడా ఇందులో ఉన్నారు. మనీలాండరింగ్ నిరోధక చట్టం నిబంధనల ప్రకారం సంబంధిత వ్యక్తులను దర్యాప్తు చేస్తున్నామని అధికారులు చెప్పారు. సెప్టెంబర్‌లో కూడా ఈ కేసులో ఇండి ఇన్వెస్టిగేషన్ చేసింది. శ్రీ శ్యామ్ ట్యూబ్‌వెల్ కంపెనీ యజమాని పదమ్‌చంద్ జైన్, శ్రీ గణపతి ట్యూబ్‌వెల్ కంపెనీ యజమాని మహేశ్ మిట్టల్‌తో పాటు మరికొందరు ప్రభుత్వ ఉద్యోగులకు లంచాలు ఇవ్వడంలో పాలుపంచుకున్నారని రాజస్థాన్ అవినీతి నిరోధక శాఖ (ఎసిబి) ఎఫ్ఐఆర్ నమోదు చేసింది. జల్ జీవన్ మిషన్‌లో భాగంగా టెండర్ల నుంచి బిల్లుల వరకు వివిధ స్థాయిల్లో అక్రమాలు జరిగాయని ఎసిబికి సమాచారం అందింది. దీంతో రంగంలోకి దిగిన ఆ శాఖ ఒక్కొక్కరిగా దర్యాప్తు ప్రారంభించిన కేంద్ర ప్రభుత్వం చాలా రాష్ట్రాల్లో జల్ జీవన్ మిషన్ పథకాన్ని ప్రారంభించింది. కేంద్రప్రభుత్వం చాలా రాష్ట్రాల్లో జల్ జీవన్ మిషన్ పథకాన్ని ప్రారంభించింది. దీని ముఖ్య ఉద్దేశం మారుమూల ప్రాంతాలకు కూడా స్వచ్ఛమైన తాగునీటిని ఇంటింటికీ అందించడం. ఈ పథకం అమల్లో రాజస్థాన్‌లో అక్రమాలు జరిగాయని ఆరోపణలు వచ్చాయి. త్వరలో రాష్ట్రంలో అసెంబ్లీ ఎన్నికలు జరగనున్న వేళ ఇడి దాడులు రాజకీయ వేడిని రాజేశాయి. అధికార విపక్ష సభ్యుల మధ్య మాటల మంటలు తారాస్థాయికి చేరాయి. ప్రతిపక్షాలను లక్ష్యంగా చేసుకునేందుకు బిజెపి ఆదేశాల మేరకు కేంద్ర సంస్థలు వ్యవహరిస్తున్నాయని ముఖ్యమంత్రి అశోక్ గెహ్లాట్ ఆరోపించారు. ఈ ఆరోపణల్ని



## జ్ఞానవాపి మసీదులో ఎఎస్ఐ సర్వే పూర్తి

**లక్నో,నవంబర్3 :** జ్ఞానవాపి మసీదులో భారత పురావస్తు సర్వే (ఏఎస్ఐ ) చేపట్టిన సర్వే పూర్తయింది. అయితే నివేదిక సమర్పించేందుకు ఏఎస్ఐ గడువుకోరడంతో నవంబర్ 17వ తేదీ దాకా వారణాసి కోర్టు సమయం ఇచ్చింది. జ్ఞాన వాసి మసీదు ప్రాంగణంలో శాస్త్రీయ సర్వేపూర్తి చేసి, నివేదిక ఇవ్వడానికి భారత పురావస్తు సర్వే (ఏఎస్ఐ)కు వారణాసి కోర్టు మరింత గడువిచ్చింది. ఈ నెల 17 వరకు సమయమిస్తూ జిల్లాన్యాయమూర్తికే విశ్వేష్ గురువారం ఉత్తర్వేలు జారీ చేశారు. సర్వేకు ఉపయోగించిన పరికరాలు వివరాలతో పాటు సర్వేనివేదిక పూర్తిస్థాయిలో సిద్ధం చేసేందేకు టైం కోరిందని , అందుకు కోర్టు అంగీకరించిందని ప్రభుత్వ న్యాయవాది అమిత్ శ్రీవాస్తవ మీడియాకు వెల్లడించారు. ఇదిలా ఉంటే.. అక్టోబర్ 5వ తేదీన జ్ఞానవాసి సర్వే కోసం నాలుగు వారాల గడువు ఇచ్చిన వారణాసి కోర్టు.. తర్వాత గడువు ఉండబోదని స్పష్టం చేసింది.

# అమెరికాలోకి అక్రమంగా ప్రవేశం, యేడాదిలో 97వేల మంది భారతీయుల అరెస్టు

**వాషింగ్టన్,నవంబర్3 :** గతేడాదితో పోలిస్తే.. ఈ ఏడాది అమెరికాలోకి అక్రమంగా పవశించేందకు ప్రయతిననంచిన భారతీయుల సంఖ్య ఐదు రెట్లు పెరిగిందని యూఎస్ కస్టమ్స్ అండ్ బోర్డర్ ప్రొటెక్షన్ అధికారులు తెలిపారు. గత ఏడాది కాలంలో అమెరికాలోకి అక్రమంగా ప్రవేశించేందుకు ప్రయత్నించిన 97వేల మంది భారతీయులను అరెస్టు చేసినట్లు యూఎస్ కస్టమ్స్ అండ్ బోర్డన్ ప్రొటెక్షన్ (యుసిబిపి) అధికారులు తెలిపారు. అంతకు ముందు ఏడాదితో పోలిస్తే ఈ సంఖ్య ఐదు రెట్లు పెరిగిందని వెల్లడించింది. తాజా అక్రమ వలసలకు సంబంధించి యూసీబీపీ డేటా విడుదల చేసింది. ఈ గణాంకాల ప్రకారం 2019-20లో 19,883 మంది. 2020 -2021లో 30,662 మంది 2021-2022 మధ్య 63,927 మంది అరెస్టు కాగా, 2022 అక్టోబరు నుంచి 2023 సెప్టెంబరు వరకు 96,917 మంది భారతీయులు అరెస్టయినట్లు యూసీబీపీ తెలిపింది. వీరిలో 30,010 మంది కెనడా సరిహద్దుల్లో 41,770 మంది మెక్సికో బోర్డర్‌లో అరెస్టు చేసినట్లు తెలిపింది. అరెస్టయిన వారిని నాలుగు కేటగిరీలుగా విభజించినట్లు తెలిపింది. మైనర్లతో కలసి వచ్చేవారు, కుటుంబంగా వచ్చేవారు, ఒంటరిగా వచ్చే పెద్దలు, ఒంటరిగా వచ్చే పిల్లలు,2022-23లో 84వేల మంది భారతీయులు అమెరికాలో అక్రమంగా ప్రవేశించగా 730 మంది పిల్లలు ఒంటరిగా వచ్చారని తెలిపింది. వీరంతా ఫ్రాన్స్ నుంచి మెక్సికోకు చేరుకుని అక్కడి నుంచి బస్సులను అద్దెకు తీసుకుని అమెరికా సరిహద్దులకు చేరుకుంటున్నట్లు గుర్తించామని అమెరికా సెనేటర్ జేమ్స్‌లాంక్ ఫోర్డ్ తెలిపారు.. అక్రమంగా ప్రవేశించేందుకు ప్రయత్నించే వారంతా స్వదేశంలో తమకు రక్షణ లేదని చెబుతున్నారని



లాంక్‌ఫోర్డ్ వెల్లడించారు. దీంతో అంతర్జాతీయ నిబంధనలులోబడి వారికి ఆశ్రయం కల్పించాల్సి వస్తోందన్నారు. ఏటా అమెరికా లోకి 20లక్షల మంది అక్రమంగా ప్రవేశిస్తున్నారు. అమెరికాలో వీసా సమస్యలు కూడా అక్రమ వలసలు పెరగడానికి కారణం కావచ్చని అంతర్జాతీయ వ్యవహారాల నిపుణులు అభిప్రాయపడుతున్నారు.

## పునరావాస కేంద్రంలో అగ్ని ప్రమాదం - 27 మంది మృతి

**టెహ్రాన్,నవంబర్3:** ఇరాన్‌లో ఘోర అగ్ని ప్రమాదం చోటు చేసుకుంది. ఉత్తర ఇరాన్‌లో ఉన్న ఓ పునరావాస కేంద్రంలో మంటలు చెలరేగాయి. ఈ ఘటనలో 27 మంది మృతి చెందగా, మరో 17మంది తీవ్రంగా గాయపడ్డారు. స్థానిక అధికారులు తెలిపిన వివరాల ప్రకారం .. ఇరాన్ రాజధాని టెహ్రాన్‌కు 200 కి.మీ దూరంలో ఉన్న గిలాన్ ప్రావిన్స్‌లోని లాంగార్డ్ అనే ప్రాంతంలో మాదక ద్రవ్యాలు తీసుకునే వారికి చికిత్స అందించే పునరావ కేంనరదంలో శుక్రవారం ఉదయం అగ్నిప్రమాదం చోటు చేసుకుంది. పెద్ద ఎత్తున మంటలు ఎగసి పడటంతో ఆ ప్రాంతమంతా దట్టమైన పొగ వ్యాపించింది. ప్రమాద గురించి సమాచారం అందుకున్న అగ్నిమాపక సిబ్బంది వెంటనే అక్కడకు చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. ప్రస్తుతం మంటలు అదుపులోకి వచ్చాయని, ప్రమాదంలో గాయపడిన వారిని స్థానిక ఆసుపనరతికి తరలించి చికిత్స ఇస్తున్నట్లు అధికారులు తెలిపారు.

కోనసీమ తిరుమల వాడపల్లి వెంకన్న ఆలయంలో రెండో రోజు

# ఘనంగా బ్రహ్మోత్సవాలు

## - ఆలయ ఈవో ముదునూరి సత్యనారాయణ రాజు

**ఆత్రేయపురం, నవంబర్ 3( ప్రభాత వార్త )**



కోనసీమ తిరుమల గా ప్రసిద్ధిగాంచిన వాడపల్లి శ్రీ వెంకటేశ్వర స్వామి వారి ఆలయంలో శుక్రవారం రెండో రోజు స్వామివారి బ్రహ్మోత్సవాలు అత్యంత వైభవంగా కన్నుల పండుగగా నిర్వహించారు. ఉత్సవాలలో రెండో రోజు స్వామివారికి విశ్వక్షన పూజ, ప్రధాన హెూమములు, గోదావరి నది జల సంగ్రహణ మహా సన్నపనము, లక్ష కుంకుమార్చన ఆగమ శాస్త్రానుసారం, తిరుపతి సాంప్రదాయాన్ని సైతం పాటిస్తూ నిర్వహించినట్లు ఆలయ ఈవో ముదునూరి సత్యనారాయణ రాజు తెలిపారు. సాయంత్రం ప్రధాన హెూమము లు, మహాలక్ష్మి హెూమము, దిగ్ దేవత బలిహరణ, పెద్ద సంఖ్యలో భక్తులకు తీర్థ ప్రసాద వితరణ చేశారు. రాత్రి మేళ తాళాలు నడుమ, మంగళ వాయిద్యములుతో స్వామివారి దేవేరులకు సరస్వతీ అలంకరణతో హంస వాహన సేవ అత్యంత కోలాహలంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ చైర్మన్ రుద్రరాజు రమేష్ రాజు, స్థానిక సర్పంచ్ పోతిరాజు బాబురావు దంపతులు, ఎంపీటీసీ సభ్యులు ఏపుగంటి వీర రాఘవులు, పర్యవేక్షకులు రాపాక శ్రీనివాస్, శ్రీదేవి, ఆలయ కమిటీ సభ్యులు పి సురేష్ రాజు, రెడ్డి చంటి రవిదేవి, మెర్ల వెంకటేశ్వరరావు, మన్యం సూర్యకుమారి భాను, రొట్టె రాజేశ్వరి రాజబాబు, కే శారదాంబ శ్రీనివాస్, ఏపుగంటి కనకారావు, శనగన సత్యనారాయణ, వాడపల్లి వెంకట సత్య సాయి, ఆలయ సిబ్బంది నారాయణ, రామానుజన్ ఆలయ అర్చకులు ఉత్సవాల నిర్వహణకు భక్తుల సౌకర్యాల కల్పనకు వసతులు కల్పనకు ప్రసాదాల వితరణకు సహాయ సహకారాలు అందించారు. కాగా ఆత్రేయపురం ఎస్సై బి వై కిరణ్ ఆధ్వర్యంలో పోలీస్ సిబ్బంది వాడపల్లిలో ట్రాఫిక్ ను నియంత్రించి, ఆలయం ఆవరణలో శాంతిభద్రతల అదుపునకు కృషి చేశారు.



# సార్వత్రిక ఎన్నికలు సజావుగా నిర్వహించేందుకు సన్నాహాలు

## జిల్లా కలెక్టర్ డాక్టర్ మాధవీలత

**ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లా బ్యూరో నవంబర్ 3 (ప్రభాతవార్త):**

సార్వత్రిక ఎన్నికలు 2024 నేపథ్యంలో ఎన్నికలను సజావుగా నిర్వహించడానికి సంబంధించి అన్ని చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ డా. కే. మాధవీలత తెలియ చేశారు. శుక్రవారం ఉదయం రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి ముఖేష్ కుమార్ మీనా కలెక్టర్, ఎస్పీ లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. స్థానిక కలెక్టరేట్ విసి హాల్ నుంచి కలెక్టర్ మాధవీలత, ఎస్పీ పి. జగదీష్, మునిసిపల్ కమిషనర్ కె. దినేష్ కుమార్, డిఆర్వో జి. నరసింహులు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ కె. మాధవీలత మాట్లాడుతూ, కొత్త జిల్లా ఏర్పాటు చేసిన తరువాత జరగనున్న 2024 సార్వత్రిక ఎన్నికలకు సంబంధించి పూర్వపు తూర్పు, పశ్చిమ గోదావరి జిల్లా ల నుంచి నియోజక వర్గాల వారీగా సమగ్ర నివేదికను సేకరించడం జరిగిందని పేర్కొన్నారు. అందుకు అనుగుణంగా పోలింగ్ కేంద్రాల సమగ్ర సమాచారం మేరకు అవసరమైన మానవ వనరుల తో పాటు పోలీసు భద్రత తదితర అంశాలపై నివేదిక రూపొందించడం జరుగుతోందని అన్నారు. రెవెన్యూ , పోలీసు అధికారులతో కూడి నియోజక వర్గాల వారీగా సమన్వయం చేసుకోవడం జరుగుతుంది అని తెలిపారు. నూతన తూర్పు గోదావరి జిల్లా పరిధిలోని ఏడు అసెంబ్లీ నియోజక వర్గాల పరిధిలోని 1569 పోలింగ్ కేంద్రాల ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు. ఎస్ ఎస్ ఆర్ 2024 ఓటరు జాబితా కోసం జిల్లా వ్యాప్తంగా ఉన్న 1569 పోలింగ్ కేంద్రాల వద్ద ఓటరు జాబితా అందుబాటులో ఉంచడం జరిగిందన్నారు. నవంబర్ 4 , 5 శని ఆదివారాల్లో ప్రత్యేక శిబిరాలను ఏర్పాటు చేసి ప్రజలను ఫారం 6 , తొలగింపు లకు చెంది ఫారం 7, మార్పులు, చేర్పులకు చెంది ఫారం 8 లను స్వీకరించడం కోసం అన్నీ ఏర్పాట్లు పూర్తి చేశామన్నారు. వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా ఎస్పీ పి.జగదీష్, నగర పాలక సంస్థ కమిషనర్ కే దినేష్ కుమార్, డిఆర్వో జీ.నరసింహులు, కొవ్వూరు ఆర్డీవో ఎస్.మల్లిబాబు సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.




# చంద్రబాబుకు వస్తున్న ప్రజాదరణ చూసి జగన్ వెన్నులో వణుకు: కొండబాబు

**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త**



వైసిపి ప్రభుత్వ అరాచక పాలనపై ప్రశ్నించి పోరాటం చేస్తున్న చంద్రబాబుకు ప్రజల నుంచి వస్తున్న ప్రజా ఆదరణ చూసి జగన్ రెడ్డి వెన్నులో వణుకు పుడుతుందని కాకినాడ సిటీ మాజీ శాసన సభ్యులు వనమాడి కొండ బాబు పేర్కొన్నారు. తెలుగు దేశం పార్టీ రాష్ట్రవ్యాప్తంగా నిర్వహిస్తున్న బాబు షూరిటీ భవిష్యత్తు గ్యారెంటీ కార్యక్రమంలో భాగంగా శుక్రవారం కొండబాబు 37 వ డివిజన్ నందు పర్యటించి తెలుగుదేశం పార్టీ అందించే సంక్షేమ పథకాల కరపత్రాలను స్థానిక ప్రజలకు పంపిణీ చేశారు. ఈ సమావేశంలో కొండబాబు మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వ పాలనలో రాష్ట్రంలో ఆటవిక, అరాచక నియంత పాలన కొనసాగుతుందని, చంద్రబాబు గారిపై అక్రమ కేసులు పెట్టి వారిని జైల్లో నిర్బంధించి తెదేపా పార్టీ నాయకులను, కార్యకర్తలను భయపెట్టాలను కుంటున్నారని, ప్రపంచ అగ్రదేశాల్లో విజన్ ఉన్న నాయకుడు చంద్రబాబు అని వారి వారి ఆలోచన నిరంతరం అభివృద్ధి రంగానికి, భావితరాల భవిష్యత్తుకు కృషి చేయడం జరుగుతుందని, జగన్ రెడ్డి ఎన్ని కుతంత్రాలు, కుట్రలు పన్నినా చివరికి న్యాయమే గెలిచిందని, రాబోయే ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ జనసేన ఉమ్మడి కార్యాచరణతో అధికారం చేపట్టి రాష్ట్ర ప్రజలకు సంక్షేమ పథకాలు అందించి వారి ఆర్థిక అభివృద్ధికి తోడ్పడడం జరుగుతుందని, బాబు షూరిటీ భవిష్యత్తు గ్యారెంటీ కార్యక్రమంలో భాగంగా వైసిపి ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను ప్రజలలోకి తీసుకువెళ్లి, ప్రతి కార్యకర్త తమ కర్తవ్యాన్ని పట్టుదలతో కృషి చేయాలని నేడు రాష్ట్రంలో అభివృద్ధి కానీ, యువతకు ఉపాధి కానీ ఏమీ లేవని తెలుగుదేశం పార్టీలో చేసిన అభివృద్ధి ఇప్పుడు వైసీపీ ప్రభుత్వం చేస్తున్న విధ్వంస పాలనను ప్రజలకు తెలపాలని కోరారు. ఈ కార్యక్రమంలో నగర అధ్యక్షులు మల్లిపూడి వీరు, ఎస్కే రహీమ్, చింతా పేరాజు, మల్లాడి గంగాధరం, మల్లాడి నూకేష్, మల్లాడి లోవరాజు, పాలెపు ధర్మారావు, చింతలపూడి రవి, రేవు సురేష్, లంకె మురళి, మల్లాడి ప్రసన్న, మల్లాడి వీరబాబు, మాతా వరప్రసాద్, నాగరాజు, సంఘాని సూర్యకాంతం, లక్ష్మి, అద్దంకి మంగ, ఓలేటి సరసమ్మ, బొమ్మిడి మంగమ్మ, తదితరులు పాల్గొన్నారు.

# ప్రతీ సమస్యా పరిష్కారం దిశగా జగనన్నకు చెబుదాం

## - ఎమ్మెల్యే జక్కంపూడి.

**సీతానగరం నవంబర్ 3 ప్రభాతవార్త.**

ప్రజల సంక్షేమం కోసం ప్రతీ సమస్యనూ పరిష్కరించడం కోసమే జగనన్నకు చెబుదాం కార్యక్రమమని రాజానగరం శాసనసభ్యులు జక్కంపూడి రాజా అన్నారు. మండలంలో చినకొండేపూడి జీవీకే ఫంక్షన్ హాలులో జగనన్నకు చెబుదాం కార్యక్రమంలో ఎమ్మెల్యే జక్కంపూడి రాజా, జాయింట్ కలెక్టర్ తేజభరత్ పాల్గొన్నారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ అభివృద్ధి సంక్షేమం అవినీతి రహిత పాలన దిశగా ప్రభుత్వం పరిపాలన నిర్వహిస్తుందని దానికి నిదర్శనంగా సంక్షేమ పథకానికి అర్హత మాత్రమే ప్రామాణికంగా తీసుకోవడం జరుగుతుందన్నారు. ముఖ్యమంత్రి స్థాయి వరకు ప్రతి సమస్యను తీసుకెళ్లడం మండల నియోజకవర్గ స్థాయిలలో అధికారులను నియమించడం సమస్యలను పరిష్కరించడం ప్రధాన లక్ష్యంగా జగనన్నకు చెబుదాం కార్యక్రమం నిర్వహిస్తున్నామని ప్రజలంతా ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని అన్నారు ప్రతి సమస్యను క్షేత్రస్థాయిలో తెలుసుకోవడం అక్కడికక్కడే పరిష్కారం దిశగా అడుగులు వేయడం కోసమే అధికారులు ప్రజాప్రతినిధులు ఒకే వేదిక మీదికి రావడం జరిగిందని అన్నారు. ప్రతి సోమవారం మండల స్థాయిలో జరిగే స్పందనలో కూడా సమస్యలు పరిష్కారం ఇదే స్థాయిలో ఉంటుందన్నారు. స్వాతంత్రం వచ్చిన తర్వాత ఏ ప్రభుత్వం తీసుకొని విధంగా సంక్షేమమే లక్ష్యంగా ప్రజల కోసం అనేక పథకాలు తీసుకొచ్చిన ప్రభుత్వం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వమని అందులో భాగంగానే భూ సర్వే కార్యక్రమాన్ని చేపట్టి అమలు చేస్తున్నామని అన్నారు. అర్హులుగా ఉన్న ప్రతి లబ్ధిదారునికి సమస్యను పరిష్కరించడం కోసం గ్రామస్థాయి నుంచి జిల్లా స్థాయి వరకు అధికారులు ప్రజాప్రతినిధులు పనిచేస్తున్నామన్నారు. జాయింట్ కలెక్టర్ తేజభరత్ మాట్లాడుతూ ఈ కార్యక్రమంలో ప్రజల సమస్యలతో పాటు




అధికారుల సమస్యల పరిష్కారం కూడా జరుగుతుందని 1902 ద్వారా పాలనను ప్రజలకు మరింత చేరువ చేయడం జరిగిందని నేరుగా సమస్య పరిష్కరించుకోవచ్చునని అన్నారు. వారంలో ఒక రోజు ప్రతీ మండలంలో జగనన్నకు చెపుదాం ఉంటుందని అన్నారు. జిల్లాలో 18మండలాలకు 10 మండలాల్లో ఈ కార్యక్రమం నిర్వహించామని జిల్లాలో 1799 అర్జీలు వచ్చాయని 1000కి పైగా పరిష్కరించడం జరిగిందని, జిల్లాలో ఇళ్ల స్థలాలు కేటాయింపు నకు ప్రభుత్వానికి నివేదిక పంపించామని డిసెంబర్ నెలలో అందరికీ పట్టాలు అందిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో ట్రైనీ కలెక్టర్ భాను ప్రకాష్ రెడ్డి, సువర్ణ జిల్లాస్థాయి అధికారులు మండల స్థాయి అధికారులు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# రక్తదానం చేసి ప్రాణదాతలు కావాలి..

## -ప్రగతి ఇంజనీరింగ్ కళాశాలలో "రక్తదాన శిబిరం"

## -ప్రగతి ఛైర్మన్ డాక్టర్ పరుచూరి కృష్ణారావు






**గండేపల్లి నవంబర్ 3 (ప్రభాతవార్త):**

రక్తదానం చేసి ప్రాణదాతలు కావాలని ప్రగతి ఇంజనీరింగ్ కళాశాల ఛైర్మన్ డాక్టర్ పరుచూరి కృష్ణారావు విద్యార్థులకు సూచించారు. ప్రగతి ఇంజనీరింగ్ కళాశాల ఎన్.ఎస్.ఎస్. విభాగం, కాకినాడ రోటరీ బ్లడ్ బ్యాంక్ సంయుక్త నిర్వహణలో రక్తదాన శిబిరం నిర్వహించినారు. ఈ కార్యక్రమం డాక్టర్ కె.కామరాజు, బ్లడ్ బ్యాంక్ ఆఫీసర్, రోటరీ బ్లడ్ బ్యాంక్ పర్యవేక్షణలో కొనసాగింది. ప్రగతి ఇంజనీరింగ్ కళాశాల ఛైర్మన్ డాక్టర్ పి. కృష్ణారావు మాట్లాడుతూ తమ కళాశాల ఎన్.ఎస్.ఎస్. విభాగం నిర్వహిస్తున్న రక్తదాన శిబిరానికి రోటరీ బ్లడ్ బ్యాంక్, కాకినాడ అందిస్తున్న సహకారానికి కృతజ్ఞతలు తెలియజేస్తూ భవిష్యత్తులో చేపట్టే వివిధ సామాజిక కార్యక్రమాలకు తమ వంతు సహాయం అందిస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న వైద్య బృందం 150 మందికి ప్రాథమిక పరీక్షలు నిర్వహించిన అనంతరం 116 మంది విద్యార్థులు, అధ్యాపకులు సిబ్బంది నుండి రక్తమును సేకరించారని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కె.సత్యనారాయణ పేర్కొన్నారు. రక్తదాన కార్యక్రమంలో సహాయ సహకారాలు అందిస్తున్న కళాశాల మేనేజిమెంటు, సిబ్బందికి, సేవా కార్యక్రమాలలో పాల్గొంటున్న విద్యార్థులకు రక్తదానం చేసిన వారికి రోటరీ బ్లడ్ బ్యాంక్ తమ కృతజ్ఞతలు తెలిపారు. ఎన్.ఎస్.ఎస్. ప్రోగ్రామ్ ఆఫీసరు పి. రాజశేఖర ఫణీంద్ర, ఈవెంట్ కో-ఆర్డినేటర్స్,ఎస్. నానిబాబు ఎల్. ప్రవీణ్ కుమార్ డిపార్ట్మెంట్ ఎన్.ఎస్.ఎస్. ఇన్చార్జిలు, విద్యార్థుల తరుపున కో-ఆర్డినేటర్స్ వై. రజిత సత్య శ్యామల, జె. మహాలక్ష్మి,పి. శ్రీచరణ్, వి. మల్లిక, ఇ.రుక్మిణి, కె. దినేష్ నారాయణ,డి. భాను దుర్గేష్ కె. చంద్ర మౌళి తదితరులు ఈ కార్యక్రమ నిర్వహణలో తోడ్పడి విజయవంతం చేసారు. ఈ కార్యక్రమంలో కళాశాల డైరక్టర్ మేనేజ్మెంట్ ఎం.వి. హరనాథబాబు, వైస్ ప్రెసిడెంట్ ఎం.సతీష్, వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ జి.నరేష్, వివిధ విభాగాధిపతులు, సీనియర్ అధ్యాపకులు, సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు.

# కార్తీకంలో భక్తుల సౌకర్యాలపై సమీక్ష

**అన్నవరం (శంఖవరం) నవంబర్ 3 ప్రభాత వార్త**

పవిత్ర కార్తీక మాసం పరిష్కరించుకుని సత్యదేవుని దర్శనానికి వచ్చే భక్తులకు మెరిగైన సౌకర్యాలు కల్పించాలని దేవస్థానం కార్య నిర్వాహన అధికారి చంద్రశేఖర్ ఆజాద్ పేర్కొన్నారు. శ్రీ వీర వెంకట సత్యనారాయణ స్వామి వారి దేవస్థానంలో కార్తీక మాసం సందర్భంగా భక్తులకు ఏవిధమైన అసౌకర్యం కలగకుండా తగు ఏర్పాట్లు చేయుటకు శుక్రవారం నిత్య కళ్యాణ మండపం నందు చైర్మన్ ఐ వి రోహిత్ అధ్యక్షతన సమావేశం నిర్వహించారు . ఈ సందర్భంగా వివిధ విభాగాల అధికారులతో చర్చించారు భక్తులకు వైద్య సేవలు అందించేందుకు వైద్య శిబిరాలు ఏర్పాటు చేస్తామని వైద్యాధికారి తెలపగా సత్యగిరి పై శివసదన్ ప్రారంభించిన దృష్ట్యా అక్కడ కూడా వైద్య శిబిరం ఏర్పాటు చేయాలని . 108 వాహనాన్ని కొండపై అందుబాటులో ఉంచాలని కోరారు. కార్తీకమాసం నెల రోజులు ప్రైవేట్ వాహనాలను కొండపై అనుమతించకుండా దేవస్థానం బస్సుల ద్వారా తరలిస్తామని ఆర్టీసీ ద్వారా కొండపైకి ప్రతి ఏడాది వలె రెండు బస్సులను నడపాలని సూచించారు. భక్తుల రద్దీ అధికంగా ఉండే శని ఆదివారాలతో పాటు పలు ముఖ్య పర్వదినాలలో ట్రాఫిక్కు నియంత్రించేందుకు పోలీసు వారు ప్రత్యేక చర్యలు చేపట్టాలని గిరి ప్రదక్షణకు సుమారు లక్షమంది వస్తారని అంచనా వేస్తున్నామని భక్తులకు ఇబ్బంది లేకుండా ట్రాఫిక్కును నియంత్రించాలని పోలీసు వారిని కోరారు తెప్పోత్సవం రోజున ప్రైవేట్ బొట్స్ ఏర్పాటు చేసి గజ ఇతగాళ్ళు, తెప్పలో ఉండే వారికి సేఫ్టీ జాకెట్లు అందించేలా చూడాలని కోరారు కార్తీక మాసం నెల రోజులు కొండపై విద్యుత్ సరఫరా అంతరాయం లేకుండా చూడాలని విద్యుత్ అధికారులు ను కోరారు పారిశుధ్యం ఎప్పటికప్పుడు మెరుగుపరుస్తూ ఎటువంటి వ్యాధులు కలకుండా చర్యలు తీసుకోవాలని అవసరమైన అదనపు పాశుద్ధి కార్మికులను పంచాయతీ వారు ఏర్పాటు చేసుకోవాలని సూచించారు తెప్పోత్సవం రోజు న తెప్పపైకి దేవస్థానం అనుమతించే వారిని మాత్రమే



తిప్పలోకి వెళ్లేలా పోలీసులు చూడాలని వీఐపీలు కేటాయించిన గ్యాలరీ నుండి తెప్పోత్సవం చూసే విధంగా చర్యలు చేపట్టాలని కోరారు తెప్పోత్సవం రోజున బోటు విహరించే ప్రదేశంలో చుట్టూ డ్రాగన్ లైట్లు ఏర్పాటు ముందుగా ట్రైన్ రన్ నిర్వహించాలని బోటు ఫిట్నెస్సా సర్టిఫికెట్ పది రోజులు ముందుగా అందజే యాలని నీటిమట్టం తగ్గకుండా ఇరిగేషన్ అధికారులు చూసుకోవాలని కోరారు కార్య నిర్వహణ అధికారి మాట్లాడుతూ కార్తీక మాసంలో వాహన పూజలు కొండ దిగువను మాత్రమే నిర్వహిస్తామని కొండ దిగువన శివసదన్ వద్ద కేశఖండనశాల ఏర్పాటు చేస్తామని తూర్పు రాజగోపురం ద్వారా మాత్రమే భక్తులను దర్శనానికి అనుమతి ఇస్తామని వార్షిక కళ్యాణ్ వేదిక వద్ద కూడా వ్రతాలు నిర్వహిస్తామని అర్ధరాత్రి ఒంటిగంట నుండే వ్రతాలు ప్రారంభించేలా ఏర్పాటులు చేపడుతున్నామని అధికారులు సమన్వయంతో పనిచేసే భక్తులకు ఎటువంటి ఆసౌకర్యం లేకుండా చూడాలని కోరారు ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ కమిషనర్ రమేష్ బాబు తాసిల్దార్ సుబ్రహ్మణ్యం పి ఆర్ ఓ జగ్గారావు , కృష్ణారావు, సుబ్రహ్మణ్యం,లక్ష్మీనారాయణ మూర్తి, ట్రస్ట్ బోర్డ్ సభ్యులు వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# జనం ఆరోగ్యం కోసమే..సురక్ష ప్రజలు వద్దకే డాక్టర్లు

**ఉమ్మడితూర్పు గోదావరిజిల్లా బ్యూరో, ప్రభాతవార్త**

ప్రజల ఆరోగ్య సమస్యలను క్షేత్ర స్థాయిలోనే గుర్తించి, ఒక్క రూపాయి కూడా ఆర్థిక భారం లేకుండా 'జగనన్న ఆరోగ్య సురక్ష' తో పేద ప్రజలకు నాణ్యమైన వైద్యం అందించడం జరుగుతుందని రాష్ట్ర ప్రజల ఆరోగ్య ప్రదాతగా రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్ నిలుస్తారని పచ్చదనం మరియు సుందరీకరణ కార్పొరేషన్ చైర్మన్ మరియు రాజమండ్రి రూరల్ కో ఆర్డినేటర్ చందన నాగేశ్వర్ అన్నారు. గురువారం వేమగిరి సచివాలయం-3, జక్కంపూడి నగర్.. ఎంపీపీ ఎలిమెంటరీ స్కూల్ లో జగనన్న సురక్ష కార్యక్రమంజరిగింది. చందన నాగేశ్వర్ మాట్లాడుతూ.. వాలంటీర్స్ ప్రతి ఇంటికి వెళ్ళి ప్రతి సంక్షేమం ఇంటిముంగిటనే అందించడమే కాకుండా వారి ఆరోగ్యంపై కూడా శ్రద్ధ చూపుతున్నారన్నారు. అంతేకాకుండా రోజుకి ఒక సచివాలయం పరిధిలో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహిస్తున్నా మన్నారు మూడు దశలుగా విభజించి ఆరోగ్య సంరక్షణ చర్యలు తీసుకోవాలని, దీని కోసం ప్రతి సచివాలయం వారీగా ఇలా ఎవరెవరు ఉన్నారనేది వివరాలు తీసుకోవాలని దీనికి అవసరమైన నిధులను ప్రభుత్వం వెంటనే సమకూరుస్తుందన్నారు. విలేజ్ క్లినిక్, ఫ్యామిలీ డాక్టర్ కాన్సెప్ట్‌లతో దీన్ని అనుసంధానం చేయాలని అన్నారు. జగనన్న ఆరోగ్య సురక్ష ద్వారా కార్పోరేట్ వైద్యం అందుతోందని చెప్పారు.దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడుతున్న పాత పేషెంట్ల విషయంలో వైద్య సిబ్బంది ప్రత్యేక శ్రద్ధ వహించాలని, చికిత్స అనంతరం వీరు వాడాల్సిన మందులు ఎంత ఖరీదైనా సరే వారికి అందించాల్సిన బాధ్యత ఉందని అన్నారు. ఈ కార్యక్రమం లో తడాల చక్రవర్తి జేసిఎస్ ఇంచార్జ్, డాక్టర్. వెలుగుబంటి వెంకటాచలం మాజీ సర్పంచ్ వేమగిరి పంచాయతీ, బయ్యవరపు నాగేశ్వరరావు, , కట్ట జమిందార్, తుపర్తి ఫణి కుమార్, కట్టా శ్రీరామ్, పితాని హరికృష్ణ, కన్వీనర్లు, సచివాలయం -3 సిబ్బంది,వాలంటీర్లు, వైద్య సిబ్బంది, వైయస్సార్సీపి పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



# హెవీ డ్రైవింగ్ శిక్షణకు దరఖాస్తులు స్వీకరణ...

**అమలాపురం రూరల్, నవంబర్ 3, (ప్రభాతవార్త):**

ఏపీఎస్ ఆర్టీసీ ద్వారా అమలాపురం డిపోలో నిర్వహిస్తున్న హెవీ డ్రైవింగ్ స్కూల్ శిక్షణ తరగతులకు అర్హులైన అభ్యర్థుల నుండి దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు డిపో మేనేజర్ సిహెచ్ ఎస్ఎన్ మూర్తి తెలిపారు. 21 సంవత్సరాల వయస్సు నిండి, లైట్ హెవీకల్ డ్రైవింగ్ లైసెన్స్, డ్రైవింగ్ లో ఒక సంవత్సరం అనుభవం కలిగివున్న అభ్యర్థులు మాత్రమే హెవీ డ్రైవింగ్ స్కూల్ శిక్షణా తరగతులకు అర్హులన్నారు. అభ్యర్థుల ఎంపిక అనంతరం 8వ బ్యాచ్ శిక్షణా తరగతులు ప్రారంభమవుతాయని డిపో మేనేజర్ చెప్పారు. ఈ అవకాశాన్ని అర్హులైన అభ్యర్థులు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. ఇతర వివరాలకు డ్రైవింగ్ ఇన్స్ట్రక్టర్ ఎండి రజాక్, సెల్ 7382909588 కు సంప్రదించాలన్నారు.

# పొడగట్లపల్లిలో ఉచిత కంటి వైద్య శిబిరం


**రావులపాలెం, నవంబర్ 3, (ప్రభాతవార్త) :**

సర్వేంద్రియానాం నయనం ప్రధానం అనే పెద్దలు చెప్పిన మాటలను స్ఫూర్తిగా తీసుకుని స్వర్గీయ అల్లూరి శ్రీరంగరాజు, బాలకృష్ణంరాజుల జ్ఞాపకార్థం ఉచిత కంటి వైద్య శిబిరాలను నిర్వహించడం అభినందనీయమని పలువురు అన్నారు. రావులపాలెం మండలం పొడగట్లపల్లిలో స్వర్గీయ శ్రీరంగరాజు స్వగృహం వద్ద శుక్రవారం ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించారు. కఠారి కాశీ విశ్వనాథరాజు, శారదాదేవి దంపతుల ఆధ్వర్యంలో తణుకుకు చెందిన మానవతా స్వచ్ఛంద సంస్థ పర్యవేక్షణలో జరిగిన ఈ కార్యక్రమంలో వేమగిరి పరమహంస యోగానంద కంటి ఆసుపత్రి వైద్యులు 175 మందికి కంటి పరీక్షలు నిర్వహించారు. 10 మందిని ఆపరేషన్లకు ఎంపిక చేసి ఆసుపత్రికి తీసుకెళ్లారు. సుమారు 90 మందికి కళ్ళ జోళ్ళు పంపిణీ చేస్తామని నిర్వాహకులు తెలిపారు. అనంతరం సంస్థ సభ్యులు, వైద్యులను మెమెంటోలు, దుశ్శాలువాలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో మానవతా స్వచ్ఛంద సంస్థ స్టేట్ కన్వీనర్ డాక్టర్ కే. రాధా పుష్పావతి, ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లా బోర్డు మెంబర్, శాంతి ర్యాలీస్ ఛైర్మన్ గమిని రాంబాబు, రీజనల్ కన్వీనర్ ఎస్.వి. సతీష్ బాబు, కోశాధికారి అక్కిన కాశీ విశ్వనాథం, సభ్యులు కె.వాణి, బి.రామకాశీ, ఆకెళ్ళ సుబ్రహ్మణ్యం, ఆలపాటి సుబ్బారావు, గ్రామ పెద్దలు అల్లూరి పెద కృష్ణంరాజు, అల్లూరి ప్రకాశరాజు, అల్లూరి రామకృష్ణంరాజు, కోళ్ళ గోపాలరావు, కుడుపూడి వెంకటేశ్వర్లు, జాలాది సహదేవుడు, వైద్యులు చంటి తదితరులు పాల్గొన్నారు.




# రాష్ట్రస్థాయి షూటింగ్ బాల్ పోటీలకు పుల్లేటికుర్రు విద్యార్థులు..

**అంబాజీపేట, నవంబర్ 3, ప్రభాతవార్త..**



రాష్ట్ర స్థాయి షూటింగ్ బాల్ పోటీలకు పుల్లేటికుర్రు జెడ్పీ హైస్కూల్ విద్యార్థులు గొర్రెల శ్రీలక్ష్మిపావని, మానేపల్లి హర్షవర్ధన్ లు ఎంపికైనట్లు హెచ్ఎం ఎ.సూర్యకన కదుర్గ, పీడీఅందె సూర్యనారాయణలు తెలిపారు. స్థానిక హైస్కూల్ లో రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికైన క్రీడాకారులను శుక్రవారం సత్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గతనెల 28 న కొత్తపేటలో జరిగిన స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ఆధ్వర్యంలో నిర్వహించిన అండర్-17 జిల్లా స్థాయి షూటింగ్ బాల్ పోటీలలోశ్రీలక్ష్మిపావని, హర్షవర్ధన్లు అత్యంత ప్రతిభ కనబర్చడంతో రాష్ట్ర స్థాయి పోటీలకుఎంపికయ్యారన్నారు. విద్యార్థులను పీఎంసీ చైర్మన్ మట్రె ఏడుకొండలు, సర్పంచ్ జల్లి బాలరాజు, ఎంపీటీసీలు వడలి కృష్ణమూర్తి, కుసుమ వెంకటేష్, పబ్బినీడి రాంబాబు, ఉపాధ్యాయులు అభినందనలు తెలిపారు.

# వైద్యసేవలకు తరలిస్తుండగా ఫీల్డ్ అసిస్టెంట్ మృతి

**రాజవొమ్మంగి, నవంబరు 3, ప్రభాత వార్త**



అల్లూరి సీతారామరాజు జిల్లా రంపచోడవరం డివిజన్ రాజవొమ్మంగి మండలం చేరుకుంపాలెం పంచాయితీ ఫీల్డ్ అసిస్టెంట్ కోటం రాంబాబు (49) సం. శుక్రవారం కాకినాడ ప్రభుత్వ ఆసుపత్రికి తరలిస్తుండగా పిఠాపురం సమీపంలో మరణించారని సర్పంచ్ దాసరి నాగేశ్వరరావు తెలిపారు. వివరాలు ఇలా ఉన్నాయి. ఉపాధిహామీ పనులు చేయించాడానికి వెళ్లి ఒక్కసారి పడిపోవడంతో జడ్డంగి పీహెచ్ సి కి తరలించారు. డా. సుజి, స్టాఫ్ నర్స్ నరం నాగలక్ష్మి వై ద్య పరీక్షలు చేయగా బి. పి ఎక్కువగా ఉండటంతో ప్రాథమికవైద్యసేవలు ఏలేశ్వరం సి. హెచ్. సి కి రిఫర్ చేసారు. కుటుంబీకులుతో బాటు ఫీల్డ్ అసిస్టెంట్లు జగదీశ్, మల్లేశ్వరరావు వెంట వెళ్లారు. ఏలేశ్వరం నుండి కాకినాడ తరలిస్తుండగా పిఠాపురం సమీపంలో రాంబాబు మరణించారు. మృతునికి భార్య రామలక్ష్మి, సంధ్యారాణి, రూతు సకీలా అనే ఇరువురు అమ్మాయిలు కలరు. ఇద్దరు చదువు కొంటున్నారు. రాంబాబు మృతి పట్ల సర్పంచ్ దాసరి నాగేశ్వరరావు, ఎంపీటి సి మీనవల్లి సుబ్బారావు,ఎంపీడీఓ ఎల్ యాదగిరేశ్వరరావు, ఏ. పి. ఓ సురేష్ కుమార్, పలువురు సంతాపం తెలిపారు

# జర్నలిస్టులకు ఇళ్ల స్థలాల పంపిణీకి ముఖ్యమంత్రి నిర్ణయం పట్ల జమ్మలమడక హర్షం

**కాకినాడ రూరల్,నవంబర్ 3(ప్రభాతవార్త):**

రాష్ట్రంలోప్రజలకు,ప్రభుత్వానికి వారధిలా పనిచేసే జర్నలిస్టులకు ఇళ్ళ స్థలాల పంపిణీకి ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి తీసుకున్న నిర్ణయాన్ని కేబినెట్ ఆమోదం పొందటంపై రాష్ట్ర సివిల్ సప్లైయిస్ కార్పోరేషన్ డైరక్టర్,వైసిపి మహిళా విభాగం రీజనల్ కో ఆర్డినేటర్ జమ్మలమడక నాగమణి హర్షం వ్యక్తం చేసారు. శుక్రవారం జరిగిన రాష్ట్ర క్యాబినేట్ సమావేశంలో ప్రతీ జర్నలిస్టుకు మూడు సెంట్లు స్థలం ఇవ్వాలని కేబినెట్ నిర్ణయించింది. ఈ మేరకు జమ్మలమడక ఒక ప్రకటనలో ఆనందం వ్యక్తం చేసారు.జగన్ చెబితే చేస్తాడనీ,ఎన్నికల హామీను నిలబెట్టుకుని జర్నలిస్టులకు స్థలాలు ఇవ్వటం ఆనందకరమన్నారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి జగన్ కు,ఇతర మంత్రులకు జమ్మలమడక నాగమణి కృతజ్ఞతలు తెలిపారు.



# ఆదిత్యలో 5 జి సర్వీసులపై శిక్షణ

**గండేపల్లి నవంబర్ 3 (ప్రభాతవార్త):**



ఆదిత్య ఇంజనీరింగ్ కాలేజీలో ఐఐసీ, ఇడిసి విభాగం నందు "5 జిసర్వీసెస్"లపై శిక్షణ విజయవంతంగా నిర్వహించారు.ఈ శిక్షణ ఎలక్ట్రానిక్ 5%+% రంగంలో వినియోగించే 5%+% అప్లికేషన్ వినియోగించే పద్ధతి వివరించి, వాటి అప్లికేషన్ డిజైన్ చేయించారు.ఇసి ఈ విభాగానికి చెందిన డాక్టర్ తాతబాబు శిక్షణ అధిపతిగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ డాక్టర్ మేడపాటి శ్రీనివాస్ రెడ్డి ఐఐసీ, ఇడిసి కన్వీనర్ డాక్టర్ పి ఎస్ రంజిత్ , కో-ఆర్డినేటర్ అసోసియేట్ ప్రొఫెసర్ డా. అనిల్ కుమార్ , అసోసియేట్ వి. సునీత, మాట్లాడుతూ ఇటువంటి వర్క్ షాప్ విద్యార్థులు నైపుణ్యాలను మెరుగుపరిచి వారి ఉద్యోగాల సాధనకు మరింత దోహదపడతాయని అభిప్రాయపడ్డారు.

# కొత్త కాలనీలో బాబు ష్యూరిటీ భవిష్యత్తు గ్యారెంటీ

**రావులపాలెం, నవంబరు 03 (ప్రభాతవార్త) :**

ఎవరు ఎన్ని పెత్తనాలు చేసినా రావులపాలెం కొత్త కాలనీవాసుల గుండెల్లో తానే ఉన్నానని కొత్తపేట నియోజకవర్గ టిడిపి ఇంఛార్జ్, మాజీ ఎమ్మెల్యే బండారు సత్యానందరావు అన్నారు. రావులపాలెం కొత్తకాలని లో శుక్రవారం బాబు షూరిటీ భవిష్యత్తు గ్యారెంటీ కార్యక్రమాన్ని నిర్వహించారు, ఈ సందర్భంగా పార్టీ శ్రేణులతో కలిసి బండారు ఇంటింటికి తిరుగుతూ తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రాగానే చేపట్టబోయే సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలను వివరిస్తూ బాండ్లను, కరపత్రాలను పంపిణీ చేసారు, రచ్చబండ కార్యక్రమం నిర్వహించి మొదటి దశలో ప్రవేశపెట్టబోయే ఆరు (సూపర్ సిక్స్) సంక్షేమ పథకాల గురించి, ప్రతి కుటుంబానికి చేకూరే లబ్ధి గురించి స్థానికులకు వివరించారు. తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో కొత్తకాలనిలో పేదలకు ఇళ్ళ స్థలాలు ఏర్పాటు చేయడం జరిగిందని, ఐతే నేడు ఇక్కడ అభివృద్ధి కుంటిపడిందని అసహనం వ్యక్తం చేశారు, పేరు ఎవరిదైనా వసతులు కల్పనలో దృష్టి పెట్టాలని హితవు పలికారు. ఇక్కడ ఎవరు ఎన్ని పెత్తనాలు చేసినా కాలనీవాసుల గుండెల్లో తానే ఉన్నానని సంతోషం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర తెలుగురైతు ప్రధాన కార్యదర్శి ఆకుల రామకృష్ణ, నియోజకవర్గ పరిశీలకులు వాసిరెడ్డి రాంబాబు, మండల అధ్యక్షులు గుత్తుల రాంబాబు, మేడపాటి కాసురెడ్డి, జక్కంపూడి వెంకటస్వామి, కొనాల అంబేద్కర్, గుర్రాల నాగభూషణం, నూకపై రమేష్, కోట రమణిదుర్గ, దాసరి శ్రీను, షేక్ రెహమదుల్లా, దిరసాల జయరామ్, అంబటి కుమార్, క్లస్టర్ ఇంఛార్జీలు, యూనిట్ ఇంఛార్జీలు, పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.



# ఆలయ పునర్నిర్మాణానికి శంకుస్థాపన చేసిన చందన నాగేశ్వర్

**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో, నవంబరు 3 ప్రభాతవార్త**

సారంగధరమెట్ట బర్మా కాలనీలోని విఘ్నేశ్వర కోదండరామ సుబ్రహ్మణ్యేశ్వర సాయి సహిత ఆలయ పునర్నిర్మాణానికి రాష్ట్ర పచ్చదనం సుందరీకరణ కార్పొరేషన్ చైర్మన్ వైకాపా రూరల్ కోఆర్డినేటర్ చందన నాగేశ్వర్ శుక్రవారం శంకుస్థాపన చేశారు.వైకాపా సీనియర్ నాయకుడు,మాజీ కార్పొరేటర్ అజ్జరపు వాసు ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో చందన నాగేశ్వర్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఆలయ నిర్మాణానికి తనవంతు సహకారం అందిస్తానని చెప్పారు.త్వరితగతిన ఆలయం నిర్మించాలని సూచించారు.ఆలయ పునర్నిర్మాణానికి శంకుస్థాపన చేయడానికి విచేసిన చందన నాగేశ్వర్ కు ఆలయ నిర్మాణ కమిటీ సభ్యులు స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో అజ్జరపు వాసు, బంటి, ఈశ్వరుడు, పేయ్యల రాజేష్ తదితర నాయకులు పాల్గొన్నారు.



# పారదర్శకంగా ఓటర్ల నమోదు..

**అంబాజీపేట, నవంబర్ 3, ప్రభాతవార్త..**

పారదర్శకంగా ఓటరు నమోదు ప్రక్రియను పూర్తి చేయాలని తహసీల్దార్టి.మంగతాయారు బీఎల్వోలను ఆదేశించారు. ఉన్నతాధికారులు ఆదేశాల మేరకు ఈనెల 4, 5, డిసెంబర్ 2, 3 తేదీల్లో ఓటరు నమోదుపై ప్రత్యేక ప్రచార కార్యక్రమాలనునిర్వహించనున్నామన్నారు. ఇప్పటికే నమోదైన ఓటరు జాబితాలను సచివాలయకార్యాలయంలో ప్రదర్శించాలని బీఎల్వోలకు ప్రత్యేక సూచనలు చేశామన్నారు.కొత్త ఓట్ల నమోదు, తొలగింపులు తదితర వాటిని నమోదు చేయాలన్నారు. మండలంలోని 18 ఏళ్లు నిండిన యువత ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు.

# రూ400 కడితే రూ 30వేలు ఇన్సూరెన్స్...

**అమలాపురం రూరల్, నవంబర్ 3 (ప్రభాతవార్త) :**

పాడి రైతులు కేవలం రూ 400లు కడితే చాలు వైయస్సార్ పశు బీమా పథకం ద్వారా రూ 30వేలు ఇన్సూరెన్స్ సౌకర్యం పొందవచ్చునని జిల్లా పశు సంవర్ధక శాఖ అధికారి కె వెంకట్రావు అన్నారు. అమలాపురం రూరల్ మండలం సాకుర్రులో శుక్రవారం ఏర్పాటు చేసిన పశు విజ్ఞాన బడి కార్యక్రమానికి డాక్టర్ వెంకట్రావు ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. పాడి రైతుల కోసం ప్రభుత్వం వైయస్సార్ బీమా పథకాన్ని ప్రవేశపెట్టిందన్నారు. మూడు సంవత్సరాలకు ఒకసారి రూ 400లు కడితే రూ 30 వేలు ఇన్సూరెన్స్ సౌకర్యం పొందవచ్చునన్నారు. అదేవిధంగా కిసాన్ క్రెడిట్ కార్డుల ద్వారా రైతులకు రుణాలు మంజూరు చేయించేలా కృషి చేస్తామని హామీ ఇచ్చారు. జగనన్న పాల వెల్లువ ద్వారా పాల కేంద్రాలను ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకుంటున్నామని, దీనివల్ల రైతులకు ఎంతో మేలు జరుగుతుందని జిల్లా పశు సంవర్ధక శాఖ అధికారి వెంకట్రావు స్పష్టం చేశారు. పశువులకు పొదుగు వాపు వంటి వ్యాధులు రాకుండా జాగ్రత్తలు తీసుకోవాలని రైతులకు సూచించారు. అసిస్టెంట్ డైరెక్టర్ ఎల్ విజయ రెడ్డి మాట్లాడుతూ దూడల మరణాలను అరికట్టేందుకు రైతులు జాగ్రత్తలు పాటించాలని కోరారు. అనంతరం రైతులకు పశు బీమా సర్టిఫికెట్లను అందజేశారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ పొలమూరి బాలకృష్ణ, డాక్టర్ పూర్ణిమ, సహాయకులు విజయ్, రాజు తదితరులు పాల్గొన్నారు.



# కాపునాడు మండల అధ్యక్షునిగా తోట నియామకం

**ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లా బ్యూరో నవంబర్ 3 (ప్రభాతవార్త):**

డాక్టర్ బిఆర్'అంబేద్కర్ కోనసీమ జిల్లా పి.గన్నవరం మండలం కాపునాడు అధ్యక్షునిగా పప్పుల వారి పాలెంకు చెందిన తోట శ్రీనివాసరావు ను నియామకం చేసారు.ఈ మేరకు రాష్ట్ర కాపునాడు వర్కింగ్ ప్రెసిడెంట్ అబ్బిరెడ్డి సురేష్ ద్వారా ఉత్తర్వులు అందుకున్నారు.మండలంలో కాపుల అభ్యున్నతి,సంక్షేమం కొరకు నిర్విరామంగా కృషి చేస్తానన్నారు.తన ఎంపికకు కృషి చేసిన ప్రొఫెసర్ వేమన శ్రీనివాసరావు,కాపునాడు రాష్ట్ర అధ్యక్షులు పురంశెట్టి మంగారావు, ఉపాధ్యక్షులు గంగుమళ్ళ శ్రీనివాస్ లకు తోట ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.



# గోడారిగుంటలో గడపగడపకు మన ప్రభుత్వం : హారతి నీరాజనాలతో మహిళలు ఎమ్మెల్యే కన్నబాబుకు ఘన స్వాగతం

**కాకినాడ రూరల్, నవంబర్ 3 (ప్రభాత వార్త):**

కాకినాడ రూరల్ నియోజకవర్గం పరిధిలోని గోడారిగుంట మూడవ సచివాలయం పరిధిలో స్థానిక ఎమ్మెల్యే కన్నబాబు పాల్గొన్న గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో మహిళలు హారతి నీరాజనాలతో ఘన స్వాగతం పలికారు. ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలన్నీ పారదర్శకంగా పూర్తి చేయడం జరిగిందని ఎమ్మెల్యే తెలిపారు. ప్రతి ఇంటికి వెళ్లి ప్రభుత్వ అందజేస్తున్న సంక్షేమ పథకాలు అమలు తీరును అడిగి తెలుసుకున్నారు. సంక్షేమం, అభివృద్ధి లక్ష్యంగా ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి పని చేస్తున్నారని అన్నారు.ఈ కార్యక్రమంలో కుడా చైర్మన్ రాగిరెడ్డి చంద్రకళ దీప్తి, జడ్పిటిసి సభ్యులు రామకృష్ణ, మాజీ కార్పొరేటర్లు వడ్డీ మణికుమార్, ఎన్. సుజాత, సర్పంచ్లు బెజవాడ వీర వెంకట సత్యనారాయణ, నే మాంచిన్న, వైసిపి నాయకులు రాయుడు వెంకటేశ్వరరావు, ఎంపీటీసీ సారా రాజేష్, మండల స్థాయి అధికారులు, సచివాల సిబ్బంది, వాలంటీర్ లు పాల్గొన్నారు.





# విద్యార్థులకు మెనూ ప్రకారం నాణ్యమైన పౌష్టికాహారాన్ని అందించాలి:

## రాష్ట్ర ఆహార కమిషన్ సభ్యులు జక్కంపూడి

**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో ప్రభాతవార్త,**

రాష్ట్ర ప్రభుత్వం విద్యాభివృద్ధికి అత్యంత ప్రాధాన్యతనిస్తూ పాఠశాలలు ఆధునీకరిస్తూ, మౌలిక సదుపాయాలు కల్పిస్తుందని , ప్రతి విద్యార్థికి మధ్యాహ్నం భోజనం పథకం క్రింద నాణ్యతతో కూడిన పౌష్టికాహారాన్ని అందించాలని రాష్ట్ర ఆహార సలహా కమిషన్ సభ్యులు జక్కంపూడి కిరణ్ పేర్కొన్నారు.

శుక్రవారం రాష్ట్ర ఆహార కమిషన్ సభ్యులు జక్కంపూడి కిరణ్ జిల్లాలో పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన అధికారులతో కలిసి కడియం మండలంలోని ఎస్సీ కాలని, అంబేద్కర్ కాలని , దేవి సెంటర్ లో గల పలు అంగన్వాడీ కేంద్రాలను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా అంగన్వాడి కేంద్రాల్లోని స్టాక్ రిజిస్టర్లు పరిశీలించి నిత్యవసర వస్తువులు, కోడి గుడ్లు, తదితర ఆహార పదార్థాలను సరుకుల వివరాల నమోదును పరిశీలించారు. ఈనెల 3 వ తేదీన అంగన్వాడి కేంద్రానికి మొదటి విడతగా రావలసిన కోడి గుడ్లు ఇంకా అంగన్వాడీ సెంటర్ కు రాలేదని అంగన్వాడి టీచర్ వారికి వివరించారు. అంగన్వాడికి కేంద్రాలకు సంబంధించి కోడి గుడ్లు, ఇతర ఆహార పదార్థాల సరుకులు మెనూ ప్రకారం నిర్ణీత కాలంలోనే ఆయా అంగన్వాడి కేంద్రాలకు చేరే విధంగా తగు చర్యలు చేపట్టాలని ఇందులో ఎటువంటి జాప్యానికి తావులేదని ఐసిడిఎస్ అధికారులను కమిషన్ సభ్యులు జక్కంపూడి కిరణ్ ఆదేశించారు.

అనంతరం కడియం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను కమిషన్ సభ్యులు జక్కంపూడి కిరణ్ సందర్శించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం జగనన్న గోరు ముద్ద పథకం ద్వారా విద్యార్థులకు అందిస్తున్న మధ్యహాన భోజనం ఆహార పదార్థాలను పరిశీలించి విద్యార్థులతో కలిసి భోజనం చేసి ఆహార పదార్థాలు రుచి చూశారు. అనంతరం విద్యార్థులతో ముచ్చటిస్తు పాఠశాలలో అమలు చేస్తున్న పలు అంశాలను, లోటు పాట్లను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులకు పలు సూచనలు చేశారు.

అనంతరం రాష్ట్ర ఆహార కమిషన్ సభ్యులు జక్కంపూడి కిరణ్ స్థానిక అన్నపూర్ణపేట రైల్వే గేట్ సమీపంలో గల శ్రీ



లక్ష్మీ రైస్ షాపు తనిఖీ చేసి అక్రమంగా నిల్వ ఉంచిన 1265 కిలోల పిడిఎస్ బియ్యం ను గుర్తించి ఎం ఎస్ ఓ సమిక్షం లో వారి పై 6ఏ కేసు బుక్ చేసి ఆ పిడిఎఫ్ బియ్యంను బొమ్మురు ఎం ఎల్ ఎస్ పాయింట్ కు తరలించడం జరిగిందని పేర్కొన్నారు..

రాష్ట్ర ఆహార కమిషన్ సభ్యులు జక్కంపూడి కిరణ్ వెంట డీఎస్ఓ పి.విజయ భాస్కర్ , ఐసిడిఎస్ పిడి కే. విజయలక్ష్మి, గిరిజన సంక్షేమ శాఖ అధికారి జ్యోతి, మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారులు సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# సీఎల్పీ లీడర్ కు శుభాకాంక్షలు తెలిపిన మల్లాడి

**యానం నవంబర్ 3, ప్రభాతవార్త:**

యానం నియోజకవర్గం యానం పుదుచ్చేరి కాంగ్రెస్ ఎమ్మెల్యే మరియు సీఎల్పీ లీడర్ వైద్యనాథన్ కు పుదుచ్చేరి మాజీ సీఎం, ఎంపీ వైద్య లింగం, యానం కాంగ్రెస్ పార్టీ నాయకులు మల్లాడి సత్తిబాబు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో యానం కాంగ్రెస్ పార్టీ నాయకులు మల్లాడి బిరా స్వామి,లంక వెంకన్నబాబు (బంగారం) తదితరులు పాల్గొన్నారు.



# రీజెన్సీ కార్యాలయ భవనం స్వాధీనానికి వెళ్లిన అధికారులు గడువు కోరిన యాజమాన్యం

**యానం నవంబర్ 3, ప్రభాతవార్త:**

యానం నియోజకవర్గం యానం రీజెన్సీ సిరామిక్స్ భారీ ఫ్యాక్టరీ ఆవరణలోని పరిపాలన కార్యాలయ భవనం స్థలాన్ని స్వాధీనం చేసుకునేం దుకు శుక్రవారం ఆ సంస్థ యాజమాన్యానికి నోటీసు ఇచ్చారు. ఈ సందర్భంగా స్థానిక రెవెన్యూ అధికారులు ఆ ప్రాంతానికి వెళ్లగా సంబంధిత ఫ్యాక్టరీ యాజమాన్యం దీనిపై 15 రోజులు పాటు గడువు కోరడంతో అధికారులు దానికి అంగీకరించడంతో వారు వెనుదిరిగారు. ఈ సందర్భంగా గడువు కోరుతూ యాజమాన్యం ప్రభుత్వ అధికారులకు వినతి పత్రం సమర్పించారు. గతంలో రీజెన్సీ సంస్థ కార్యాలయ భవనం స్థలాన్ని లీజుకు తీసుకుందని, లీజును రెన్యువల్ చేసుకోలేదని అధికారులు అన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహిశీల్దార్ దండయపాణి, ఆర్ఎస్ఐ రత్నరాణి, రషీద్, సర్కిల్ ఇన్స్పెక్టర్ షణ్ముగం, ఎస్సై శేరు నూకరాజు తదితరులు ఉన్నారు. కార్యాలయ భవనం స్థలంకు బదులు కనకాలపేట వాటర్ ట్యాంకు వద్ద సంస్థ స్థలం ఇచ్చాం.. రీజెన్సీ సంస్థ కార్యాలయ భవనం ఉన్న ప్రభుత్వ స్థలాన్ని తాము ఫ్యాక్టరీ అవసరాలకు లీజుకు తీసుకున్నామని ఈ స్థలానికి బదులుగా తమ సంస్థకు కనకాలపేట గ్రామంలో ఉన్న 7 కుంచాల స్థలాన్ని రక్షిత మంచినీటి చెరువు, ఓవర్హెట్యాంకుకు బదులుగా ఇచ్చామని రీజెన్సీ సంస్థ ఎండి డాక్టర్ జిఎన్ నాయుడు విలేకరులకు తెలిపారు. గతంలో ఈ విషయం పై ప్రభుత్వంతో తాము ఒప్పందం చేసుకున్నామన్నారు. ఫ్యాక్టరీ స్థాపించి సంవత్సరాలు గడుస్తున్నా ఎండి డాక్టర్ జీఎన్ నాయుడు విలేకరులకు తెలిపారు. గతంలో ఈ తాము ఒప్పందం చేసుకున్నామన్నారు. ఫ్యాక్టరీ స్థాపించి సంవత్సరాలు గడుస్తున్నా ఇప్పటివరకు సమస్య లేదన్నారు. కాని ఇటీవలి కోట్లాది రూపాయిల పెట్టుబడి పెట్టి ఫ్యాక్టరీ పునఃప్రారంభించడానికి సిద్ధ పడుతుండటంతో మళ్లీ ఆ స్థలం గూర్చి అడుగుతున్నారన్నారు. వేలాది మంది కార్మికులకు ఉపాధి కల్పించేందుకు సంస్థ సిద్ధ పడుతున్న సమయంలో ఈ విధంగా పరిణామాలు చోటుచేసుకోవడం ఆవేదన కల్గిస్తున్నాయన్నారు.



# సార్వత్రిక ఎన్నిక లు ప్రశాంత వాతావరణంలో పటిష్టమైన కార్యాచరణ ప్రణాళిక రూపొందించాలి: జాయింట్ కలెక్టర్

**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త**

2024 సంవత్సరంలో నిర్వహించనున్న పార్లమెంట్ ,అసెంబ్లీ ఎన్నికల సార్వత్రిక ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో నిష్పక్ష పాతంగా సజావుగా నిర్వహించేందుకై పటిష్ట మైన కార్యాచరణ ప్రణాళికలను రూపొందించాలని జిల్లా జాయింట్ కలెక్టర్ ఎస్ నుపూర్ అజయ్ సంబంధిత అధికారులను ఆదేశించారు. శుక్రవారం రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి ముఖేష్ కుమార్ మీనా మరియు పోలీసు ఉన్నతాధికారులు అమరావతి నుండి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి సార్వత్రిక ఎన్నికల నిర్వహణకు సంబంధించి మొట్ట మొదటిగా సన్నద్ధత చర్యలపై వివిధ జిల్లాల కలెక్టర్లు, జాయింట్ కలెక్టర్లు, జిల్లా పోలీస్ సూపరింటెం డెంట్లతో సమీక్షించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ అనంతరం జిల్లా జాయింట్ కలెక్టర్ అధికారులను ఉద్దేశించి మాట్లాడుతూ ఈ నెల 9 వ తేదీన చెన్నై లో భారత ఎన్నికల సంఘం సమావేశ%శీ% ఉన్న నేపథ్యంలో రాష్ట్ర ఎన్నికల సంఘం ముందస్తుగా ఈ సమావేశం ఏర్పాటు చేసిందన్నారు. పార్లమెంటుకు, అసెంబ్లీ కి రిటర్నింగ్ అధికారులు, అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారులు జోనల్ ,సెక్టార్ అధికా రులు నియామకం, శాంతిభద్రతలు ఎన్నికల ప్రవర్తన నియమావళి పరిరక్షణకై పోలీసు అధికారుల నియామకం, పోలింగ్ మెటీరియల్ అందు బాటు సెక్యూరిటీ ప్లాను రిసెప్షన్ ట్రైనింగ్ కమ్యూనికేషన్ ప్లాన్ శాంతిభద్రతల పరిరక్షణ, సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలు, వనరబుల్ ప్రాంతాల మ్యాపింగ్, పోటీలో ఉన్న అభ్యర్థుల వ్యయ ఖర్చుల పై నియంత్రణ, నిఘా, సమస్యాత్మక, అతి సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలు కమ్యూనికేషన్ ప్రణాళికలు, ఇప్పటి నుండే పూర్వ పు ఎన్నికల నిర్వహణ సమాచారాన్ని దృష్టిలో ఉంచుకుని రచించాలని ఆమె అధికారులకు సూచించారు. ప్రత్యేక ఓటరు జాబితా సంక్షిప్త సవ రణ ప్రక్రియలో పురోగతిని సాధించి ఖచ్చితత్వంతో ఎన్నికల సంఘం మార్గదర్శకాలకు అనుగు ణంగా నివేదిక రూపొందించాలని ఆదే శించారు. క్లెయిమ్స్ అభ్యంతరాలపై ప్రత్యేక దృష్టి సారించి పెండింగ్ కు ఆస్కారం లేకుండా చర్యలు గైకొనాలన్నారు. అర్హులందరికీ ఓటు హక్కును కల్పించాలని ఆదేశించా రు. పార్లమెంట్, అసెంబ్లీ ఎన్నికల నిర్వహణకు సంబంధించి రిసెప్షన్ స్ట్రాంగ్ రూమ్, డిస్పాచ్, ఓట్ల లెక్కింపు కేంద్రాలను స్థానిక శ్రీనివాస ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఇంజనీరింగ్ టెక్నాలజీ కళాశాల నందు ఏర్పాటు కు యోచన చేస్తున్నట్లు ఆమె తెలిపారు. ఎన్నికలలోకోడ్ ఉల్లంఘనలు అపరాధాలను నిరోధించేందుకై రూపొందించిన సి.విజిల్ , సమిధ యాప్లలోవచ్చిన



ఫిర్యాదులపై వెంటనే చర్యలు తీసుకోవాల్సి ఉంటుందన్నారు. జోన్లు, రూట్ ప్లాన్లు, రవాణా తదితర లాజిస్టిక్స్ ఏర్పాట్లు పోలింగ్ కేంద్రాల లొకే షన్లు ,ఎన్నికల నిర్వహణ సంబంధిం చి, మాస్టర్ ట్రైనీలు అందుబాటు, ఎన్నికల మెటీరియల్ అందుబాటు వంటి అంశాలలో పక్కా కార్యాచర ణ ప్రణాళికలతో ఎన్నికల నిర్వహ ణకు సమాయత్తం కావాలని సూచించారు. ఎన్నికల ప్రవర్తన నియమా వళి సక్రమంగా అమలు పరిచేందు కు మండలాలు వారిగా బృందాలను నియమించాల్సి ఉంటుందన్నారు. పోలింగ్ కేంద్రాల లొకేషన్లు కమ్యూ నికేషన్ ప్లాన్లు రూపొందించాలన్నా రు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ ఎస్ శ్రీధర్ మాట్లాడుతూ సార్వత్రిక ఎన్ని కలు నిర్వహణకు సంబంధించి (సె క్యూరిటీ) శాంతిభద్రతల పరంగా పోలీసు యంత్రాంగాన్ని నియమించి ప్రశాంత వాతావరణంలో పారదర్శ కంగా ఎటువంటి అవాంఛనీయ సంఘటనలకు తావులేకుండా ఎన్ని కల ప్రక్రియ సజావుగా నిర్వహించేం దుకు కార్యాచరణను సిద్ధం చేయ డం జరుగుతుందన్నారు. సెక్యూరిటీ పరంగా అన్ని చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. ఎన్నికల ప్రవర్తన నియమావళిని సక్రమంగా అమ లుపరచడంలో పోలీస్ యంత్రాంగం కీలకంగా వ్యవహరి స్తుందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి సిహెచ్ సత్తి బాబు, అదనపు పోలీస్ సూపరింటెండెంట్ ఎస్ ఖాదర్ భాషా తదితరు లు పాల్గొన్నారు.

# తుప్పలలో పసిబిడ్డ

**అమలాపురం,నవంబరు3,ప్రభాతవార్త.**



ఓపసిబిడ్డ ను తుప్పలలో వదలి వెళ్ళిన ఓదుచ్చెర్య ఉప్పలగుప్తం మండలం ఎన్.కొత్తపల్లి నల్లా వారి పేటలో చోటుచేసుకుంది. గ్రామ శివారులో ఉదయాన్నే తుప్పలలో ఏడుస్తున్న ఒక చంటి బిడ్డను గ్రామస్తులు గుర్తించారు. ఆ పసిబిడ్డ ఆడపిల్ల. ఆ బిడ్డ జన్మించి బహుశా ఒక రోజు కావచ్చు నని భావిస్తున్నారు. స్థానికులు ఈ విషయాన్ని వెంటనే స్థానిక ఎఎన్ఎం కి,పోలీస్ స్టేషన్ కి సమాచారమందించారు. పసి బిడ్డను స్థానికుల సహకారం తో దగ్గరలో ఉన్న ఎస్. యానాం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఈ విషయమై కేసు నమోదు చేసి అమలాపురం రూరల్ సి.ఐ. పి.వీరబాబు నేతృత్వంలో ఉప్పలగుప్తం ఎస్.ఐ. వెంకటేశ్వరరావు దర్యాప్తు చేస్తున్నారు.

# వార్డు పర్యటనలో చందన నాగేశ్వర్ నిర్ధారణ సమస్యలపై క్షేత్రస్థాయి సమీక్ష

**ఉమ్మడితూర్పుగోదావరి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త**

వైఎస్ఆర్సిపి రాష్ట్ర పచ్చదనం మరియు సుందరీకరణ కార్పొరేషన్ చైర్మన్ మరియు రాజమండ్రి రూరల్ కో ఆర్డినేటర్ చందన నాగేశ్వర్ స్థానిక ఈస్ట్ రైల్వే స్టేషన్ రోడ్డు, వీరభద్ర నగర్ లో పర్యటిస్తూమౌలిక సమస్యలను గురించి స్థానిక ప్రజలను అడిగి తెలుసుకున్నారు. ఈస్ట్ రైల్వేస్టేషన్ రోడ్డు వీరభద్ర నగర్ లో 30 అడుగుల రోడ్డులో 15 అడుగులు రోడ్డును వదిలేసి 15 అడుగులఅండర్ గ్రౌండ్ డ్రైనేజీ త్రవ్వి అలాగే వదిలేయడం వల్ల స్థానికులు తీవ్రమైన ఇబ్బందులు పడుతున్నారని తెలుసుకున్న చందన్ నాగేశ్వర్ సంబంధిత అధికారులతో మాట్లాడతానని హామీ ఇచ్చారు. . అక్కడ తవ్విన డ్రైనేజీలో పది అడుగులు నీరు నిల్వ ఉండటం వల్ల అక్కడ తీవ్రమైన దుర్గంధంతో, విపరీతమైన దోమలతో స్థానిక మహిళలు ఫిర్యాదు చేశారు. రైల్వే మెమో కార్ షీట్ గోడ పక్కన ఉన్న డ్రైనేజ్ మూసి వేయడం వల్ల ఆ మురిగి నీరు బయటకు పోవటానికి దారి లేదని స్థానికులు ఫిర్యాదు చేశారు . రైల్వే అధికారులతో పలు డ్రైనేజీ సమస్యలను పరిష్కరించేందుకు క్షేత్రస్థాయిలో సంబంధిత అధికారులతో మాట్లాడతానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర బీ.సీ కార్పొరేషన్ మాజీ చైర్మన్ పాలిక శ్రీను , రూపేష్ చంద్ర, ఈశ్వర్, జి రమణ, అర్జున్, కే నాని, ప్రకాష్, వి లక్ష్మి, ఏ లక్ష్మి, జి కుమారి, స్థానికులు తదితరులు పాల్గొన్నారు.



# డిసెంబరు 9వ తేదీన జాతీయ లోక్ అదాలత్: జిల్లా ప్రధాన న్యాయమూర్తి గంధం సునీత

**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త**

జిల్లా ప్రధాన న్యాయమూర్తి మరియు జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఛైర్మన్ గంధం సునీత శుక్రవారం వివిధ భీమా సంస్థల ప్రతినిధులు మరియు ఆ సంస్థల న్యాయవాదులతో సమావేశమయ్యారు. డిసెంబరు 9వ తేదీన జరగనున్న జాతీయ లోక్ అదాలత్ లో అధిక మొత్తంలో మోటారు వాహనాల యాక్సిడెంట్ కేసులను పరిష్కరించేందుకు, బాధితులకు తగు పరిహారం అందించేందుకు తీసుకోవాల్సిన చర్యల గురించి చర్చించారు. ఈ మేరకు పెండింగ్ లో ఉన్న మోటారు వాహనాల యాక్సిడెంట్ కేసులను గుర్తించి ఆ జాబితాను జిల్లా న్యాయ సేవాధికార సంస్థకు అందజేయాలన్నారు. త్వరలో నిర్వహించనున్న ముందస్తు లోక్ అదాలత్ సమావేశాల్లో భీమా సంస్థల వారు, యాక్సిడెంట్ కేసుల్లోని బాధితులు, ఇరు పక్షాల న్యాయవాదులు పాల్గొవాలని అన్నారు.



# ఏలేశ్వరంలో పలువురు టిడిపిలో చేరిక

**ఏలేశ్వరం(శంఖవరం) నవంబర్ 3 ప్రభాతవార్త**

నగర పంచాయతీ ఒకటో వార్డు పరిధిలో వైఎస్ఆర్సిపి మరియు ఇతర పార్టీలకు రాజీనామా చేసిన మహిళలు ,యువకులు....నియోజకవర్గ టిడిపి ఇంచార్జ్ సత్య ప్రభ రాజా సమక్షంలో టీడీపీ లో చేరారు. బత్తుల రాజబాబు నెమ్మది రామ్ కుమార్ ఆధ్వర్యంలో పార్టీలో చేరిన వీరందరికీసత్య ప్రభ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారుఈ సందర్భంగా సత్య ప్రభ మాట్లాడుతూ. పార్టీలో చేరిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు...అందరినీ మనస్ఫూర్తిగా స్వాగతిస్తున్నామని.. అందరూ తెలుగుదేశం పార్టీ కోసం. గెలుపు కోసం కృషి చేయాలని ఎలాంటి కష్టం వచ్చినా అండగా ఉంటామని ఆమె భరోసా ఇచ్చారు...ఏలేశ్వరం అభివృద్ధిని ఒకటో వార్డ్ నుండే ప్రారంభిస్తామని ఈ సందర్భంగా సత్య ప్రభ రాజా వారికి హామీ ఇచ్చారు..కార్యక్రమంలో టిడిపి శ్రేణులు మరియు జనసైనికులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు... కార్యక్రమంలో ఏలేశ్వరం మండల పార్టీ అధ్యక్షులు సూది అప్పలరాజు, ఏలేశ్వరం మున్సిపల్ కౌన్సిలర్ బొద్దిరెడ్డి గోపాలకృష్ణ, మూది నారాయణస్వామి, జనసేన మండల పార్టీ అధ్యక్షులు పెంటకోట మోహన్, కోణాల వెంకటరమణ, పెంద్ర శ్రీనివాస్, కోరాడ కృష్ణమోహన్, సామ%శీ%తుల శ్రీ రామ్మూర్తి.. బస్వా ప్రసాద్..అలార్కా రాజు, నూకతాటి ఈశ్వరుడు, పలివెల శ్రీనివాసు జగటాపు సూరిబాబు, కర్రి సుబ్బారావు, పలివెల వెంకటేశ్వరరావు,యాళ్ల జగదీశ్,చల్లా రాజు, సూతి తదితరులు పాల్గొన్నారు



# రూ.3.50 కోట్లు బి. టి రహదారి పనులను ప్రారంభించిన ఎమ్మెల్యే

**రాజవొమ్మంగి, నవంబరు 3, ప్రభాత వార్త**

శుక్రవారం అల్లూరి సీతారామరాజు జిల్లా రంపచోడవరం డివిజన్ రాజవొమ్మంగి మండలం ముంజవరప్పాడు గ్రామంలో లబ్బర్తి ఆర్ అండ్ బి రోడ్డు నుండి కింద్ర కాలనీ వరకూ 4కిలోమీటర్లు ఉపాధి హామీ 3 కోట్ల 50 లక్షలు నిధులతో గిరిజన ఇంజనీరింగ్ శాఖ పర్యవేక్షణ లో బి. టి రహదారి పనులకు రంపచోడవరం నియోజకవర్గ ఎమ్మెల్యే నాగులపల్లి ధనలక్ష్మి శంకుస్థాపన చేసి పనులను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మండల వైసీపీ కన్వీనర్ సింగిరెడ్డి రామకృష్ణ, ఎంపీపీ గోము వెంకటలక్ష్మి, దాట్ల వెంకటేష్ రాజు, సర్పంచ్ లు బూసరి సత్యనారాయణ, కొంగర మురళీకృష్ణ, ఆగూరి సుబ్బలక్ష్మి, మిరియాల గణిలక్ష్మీ, మిరియాల సత్యవతి, దాసరి నాగేశ్వరరావు, కింద్ర ఉపసర్పంచ్ కొక్కుల సూర్యారావు,, వైస్ ఎంపీపీ జుర్రా రాజేశ్వరి, ఎంపీటీసీలు సుంద్రు లోవలక్ష్మీ, అవుగడ్డ నిర్మలాదేవి, ఎంపీడీవో యల్. యాదగిరీశ్వరరావు, డి.ఈ గౌతమి , ఏపీవో సురేష్ కుమార్, ఏఈ వీరభద్రరావు, ఫీల్డ్ అసిస్టెంట్ గరిమళ్ళ నూకరత్నం, విద్యుత్ ఏఈ.బి. చిన్నబాబు, వైసిపి నేతలు బొడ్డు వెంకటరమణ, చీడిపల్లి అప్పారావు, జుర్రా జాన్ బాబు, నాగులపల్లి కుశరాజు, చింతలపూడి వెంకటరమణ, కనిగిరి దుర్గాప్రసాద్, బంటుపల్లి చంద్రరావు, చీడిపల్లి శాంతకుమారి, బండి పార్వతి, కాకర లక్ష్మి, కాకర చిన్నబ్బాయి, వెంకటేశ్వర్లు, నీలి అంజిబాబు, సతీష్, సచివాలయ ఉద్యోగులు, వలంటీర్లు, రాజవొమ్మంగి సీఐ షేక్ బాజీలాల్, ఎస్.హెచ్.ఓ తోర్లపాటి గోపినరేంద్రప్రసాద్, ఆధ్వర్యంలో పోలీసు బందోబస్తు విధులను నిర్వహించారు.



Print and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at 11-37, Morampudi, Rajamahendravaram-533 103. Phone : 2469407, 2469408. RNI No.64863/96, Editor : Damerla Sai Baba, Responsible for s election of News-under the PRB Act. Regd.: No.H/SD/337/09-11 Air Surcharge: Delhi : 40Ps

# మేడిగడ్డ డ్యాం నిర్మాణంలో నిర్లక్ష్యం



శుక్రవారం మీడియాతో మాట్లాడుతున్న బిజెపి ఎంపి, ఒబిసి మోర్చా జాతీయ అధ్యక్షుడు డా. లక్ష్మణ్

## ప్లానింగ్, డిజైన్, నాణ్యత, నిర్వహణ లోపాల వల్లే కుంగిన ప్రాజెక్టు పిల్లర్లు
## ప్రజల జీవితాలతో ముడిపడిన బ్యారేజ్ ఇది : బిజెపి ఎంపి డా. లక్ష్మణ్

**హైదరాబాద్, నవంబరు 3, ప్రభాతవార్త:** మేడిగడ్డ ప్రాజెక్టులో అడుగడుగునా లోపాలు కనిపిస్తున్నాయని, ప్లానింగ్, డిజైన్, నాణ్యతలేమి, నిర్వహణ లోపాల వల్లే పిల్లర్లు కుంగిపోయాయని ఒబిసి మోర్చా జాతీయ అధ్యక్షుడు డా.లక్ష్మణ్ అన్నారు. శుక్రవారం ఆయన మీడియాతో మాట్లా డారు. మేడిగడ్డ పిల్లర్ కుంగుబాటుపై డ్యామ్ సేఫ్టీ అథారిటీ కేంద్రానికి నివేదిక ఇచ్చిందన్నారు. పునాది కింద ఇసుక కొట్టుకుపోయి పిల్లర్లు బలహీన పడ్డాయన్నారు. ఫౌండేషన్ మెటీరియల్ పటిష్టత తక్కువ ఉండటం వల్లే పిల్లర్ కుంగుబాటుకు మరో కారణం అన్నారు. బ్యారేజీ ప్లానింగ్, డిజైన్ సరిగ్గా లేకపోవడం వైఫల్యం అని నివేదికి చెప్పిందన్నారు. డ్యామ్ నిర్వాహకుల నిర్లక్ష్యం వల్ల బ్యారేజీ బలహీన పడిందన్నారు. మేడిగడ్డ బ్యారేజీ ఒక బ్లాకులో ఉత్పన్నమైన సమస్య మొత్తం బ్యారేజీకే ముప్పు తెచ్చిందన్నారు. సమస్య పరిష్కరించే వరకు మొత్తం బ్యారేజీని ఉపయోగించే అవకాశం లేదన్నారు. మొత్తం బ్లాకులను పునాదుల నుంచి తొలగించి తిరిగి నిర్మించాలని సూచించిందని తెలిపారు. కాళేశ్వరం ప్రాజెక్టుకు సంబంధించి అధికారుల నుంచి 20 అంశాలపై కమిటీ సమాచారం కోరితే 12 అంశాలపై మాత్రమే సమాచారం ఇచ్చిందని, కమిటీ తన నివేదికలో పేర్కొందని లక్ష్మణ్ తెలిపారు. తెలుగు ప్రజల జీవితాలతో మేడిగడ్డ బ్యారేజీ ముడిపడి ఉందని, రూ.35వేల కోట్లతో ఉన్న వ్యయాన్ని కెసిఆర్ ప్రభుత్వం లక్ష కోట్లకు పెంచి నిర్మాణం చేపట్టారన్నారు.

కాళేశ్వరంతో లక్ష ఎకరాల పంటకు నీరందిస్తామని కెసిఆర్ వారి మంత్రులతో చెప్పారన్నారు. డ్యాంకు ఏమైనా జరిగితే కట్టిన సంస్థనే బాధ్యత భరిస్తుందని గతంలో తెలిపారన్నారు. కేంద్ర ప్రభుత్వం ఈ ప్రాజెక్టును జాతీయ ప్రాజెక్టుగా ప్రకటించలేదని, గతంలో కేంద్ర ప్రభుత్వంపై రాజకీయ విమర్శలు చేశారన్నారు. కెసిఆర్ ప్రభుత్వం తెలంగాణ ప్రజలకు క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు. తెలంగాణ ప్రజల జీవితాలకు, ఆర్థిక వ్యవస్థకు తీవ్ర నష్టాన్ని కలిగించే అంశం అన్నారు. సమస్య పూర్తిగా పరిష్కారం అయ్యేవరకు ఉపయోగించే అవకాశం లేదని నివేదికలో లేదన్నారు. రీ డిజైన్ పేరుతో కాళేశ్వరం ఎత్తిపోతల పథకం పేరు తెరమీదకు తీసుకుని వచ్చారన్నారు. మూడేళ్లలో కాళేశ్వరం అవినీతి కలలు ఒక్కొక్కటిగా బయటకు వస్తుందన్నారు. ఇరిగేషన్ మంత్రి తన పదవికి రాజీనామా చేసి తెలంగాణ ప్రజల ముందు తన చెంపలు వాయించుకోవాలన్నారు.

# రాష్ట్రంలో 28వ తేదీ నుంచి మూడు రోజులు వైన్స్, బార్లు మూసివేత

## నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు : ఎన్నికల కమిషన్

**హైదరాబాద్, నవంబరు 3, ప్రభాతవార్త:** తెలంగాణలో అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో మూడు రోజులపాటు మద్యం దుకాణాలు మూత పడనున్నాయి. ఈ నెల 28 నుంచి మూడు రోజులపాటు రాష్ట్రం మొత్తం మద్యం దుకా ణాలు, బార్లు మూసివేయాలని ఎన్నికల సంఘం ఆదేశాలు జారీ చేసింది. తెలంగాణలో ఈనెల 30న అసెంబ్లీ ఎన్నికలు జరుగనున్నాయి. ఈ నేపథ్యంలో 28,29,30 తేదీల్లో మూడు రోజుల పాటు వైన్స్ షాపులు, బార్లు మూసివేయాలని ఎన్నికల సంఘం ఆదేశాలు జారీ చేసింది. ఎవరైనా ఈ చర్యలను ఉల్లంఘించి నట్లయితే చర్యలు తప్పవని స్పష్టం చేసింది. తెలంగాణ అసెంబ్లీకి నవంబర్ 30న ఎన్నికలు జరుగనున్నాయి. డిసెంబర్ 3న ఫలితాలు వెలువడనున్నాయి. అసెంబ్లీ ఎన్నికలకు సంబంధించి శుక్రవారం నోటిఫికేషన్ విడుదలకావడంతో రాష్ట్రంలోని మొత్తం 119 నియోజకవర్గాలకు నామినేషన్ల దాఖలు ప్రక్రియ ప్రారంభమైంది. పలువురు అభ్యర్థులు తొలి రోజే నామినేషన్లు దాఖలు చేశారు. నవంబర్ 10 వరకు రోజూ ఉదయం 11 గంటల నుంచి మధ్యాహ్నం 3గంటల వరకు నామినేషన్లు దాఖలు చేయొచ్చు. ఈనెల 13న నామినేషన్ల పరిశీలన చేపట్టనుండగా, 15వ తేదీన అభ్యర్థులు తమ నామినేషన్లు ఉపసంహరించుకోవడానికి చివరితేదీగా నిర్ణయించారు.

# శబరిమలకు వెళ్లే భక్తులకు టిఎస్ఆర్టీసి ప్రత్యేక ప్యాకేజీ

**హైదరాబాద్, నవంబరు 3, ప్రభాతవార్త:** కేరళలోని ప్రముఖ పుణ్యక్షేత్రం శబరిమలకు వెళ్లే భక్తుల కోసం టీఎస్ఆర్టీసీ ప్రత్యేక ప్యాకేజీ ప్రకటించింది . అద్దె ప్రాతిపదికన సూపర్ లగ్జరీ బస్సులు సమకూర్చనున్నట్లు ప్రకటించింది. ఈ సూపర్ లగ్జరీ బస్సుల్లో ఇద్దరు మణికంఠ స్వాములు, ఇద్దరు వంట మనుషులు, సామాన్లు సర్దేందుకు ఓ వ్యక్తితో పాటు బస్సును బుక్ చేసిన గురుస్వామికి ఉచితంగా ప్రయాణించ డానికి అవకాశం కల్పించింది. సుశిక్షితులైన డ్రైవర్లతో, భద్రమైన ప్రయాణానికి టీఎస్ ఆర్టీసీ అవకాశం కల్పిస్తుందనీ, ఈ సూపర్ లగ్జరీ బస్సుల్లో టీవీ సౌకర్యం కూడా ఉందని పేర్కొంది. కాగా, శబరిమలకు ఒకటి కంటే ఎక్కువ బస్సులు బుక్ చేసిన గురుస్వామికి ఆ బస్సులపై రోజుకు రూ.300 కమీషన్ కూడా ఇవ్వనున్నట్లు ఆర్టీసీ ప్రకటించింది.

# కర్ణాటకకు తెలంగాణ పత్తి రైతుల క్యూ

**హైదరాబాద్, నవంబరు 3, ప్రభాతవార్త:** కర్ణాటకలో పత్తి ధరలు అధికంగా పలుకుతుండడంతో తెలంగాణలోని పలువురు రైతులు ఆ రాష్ట్రానికి క్యూ కడుతున్నారు. రాష్ట్రంలో పత్తి ధర తక్కువగా ఉండటంతో కర్ణాటకకు తలిస్తున్నారు. రాయచూర్ తదితర ప్రాంతాల్లో పత్తి ధర క్వింటాలుకు 7,800 రూపాయల నుండి 8,200 రూపాయల వరకూ ధర పలుకు తోంది. దీంతో రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల రైతులు పత్తిని ఆయా ప్రాంతాలకు తీసుకెళ్లి అక్కడే అమ్ముకునేందుకు ఆసక్తి చూపుతున్నారు. కాగా పత్తి చేతికి రావడంతో రైతులు దాన్ని అమ్ముకునందుకు కాటన్, జిన్నింగ్ మిల్లులను ఆశ్రయిస్తున్నారు. దీంతో వ్యాపారులు రేట్లు తగ్గించేశారు.

దసరా పండగ ముందు పత్తి ధర క్వింటాలుకు 7 వేల రూపాయల లోపే పలికింది. గత వారం రోజులుగా 7 వేల నుండి 7,200 రూపాయల వరకూ పత్తి వ్యాపారులు కొనుగోలు చేస్తున్నారు. తాజాగా క్వింటాలుకు మరో 170 రూపాయలు తగ్గించారని రైతులు వాపోతున్నారు. పెద్ద మొత్తంలో పంట దిగుబడి తగ్గడంతో గతం కన్నా పత్తి ధర పెరుగుతుందని ఆశించిన రైతులకు అంతకన్నా తక్కువ ధరలకు పడిపోవడంతో ఆందోళన చెందుతున్నారు. ఈ నేపథ్యంలో కర్నాటకకు పలువురు రైతులు పత్తిని తరించి అమ్ముకుంటున్నారు.



ఎన్నికల రిటర్నింగ్ అధికారికి నామినేషన్ పత్రాలు సమర్పిస్తున్న కాంగ్రెస్ అభ్యర్థి గడ్డం ప్రసాద్‌కుమార్

# తొలిరోజు నామినేషన్ వేసి బోణీచేసిన మాజీమంత్రి గడ్డం ప్రసాద్‌కుమార్

**వికారాబాద్, నవంబరు 3, ప్రభాతవార్త:** నామినేషన్ల ప్రక్రియ శుక్రవారం ప్రారంభం అయ్యింది. వికారాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ అభ్యర్థి, మాజీ మంత్రి గడ్డం ప్రసాద్‌కుమార్ తొలి రోజు రెండు సెట్లతో నామినేషన్ వేశారు. ముఖ్యనాయకులతో రిటర్నింగ్ అధికారి కార్యాలయానికి చేరుకుని నామినేషన్ దాఖలు చేశారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లా డుతూ, తాను అధికారంలోకి రాగానే చేవెళ్ల ఎంపీ రంజిత్‌రెడ్డి రూ.300 కోట్ల విలువైన దాన కుంభకోణం బయటికి తీస్తానని ఘాటుగా వ్యాఖ్యలు చేశారు. దాన కుంభకోణంలో వచ్చిన డబ్బులు ఎక్కడ పెట్టాలో తెలియక వికారాబాద్ నియోజకవర్గ ప్రజలకు పంచి ఓటర్లను ప్రలోభపెడుతున్నారని ఆరోపించారు. కోళ్ల దాన కుంభకోణం చేసిన డబ్బులను వికారాబాద్‌లో ఖర్చుపెడుతున్నడని, ఎన్నికల తర్వాత ఎంపీ ఉండరని, స్థానిక ఎమ్మెల్యే ఆనంద్ కనిపించడని మండిపడ్డారు. ఎన్నికల్లో గెలిస్తే సేవచేస్తాం... లేదంటే ఫాంహౌస్‌లో రెస్ట్ తీసుకుంటామని కేసీఆర్ ఇదివరకే చెప్పారని, కేసీఆర్ ఎక్కడ పడుకున్నా..మా అధినాయకుడు రేవంత్‌రెడ్డి వదలడని అన్నారు.

# కాళేశ్వరం వాస్తవాలు ప్రజల ముందు పెట్టాలి

## అన్నీ నేనే అనే సిఎం తీరుతోనే సమస్యలు
## అధికార దుర్వినియోగానికి ఈ ప్రాజెక్ట్ సాక్ష్యం
## రౌండ్‌టేబుల్ సమావేశంలో
## టిజెఎస్ అధ్యక్షుడు కోదండరాం, రిటైర్డ్ ఇంజనీర్లు



శుక్రవారం సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో నిర్వహించిన రౌండ్‌టేబుల్ సమావేశంలో మాట్లాడుతున్న టిజెఎస్ అధ్యక్షుడు ప్రొ. కోదండరామ్

**హైదరాబాద్, నవంబరు 3, ప్రభాతవార్త:** కాళేశ్వరం వాస్తవాలను సిఎం కెసిఆర్ ప్రజలముందు పెట్టాలని లేదంటే తామే బయటపెడుతామని అన్నీ నేనే అన్న ముఖ్యమంత్రి తీరుతోనే ప్రాజెక్ట్ ల్లో సమస్యలు నెలకొన్నాయని టిజెస్ అధ్యక్షులు కోదండరాం, పలువురు రిటైర్డ్ ఇంజనీర్లు అన్నారు. ఈమేరకు శుక్రవారం సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో జర్నలిస్టుల అధ్యయన వేదిక ఆధ్వర్యంలో 'కుంగుతున్న కాళేశ్వరం ప్రాజెక్టు బ్యారేజీలకు పరిష్కార ఆర్గాలు ఏమిటీ? అనే అంశంపై రౌండ్‌టేబుల్ సమావవేశం నిర్వహించారు. దీనికి కోదండరాంతోపాటు ప్రొఫెసర్ రమేష్‌రెడ్డి, రిటైర్డ్ ఇంజనీర్లు నర్సింహ్మారావు, రంగారెడ్డి, రఘుమారెడ్డి, శ్యాంప్రసాద్‌రెడ్డి తదితరులు హాజరై ప్రసంగించారు. ఈ సందర్భంగా కోదండరాం మాట్లాడుతూ కాళేశ్వరం ప్రాజెక్టుడ్యాం సేఫ్టీ రిపోర్టును వెంటనే బయటపెట్టి ..ప్రాజెక్ట అద్భుతాలపై రాష్ట్ర ప్రభుత్వం తన ప్రగల్బాలు ఆపాలన్నారు. గిన్నిస్ రికార్డుల కోసమే ఈప్రాజెక్ట కట్టారని దీనిపై సమగ్ర విచారణ జరగాలన్నారు. శ్రీశైలం, నాగార్జునసాగర్, దేవాదుల ప్రాజెక్టులు ధృఢంగా ఉంటే కాళేశ్వరం ప్రాజెక్టు ఒక్కటే ఎందుకు విమర్శలపాలువుతుందో సమాధానం చెప్పాలని కోదండరాం ప్రశ్నించారు. రిటైర్డ్ ఇంజనీర్ శ్యాంప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ కాళేశ్వరం ప్రారంభించి నాలుగేళ్లు అవుతున్నా ఇప్పటివరకు పరిశీలన చేయలేదన్నారు. దీనిపై రెక్టిఫికేషన్ చేయించాలని వాటర్‌ఫ్లో కంటీన్యూటీ ఉన్నచోటే బ్యారేజీ నిర్మించాలన్నారు. రిటైర్డ్ ఇంజనీర్ రఘుమారెడ్డి మాట్లాడుతూ కాళేశ్వరం ప్రాజెక్టు సర్వేనే సరిగ్గా చేయలేదని అనవసరంగా ఎల్అండ్‌టి నిందించడం తగదన్నారు. ప్రాణహిత -చేవెళ్ల ప్రాజెక్టును పక్కన పెట్టి కాళేశ్వరం ఎందుకు కట్టారో సిఎం సమాధానం చెప్పాలన్నారు. కాళేశ్వరంప్రాజెక్టు రికార్డులు సీజ్‌చేసి బాధ్యులైన ఇంజనీర్లు, అధికారులను జైల్లో పెట్టాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ జర్నలిస్టు పాశం యాదగిరి, విజయ సారథిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఇద్దరు జూనియర్ సివిల్ జడ్జీల బదలీలు

## ఉత్తర్వులు జారీ

**హైదరాబాద్, నవంబరు 3, ప్రభాతవార్త:** ఇద్దరు జూనియర్ సివిల్ జడ్జీలను బదలీ చేస్తూ హైకోర్టు రిజిస్ట్రార్ ఉత్తర్వులు జారీ చేశారు. మంచిర్యాల జూనియర్ సివిల్ జడ్జిగా పని చేస్తున్న పి రవి ని మంచిర్యాల జూనియర్ సివిల్ జడ్జిగా బదలీ చేశారు. అంతేగాక ఫస్ట్ అదనపు జూనియర్ సివిల్ జడ్జి (జువెనైల్ కోర్టు)గా అదనపు బాధ్యతలు నిర్వహించాలని ఉత్తర్వులో పేర్కొన్నారు. అక్కడ పని చేస్తున్న సి సంపత్‌ను మంచిర్యాల జూనియర్ సివిల్ జడ్జిగా బదలీ చేశారు. ఆయన కూడా ఫస్ట్ అదనపు జూనియర్ సివిల్ జడ్జిగా (జువెనైల్ కోర్టు) అదనపు బాధ్యతలు చేపట్టాలని ఉత్తర్వులో రిజిస్ట్రార్ సూచించారు.

# ప్రధాని నరేంద్రమోడీ బిసిలకు ఏ న్యాయమూ చేయలేదు

## కాంగ్రెస్ సీనియర్ నేత విహెచ్

**హైదరాబాద్, నవంబరు 3, ప్రభాతవార్త:** ప్రధాన మంత్రి నరేంద్రమోడి బిసిలకు ఏం న్యాయం లేదని కాంగ్రెస్ సీనియర్ నేత వి.హనుమంతరావు అన్నారు. శుక్రవారం గాంధీభవన్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడారు. సోనియాగాంధీ బిసిలకు రిజర్వేషన్లు ఇవ్వడం వల్ల ఐఐటి, ఐఐఎంల రిజర్వేషన్‌లలో వేలాది మందికి లబ్ది జరిగిందన్నారు. రాహుల్‌గాంధీ బిసిలకు న్యాయం చేయాలని లేఖ రావారు. కుల, గణణ చేయాలని రాహుల్‌గాంధీ లేఖలో పేర్కొన్నారు. బిజెపి బిసి సిఎం అన్నారు. బిసి గర్జన అంటున్నారు. బిసిలకు ఇంత కాలం న్యాయం చేశారన్నారు. కాంగ్రెస్ పార్టీ ఒక్కటే బిసిలకు న్యాయం చేస్తుందన్నారు. కేవలం ఓట్ల కోసమే బిజెపి బిసి జపం చేస్తుందన్నారు. బిసిలు బిజెపిని ఎన్నడూ నమ్మడం లేదన్నారు.

# సిఎమ్మార్ ధాన్యం 1,190 బస్తాల అక్రమ రవాణా

**హైదరాబాద్, నవంబరు 3, ప్రభాతవార్త:** తెలంగాణ నుండి కర్నాటక రాష్ట్రానికి అక్రమంగా తరలిస్తున్న సిఎమ్మార్ ధాన్యాన్ని అధికారులు పట్టుకు న్నారు. రాష్ట్రంలోని వనపర్తి నుండి కర్నాటకలోని రాయచూర్‌కు లారీల్లో 1,190 బస్తాల సిఎమ్మార్ ధాన్యాన్ని తరలిస్తున్నట్లు వచ్చిన సమాచారంతో అధికారులు దాడులు జరిపి వాటిని స్వాధీనం చేసుకున్నారు. వనపర్తి జిల్లాలోని చిట్యాల వద్ద ఒక కోళ్ల ఫారంలో నిల్వ ఉంచిన సిఎమ్మార్ ధాన్యాన్ని ఒక లారీలో 565 బస్తాలు, మరో లారీలో 625 బస్తాలు వేసుకుని రాయచూర్‌కు తరలిస్తున్నారు. ఈ ధాన్యాన్ని ప్రభుత్వ బస్తాల్లో నింపి అక్రమ రవాణా చేస్తున్నారు. ఒక రైస్ మిల్లులో ఈ ధాన్యాన్ని దళారి ఒకరు కొనుగోలు చేసి మరో వ్యక్తికి వాటిని విక్రయించారు. ఈ నేపథ్యంలో వాటిని తరలిస్తుండగా అధికారులు పట్టుకున్నారు.

# మేడారం జాతరకు చురుకుగా ఏర్పాట్లు

## రూ.75 కోట్లతో ప్రతిపాదనలు

**హైదరాబాద్, నవంబరు 3, ప్రభాతవార్త:** వచ్చే ఏడాది ఫిబ్రవరిలో నిర్వహించనున్న మేడారం సమ్మక్క, సారలమ్మ జాతరకు ఏర్పాటు జరుగుతున్నాయి. ఈ జాతర నిర్వహణకు 75 కోట్ల రూపాయలతో రాష్ట్ర ప్రభుత్వానికి ఇప్పటికే ప్రతిపాదనలు అందాయి. గత ఏడాది కూడా మేడారం జాతరకు రాష్ట్ర ప్రభుత్వం 75 కోట్ల రూపాయలను కేటాయించింది. అలాగే వచ్చే జాతరకు సంబంధించి మేడారంలో అభివృద్ధి పనులు చేపట్టేందుకు, మౌలిక సదుపాయాలను కల్పించేందుకు ఈ మొత్తం అవసరమని జిల్లా యంత్రాంగం ప్రతిపాదించింది. భక్తులకు తాగు నీరు, పారిశుద్ధ్య కార్యక్రమాల నిమిత్తం అత్యధికంగా 14.74 కోట్ల రూపాయలు, శాంతి భద్రతల పరిరక్షణ, భద్రతా ఏర్పాట్లను మెరుగుపరచేందుకు 10.50 కోట్ల రూపాయలు, గిరిజన సంక్షేమ శాఖ ఇంజనీరింగ్ విభాగానికి 8.28 కోట్ల రూపాయలు, జిల్లా పంచాయితీ అధికారి 7.85 కోట్ల రూపాయలు, నీటి పారుదల శాఖ 6.11 కోట్ల రూపాయలు, రెవెన్యూ 5.25 కోట్ల రూపాయలు పంచాయితీరాజ్ శాఖ 4.35 కోట్ల రూపాయలు, విద్యుత్ శాఖ నుండి 4 కోట్ల రూపాయలు, రోడ్లు, భవనాల వాఖ నుండి 2.80 కోట్ల రూపాయలు, ఆర్టీసీ 2.25 కోట్ల రూపాయలు, రెవెన్యూ శాఖ 1.50 కోట్ల రూపాయలు, వైద్య, ఆరోగ్య శాఖ 1 కోటి రూపాయలు, సమాచార, పౌరసంబంధాల శాఖ 50 లక్షల రూపాయలు, పర్యాటక శాఖ 50 లక్షల రూపాయలు, పశు సంవర్ధక శాఖ 30 లక్షల రూపాయలు, మత్స్య శాఖ 24 లక్షల రూపాయలు, ఐసిడిఎస్ 23 లక్షల రూపాయలు, అగ్నిమాపక శాఖ 20 లక్షల రూపాయలు, అటవీ శాఖ 20 లక్షల రూపాయలు, ఎక్సైజ్ శాఖ 20 లక్షల రూపాయలను ప్రతిపాదించాయి.

# యాసంగి విత్తన రాయితీలకు మంగళం

**హైదరాబాద్, నవంబరు 3, ప్రభాతవార్త:** తెలంగాణలో విత్తనాలకు ఇచ్చే రాయితీలకు వ్యవసాయ శాఖ మంగళం పాడింది. దీంతో రానున్న యాసంగి సీజనులో రైతులకు విత్తనాల కొనుగోలు తలకుమించిన భారంగా పరిణమించనుంది. రానున్న యాసంగి సీజనులో కందులు, పెసలు, మినుములు, సోయాబీన్, మొక్కజొన్న, వేరుశెనగ, పొద్దుతిరుగుడు తదితర పంటలకు సంబంధించిన విత్తన సబ్సిడీని అధికారులు ఎత్తివేశారు. ఇప్పటికే గత కొన్నేళ్లుగా వివిధ పంటల విత్తనాలకు సబ్సిడీని వ్యవసాయ శాఖ అమలు చేయడం లేదు. గతంలో ఆగ్రోస్ సంస్థ కార్యాలయాల ద్వారా రాయితీపై వేరుశెనగ తదితర విత్తనాలను సబ్సిడీపై రైతులకు సరఫరా చేసేవారు. దీనికి వ్యవసాయ శాఖ 33 శాతం సబ్సిడీని అమలు చేసేది. ఇందువల్ల బహిరంగ మార్కెట్‌లో కిలో విత్తనాలు 95 రూపాయలు ఉంటే సబ్సిడీ పోను రైతులు మిగిలిన 40 రూపాయలను మాత్రమే చెల్లించేవారు. అలాగే సోయాబీన్ విత్తనాలకు సైతం రాయితీని ఎత్తివేయడంతో ఆ పంటను సాగు చేయాలంటే రైతులకు పెను భారంగా తయారైంది. ఇక వచ్చే యాసంగి నుండి మరిన్ని పంటలకు సంబంధించిన విత్తనాల రాయితీని సంబంధిత అధికారులు పూర్తిగా రద్దు చేశారు. ఈ నేపథ్యంలో బహిరంగ మార్కెట్‌లో అధిక ధరలకు ఆయా పంటల విత్తనాలను రైతులు కొనుగోలు చేయాల్సిన పరిస్థితి ఏర్పడింది.

# నకిలీ ఆలూ విత్తనాలతో నష్టపోయిన రైతులు

## బాధ్యత తమది కాదంటున్న వ్యవసాయ, ఉద్యాన అధికారులు

**హైదరాబాద్, నవంబరు 3, ప్రభాతవార్త:** రాష్ట్రంలో నకిలీ విత్తనాలతో పలువురు రైతులు నష్టపోయారు. స్వల్పకాలిక పంట, నీటి తడులు అంతగా అవసరం ఉండకపోవడంతో తెలంగాణలోని పలు ప్రాంతాల రైతులు ఆలుగడ్డను సాగు చేసేందుకు మొగ్గు చూపారు. ఇందులో భాగంగా మెదక్ తదితర జిల్లాల్లో పలువురు రైతులు ఆలుగడ్డను సాగు చేస్తున్నారు. ఈ నేపథ్యంలో కొందరు అక్రమార్జనపరులు నకిలీ విత్తనాలను రైతులకు అంటగట్టారు. సంగారెడ్డి జిల్లా ఝరాసంగం మండలం పరిధిలోని పలువురు ఆలుగడ్డ సాగు చేస్తున్న రైతులు నకిలీ విత్తనాలతో మోసపోయారు. విత్తనాలు వేసి నెలలు గడుస్తున్నా ఎలాంటి ఫలితం లేకపోవడంతో ఆందోళన చెందుతున్నారు. కొందరు రైతులు అయితే ఆలుగడ్డ విత్తనాలతో ప్రయోజనం కనిపించక ఆ భూములను దున్నివేస్తున్నారు. ఆలుగడ్డ విత్తనాలు వేయడానికి ఎకరానికి సుమారు 35 వేల రూపాయల వరకూ ఖర్చు పెట్టిన రైతుల పరిస్థితి ఇప్పుడు దయనీయంగా తయారైంది. కొందరు రైతులు అధికారులకు ఫిర్యాదు చేస్తే వ్యవసాయ, ఉద్యాన శాఖ అధికారులు తమకు సంబంధం లేదంటే తమకు ఏం సంబంధమని రెండు శాఖల అధికారులు ఒకరిపై ఒకరు నెపం వేసుకుని తప్పించుకుంటున్నట్లు రైతులు విమర్శిస్తున్నారు. ఆలుగడ్డ సాగు తమ పరిధిలోకి రాదని, హార్టికల్చర్ పరిధి లోకి వస్తుం దని, సంబంధిత అధికారులను సంప్రదించాలని వ్యవసాయశాఖ అధికారులు చెబుతున్నారు. అయితే ఇదే విషయంపై ఆలుగడ్డ విత్తనాలను తాము సరఫరా చేయలేదని అంటున్నారు. ఆలుగడ్డ విత్తనాల పరిశీలన బాధ్యత వ్యవసాయ అధికారులపై ఉంటుందని చెబుతున్నారు. దీంతో నకిలీ విత్తనాలపై పట్టిం చుకునే దిక్కులేదని పలువురు రైతులు ఆరోపిస్తున్నారు.



సమావేశంలో ప్రసంగిస్తున్న జాజుల శ్రీనివాస్‌గౌడ్

# రాజకీయాలను భ్రష్టు పట్టిస్తున్న ఘనత ప్రధాన పార్టీలదే

## బిసి సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్‌గౌడ్

**హైదరాబాద్ (ధర్నాచౌక్), నవంబరు 3, ప్రభాతవార్త:** ప్రజాసేవ చేసే వారికి టిక్కెట్లు ఇవ్వకుండా కేవలం డబ్బు ఉన్న వ్యాపారులకు, కబ్జాదారులకు టిక్కెట్లు ఇచ్చి, నేటి రాజకీయాలను భ్రష్టు పట్టిస్తున్న ఘనత మన ప్రధాన పార్టీలదేనని బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనివాస్ గౌడ్ ఆరోపించారు. శుక్రవారం దోమలగూడలోని బీసీ సంక్షేమ సంఘం కార్యాలయంలో ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ తెలంగాణలో జరుగుతున్న అసెంబ్లీ ఎన్నికలలో ఏనాడూ ప్రజలకు సేవ చేయని నాయకులకు టిక్కెట్లు ఇచ్చారు కానీ సామాజిక ఉద్యమకారులకు, మేధా వులకు టిక్కెట్లు ఏ రాజకీయ పార్టీ కూడా ఇవ్వ లేదని ఆవేదన వ్యక్తం చేశారు.

మొదటి నుండి బీసీలకు 60 టిక్కెట్లు ఇవ్వాలని, బీసీ ముఖ్య మంత్రిని చేయాలని మేము పోరాడుతూ ఉంటే ఒక్క బీజేపీ తప్ప మిగతా ఏ పార్టీ కూడా బీసీ లకు న్యాయం చేయలేదని ధ్వజమెత్తారు.

రా బోయే ఎన్నికలలో ఏపార్టీకి మద్దతు ఇవ్వాలి, ఏ పార్టీని గెలిపించాలి, రాజకీయాలను ఎలా ప్రక్షా ళన చేయాలి అనే అంశాలపై ఈ నెల 5వతేదీ హైదరాబాద్‌లోని హోటల్ అశోకాలో బీసీల రాజకీయ మేధోమథనం నిర్వహిస్తున్నామని తెలిపారు.

# ఒకే పవర్ ఎక్స్ఛేంజీ, ఒకే రేటు

## సెంట్రల్ ఎలక్ట్రిసిటీ రెగ్యులేటరీ అథారిటీకి కేంద్రం సూచన

**హైదరాబాద్, నవంబరు 3, ప్రభాతవార్త:** దేశంలోని ఒకే పవర్ ఎక్స్ఛేంజీ, ఒక్కటే రేటు ఉండేలా చర్యలు తీసుకోవాలిన కేంద్రం సూచించింది. ఇందుకుగాను పవర్ ఎక్స్ఛేంజీలను ఒకే గొడుగు కిందికి తీసుకురావాలని సెంట్రల్ ఎలక్ట్రిసిటీ రెగ్యులేటరీ అథారిటీ (సిఇఆర్‌సి)కి కేంద్రం సూచించింది. లదేశంలోని అన్ని ప్రాంతాలు ఇప్పటికే కలిసి ఉన్నాయని, ఇప్పటికే ఒకే మార్కెట్, ఒకే ధర ఉందని తెలిపింది. ఈ నేపథ్యంలో పవర్ ఎక్స్ఛేంజీలను కూడా కలపాల్సిన అవసరం ఉందని, ఆ దిశగా ఏర్పాట్లు చేయాలని కేంద్ర విద్యుత్ మంత్రిత్వ శాఖ పేర్కొంది. దేశంలోని బహుళ పవర్ ఎక్స్ఛేంజీలను కలిపే ప్రక్రియను ప్రారంభించాలని తాజాగా ఆదేశాలు జారీ చేసింది.

ఇది ట్రేడింగ్ ఫ్లాట్ ఫారమ్‌ల వద్ద విద్యుత్ ధర ఆవిష్కరణలో ఏకరూపతను నిర్ధారించడానికి ప్రయత్నించే విధానానికి అవకాశం ఏర్పడుతుంది. ప్రభుత్వం దేశంలో మూడు పవర్ ఎక్స్ఛేంజీలు ఉన్నాయి. వీటిలో ఇండియన్ ఎలక్ట్రిసిటీ ఎక్స్ఛేంజ్ (ఐఇఎక్స్), పవర్ ఎక్స్ఛేంజ్ ఆఫ్ ఇండియా (పిఎక్స్ఐఎల్), హిందుస్తాన్ పవర్ ఎక్స్ఛేంజ్ (హెచ్‌పిఎక్స్) ఉన్నాయి. ప్రస్తుతం ప్రతీ ఎక్స్ఛేంజీలో రాష్ట్రాల విద్యుత్ పంపిణీ సంస్థలైన కొనుగోలుదారులు, విద్యుత్ ఉత్పత్తి సంస్థలైన (జెన్‌కో) విక్రేతలు కరెంటుకు సంబంధించిన లావాదేవీలను నిర్వహిస్తున్నాయి. అంతేకాకుండా వేటికవే వివిధ రేట్లకు విద్యుత్‌ను విక్రయిస్తున్నాయి.

కొన్ని ఎక్కువ, మరికొన్ని తక్కువ ఇలా ఒక రేటు లేకుండా విద్యుత్ విక్రయాలు చేస్తున్నాయి. ఈ పవర్ ఎక్స్ఛేంజీలన్నింటినీ ఒకే చోటకు చేర్చడం ద్వారా విద్యుత్ ధరలు ఒకే రీతిన ఉంటాయని కేంద్ర విద్యుత్ మంత్రిత్వ శాఖ అధికారులు చెబుతున్నారు.

# నెల్లూరు ఫుడ్ కంట్రోల్ కార్యాలయంలో ఏసిబి దాడులు



**నెల్లూరు క్రైమ్, నవంబర్ 3, ప్రభాతవార్త** శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు నగరంలోని అసిస్టెంట్ ఫుడ్ కంట్రోలర్ కార్యాలయంలో అవినీతి నిరోధక శాఖ అధికారులు ఆకస్మికంగా తనిఖీలు నిర్వహించారు. ఫుడ్ లైసెన్స్‌ల జారీలో అసిస్టెంట్ ఫుడ్ కంట్రోలర్ వెంకటేశ్వరరావు అవినీతికి పాల్పడినట్లు ఆరోపణలు వెల్లువెత్తడంతోనే తనిఖీలు నిర్వహిస్తున్నట్లు సమాచారం. కార్యాలయంలోని పలు రికార్డులను స్వాధీనపరుచుకున్న అవినీతి నిరోధక శాఖ అధికారులు. అసిస్టెంట్ కంట్రోలర్ కార్యాలయ సిబ్బంది నుండి పలు వివరాలను ఆరా తీస్తూ.. క్షుణ్ణంగా తనిఖీలు చేస్తున్నారు. అయితే అసిస్టెంట్ ఫుడ్ కార్యాలయంలోనే కాక, కార్యాలయ సిబ్బంది వాహనాలను సైతం తనిఖీ చేయడం చర్చనీయాంశంగా మారింది. ఏసీబీ దాడుల నేపథ్యంలో కార్యాలయంలో పలు ఉద్యోగులు కూడా సైతం బెంబేలెత్తిపోయి పరుగులు తీశారు. సోదాల్లో ఏసీబీ డీఎస్పీతో పాటు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# తిరుపతి-కదిరిదేవరపల్లి రైలు గుంతకల్లు వరకు

**గుంతకల్లు రైల్వే, నవంబర్ 3 ప్రభాతవార్త** రాయలసీమ జిల్లా మీదుగా తిరుపతి- కదిరి దేవరపల్లి-తిరుపతిల మధ్య తిరిగే రైలు సర్వీసులను శుక్రవారం నుంచి రద్దు చేసిన ప్రత్యేక ఎక్స్‌ప్రెస్‌ను, ప్రయాణికుల సౌకర్యార్థం తిరుపతి-గుంతకల్లు-తిరుపతి మధ్య నడుపుతున్నట్లు రైల్వే వర్గాలు తె లిపాయి. నైరుతి రైల్వే హుబ్లీ డివిజన్ పరిధిలో జరుగుతున్న రైల్వే అభివృద్ధి పనుల కారణంగా గుంతకల్లు-చిక్‌జాజూర్-గుంతకల్లు మధ్య తిరిగే నెంబర్ 07586/85 ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ రైళ్లతోపాటు, తిరుపతి- కదిరి దేవరపల్లి-తిరుపతి మధ్య తిరిగే నెంబర్ 07589/90 ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ రైలు సర్వీసులను శుక్రవారం నుంచి రద్దు చేసిన విషయం పాఠకులకు విధితమే. ఈ విషయమై శుక్రవారం వార్త పత్రిక మెయిన్ ఎడిషన్‌లో నేటి నుంచి కొన్ని రైళ్ల రద్దు-ప్రయాణికులకు తప్పని ఇబ్బందులు శీర్షిక వార్తాంశం ప్రచురితమైన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో తిరుపతి-కదిరిదేవరపల్లి-తిరుపతిల మధ్య రద్దు చేసిన నెంబర్ 07589/90 ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ రైలు సర్వీసులను గుంతకల్లు-కదిరిదేవరపల్లి-గుంతకల్లు మధ్య పాక్షికంగా రద్దు చేసి, తిరుపతి-గుంతకల్లు-తిరుపతిల మధ్య డిసెంబర్ 1 వరకు నడుపుతున్నట్లు రైల్వే వర్గాలు పేర్కొన్నాయి.

# భార్యను గొడ్డలితో నరికి చంపిన భర్త

**మణుగూరు క్రైమ్, ప్రభాతవార్త, నవంబర్03:** భార్యను భర్త గొడ్డలితో నరికి చంపిన సంఘటన శుక్రవారం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు మండలంలో చోటుచేసుకుంది. పోలీసులు, స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం మణుగూరు మండల సమితిసింగారన గ్రామానికి చెందిన గడ్డికొప్పుల రాములు, అతని భార్య మంగతాయారు(60) వీరి ఇరువురు మధ్య తరుచూ గొడవలు జరుగుతున్నాయి. ఈ నేపథ్యంలో గురువారం రాత్రి వీరి ఇద్దరి మధ్య గొడవ జరగడంతో అగ్రహంతో రాములు శుక్రవారం ఉదయం తన భార్య మంగతాయారును గొడ్డలితో మెడ భాగంపై నరకడంతో అక్కడికక్కడే మృతి చెందింది. తన భార్యను హత్య చేసానని నిందితుడు స్థానిక పోలీస్ స్టేషన్‌లో లొంగిపోయాడు. పక్కనే నివాసం ఉంటున్న కొడుకు స్థానిక పోలీసులకు సమాచారం ఇవ్వడంతో మణుగూరు సీఐ ఏ.రమాకాంత్ తన సిబ్బందితో కలిసి ఘటనా స్థలాన్ని పరిశీలించి కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.



వరుణ్‌రాజ్ పుచ్ఛా (ఫైల్)

# దాడి నివేదికలు కలవరానికి గురిచేశాయి

## ఖమ్మం విద్యార్థి పరిస్థితిపై అమెరికా స్పందన

**వాషింగ్టన్, నవంబరు 3:** తమ దేశంలో భారత విద్యార్థిపై జరిగిన దాడి పట్ల అమెరికా తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేసింది. అతడు త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించింది. ఈ మేరకు అమెరికా విదేశాంగ విభాగం ప్రతినిధి మీడియాతో మాట్లాడారు. అమెరికాలోని ఇండియానా రాష్ట్రంలోని ఓ విశ్వవిద్యాలయంలో ఖమ్మం జిల్లా మామిళ్లగూడేనికి చెందిన పుచ్ఛా వరుణ్‌రాజ్ ఎంఎస్ చదువుతూ పార్ట్‌టైం జాబ్ చేస్తున్నాడు. మంగళవారం జిమ్ నుంచి ఇంటికి వెళ్తుండగా ఒక దుండగుడు కత్తితో కణతపై పొడిచాడు. మంగళవారం ఈ విషయం వెలుగులోకి వచ్చింది.
ఈ ఘటనలపై వెంటనే స్థానికులు పోలీసులకు సమాచారం ఇవ్వడంతో వారు అక్కడికి చేరుకుని వరుణ్‌ను ఆసుపత్రికి తరలించారు. లూథరన్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న అతడు ఇంకా కోమాలోనే ఉన్నాడు. లైఫ్ సపోర్టుపై ఉంచి చికిత్స అందిస్తున్నారు. తీవ్రమైన నరాల బలహీనత ఏర్పడి ఎడమవైపు పాక్షిక వైకల్యం బారినపడే అవకాశం ఉన్నట్లు వైద్యులు చెబుతున్నారు. ఈ ఘటనపై అమెరికా విదేశాంగ ప్రతినిధి మాట్లాడుతూ, 'భారత విద్యార్థి వరుణ్‌రాజ్ పుచ్ఛాపై జరిగిన క్రూరమైన దాడి ఘటన నివేదికలు తీవ్రంగా కలవరపెడుతున్నాయి.

# 'పదవులకోసం బిజెపిలో చేరి పార్టీని తాకట్టుపెడుతున్న పురందేశ్వరి'

**విశాఖపట్నం, నవంబర్ 3, ప్రభాతవార్త :** పురందేశ్వరి పదవులకోసం బిజెపిలో చేరి ఆ పార్టీని టిడిపికి తాకట్టుపెట్టడానికి పనిచేస్తున్నారే కానీ ఆమెకు తన పార్టీపై ప్రేమ, అభిమానం లేవు, మొదట టిడిపి...తర్వాత ఎన్టీఆర్ టిడిపి, తర్వాత బిజెపి, మళ్లీ కాంగ్రెస్...మళ్లీ బిజెపి..ఇలా వరుసగా నాలుగుసార్లు పార్టీలు మారిన చరిత్ర పురందేశ్వరీదని రాజ్యసభ సభ్యుడు విజయసాయిరెడ్డి పేర్కొన్నారు. బిజెపిలో చేరిన తర్వాతైనా ఆమె వల్ల ఒక్క ఓటు అయినా అదనంగా పార్టీకి వచ్చిందా అంటే..ఇంకా పార్టీ ఓట్లను టిడిపికి మళ్లించారనే చెప్పాల్సి ఉంటుంది. ఎయిర్ ఇండియా ఇండిపెండెంట్ డైరెక్టర్‌గా కేంద్రంలో ఒక భాధ్యతాయుతమైన పదవిలో ఉండి ఆ విమానయాన సంస్థ నమ్మకం విషయంలో మీరు మధ్యర్తిత్వం చేసి ఆ సంస్థ నుంచిముడుపులు తీసుకున్నది వాస్తవం కాదా? అని ఆయన ప్రశ్నించారు. మీ నిజాయితీని నిరూపించుకోవడానికి సిబిఐ విచారణకు సిద్ధమేనా? ఆ మేరకు కేంద్రానికి రాయగలరా? అన్నారు. ఎపిలో మద్యం స్కాం అంటు ఆరోపణలు చేసి, మీరు మీ కుటుంబసభ్యులు మద్యం సిండికేట్ బ్రోకర్లతో మీ భర్త వెంకటేశ్వరరావు, మీ కుమారుడు హితేష్, గీతం భరత్ బేరాలాడి ముడుపులు తీసుకున్నది నిజంకాదా? అన్నారు. హైదరాబాద్ ఫైనాన్సియల్ డిస్ట్రిక్ట్‌లో అత్యంత ఖరీదైన విల్లాను ఎలా నిర్మిస్తున్నారు? ఆ విల్లాకు సొమ్ములు పెడుతున్నది ఎవరు? అని ఎంపి విజయసాయిరెడ్డి పురందేశ్వరిని ట్విట్టర్‌లో ప్రశ్నించారు.

# ఎన్.కొత్తపల్లిలో తుప్పలలో పసిబిడ్డ

**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో, నవంబర్ 3, ప్రభాతవార్త:** ఓ పసిబిడ్డను తుప్పలలో వదిలి వెళ్లిన ఓదుచ్చెర్య ఉప్పలగుప్తం మండలం ఎన్.కొత్తపల్లి నల్లావారిపేటలో చోటుచేసుకుంది. గ్రామ శివారులో ఉదయాన్నే తుప్పలలో ఏడుస్తున్న ఒక చంటి బిడ్డను గ్రామస్థులు గుర్తించారు. ఆ పసిబిడ్డ ఆడపిల్ల. ఆ బిడ్డ జన్మించి బహుశా ఒక రోజు కావచ్చునని భావిస్తున్నారు. స్థానికులు ఈ విషయాన్ని వెంటనే స్థానిక ఎఎన్ఎంకి, పోలీస్ స్టేషన్‌కి సమాచారమందించారు. పసిబిడ్డను స్థానికుల సహాకారంతో దగ్గరలో ఉన్న ఎస్. యానాం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.
ఈ విషయమై కేసు నమోదు చేసి అమలాపురం రూరల్ సిఐ పి.వీరబాబు నేతృత్వంలో ఉప్పలగుప్తం ఎస్సై వెంకటేశ్వరరావు దర్యాప్తు చేస్తున్నారు.

# దుర్గమ్మ సేవలో మంత్రి రోజా



మంత్రి రోజాకు శ్రీ అమ్మవారి ప్రసాదాలు అందజేస్తున్న ఇఓ

**ఇంద్రకీలాద్రి, నవంబర్ 3, ప్రభాతువార్త' :** బెజవాడ దుర్గమ్మ ఆలయంలో ఈ ఏడాది దసరా ఉత్సవాలు విజయవంతంగా నిర్వహించిన సందర్భంగా రాష్ట్ర ఉపముఖ్యమంత్రి, దేవదాయ శాఖ మంత్రి కొట్టు సత్యనారాయణను శుక్రవారం సత్కరించారు. ఆలయ ఇఓ కెఎస్ రామారావు, ఇంజనీర్లు కెవిఎస్ కోటేశ్వరరావు, లింగం రమాదేవిలు మంత్రిని మర్యాద పూర్వకంగా కలిసి ఉత్సవాలు విజయవంతం చేయడానికి ఆయన చేసిన సహకారాన్ని అభినందించారు. ఈ సందర్భంగా ఆలయ వేదపండితులు వేదాశీర్వచనం అందించగా ఇఓ మంత్రికి శ్రీ అమ్మవారి చిత్రపటం, శేషవస్త్రం, ప్రసాదములను అందజేశారు. దుర్గమ్మ ఆలయంలో ఇఓ కెఎస్ రామారావు, చైర్మన్ ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. ఓం టర్నింగ్ వద్ద వున్న ప్రసాదాల కౌంటర్‌ను ఇఓ తనిఖీ చేశారు. అలాగే చైర్మన్ కర్నాటి రాంబాబు శానిటేషన్ పనులు పరిశీలించి పలు సూచనలు చేశారు. శుక్రవారం దుర్గమ్మను హైకోర్టు న్యాయమూర్తి వి శ్రీనివాస్ సతీసమేతంగా దర్శించుకున్నారు. అలాగే రాష్ట్ర మంత్రి ఆర్కె రోజా, మాజీ ప్రిన్సిపల్ సెక్రటరి ఎల్‌వి సుబ్రహ్మణ్యం దంపతులు దర్శించుకున్నారు. వారికి ఆలయ వేదపండితులు వేదాశీర్వచనం అందించగా శ్రీ అమ్మవారి చిత్రపటం .

# 'చెత్త' పేరుకుపోయి కంపు కొడుతున్న మాచవరం గ్రామ పంచాయతీ

## రిలే నిరాహార దీక్ష చేపట్టిన కాంగ్రెస్‌పార్టీ

**అంబాజీపేట,నవంబర్ 03, ప్రభాతవార్త:** గ్రామంలో పారిశుద్ధ్యం పనులు చేపట్టకపోవడంతో దుర్గంధం వెదజల్లడంతో ప్రజలు నానావస్థలు పడుతున్నారని,విపరీతంగా పెరిగిన దోమల కాటులో ప్రజలు రోగాల బారిన పడుతున్నా అధికారుల పట్టించుకోరా? అని డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షులు కామన ప్రభాకరరావు అధికారులను నిలదీసారు.అంబాజీపేట మండలం మాచవరం గ్రామ పంచాయతీలో ఏడాదికాలంగా ఎదుర్కొంటున్న డంపింగ్ యార్డు సమస్యను పరిష్కరించడంలో పంచాయతీ అధికారులు విఫలమయ్యారని,దీని ఫలితంగా గ్రామంలో ఎక్కడపడితే అక్కడ గుట్టలుగా చెత్త పేరుకుపోయిందన్నారు.డంపింగ్ యార్డు సమస్యను పరిష్కరించి గ్రామాన్ని శుభ్రం చేయాలని కాంగ్రెస్ పార్టీ మండలశాఖ అధ్యక్షుడు నెల్లి వెంకటరమణ ఆధ్వర్యంలో పంచాయతీ కార్యాలయం ఎదుట రిలే నిరాహార దీక్షను శుక్రవారం చేపట్టారు.దీక్షా శిబిరానికి విచ్చేసిన ప్రభాకరరావు మాట్లాడుతూ ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాలో ఆదాయం,జనాభాలో రెండవస్థానంలో ఉన్న మేజర్ పంచాయతీకి ఏర్పడిన డంపింగ్ యార్డు సమస్యను పరిష్కరించలేకపోతున్నారన్నారు.ముఖ్యంగా మూడు నెలల నుండి పారిశుద్ధ్యం పనులు చేపట్టకపోవడంతో గ్రామ కంపు కొట్టుకుపోతుందన్నారు.మురుగుకాల్వలు నిండిపోయి నీరు రహదారులపై రావడంతో పెరిగిన దోమలతో ప్రజలు



మాచవరం గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద దీక్ష శిబిరంలో మాట్లాడుతున్న కామన ప్రభాకరరావు

రోగాలపాలవుతున్నారన్నారు.దీక్షా శిబిరం నుండి జిల్లా పంచాయతీ అధికారిణితో ఫోన్‌లో మాట్లాడారు.మాచవరం గ్రామ పంచాయితీలో ఏర్పడిన 'చెత్త' సమస్యను వెంటనే పరిష్కరించాలని,లేనిచో జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకువెళ్ళి కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన చేపడతామని హెచ్చరించారు.హుటాహుటిన దీక్షా శిబిరానికి చేరుకున్న డిఎల్‌పీఓ పి.బొజ్జరాజు తక్షణమే పారిశుద్ధ్యం పనులు చేపట్టి చెత్తను తొలగిస్తామని కాంగ్రెస్‌పార్టీ నాయకులకు హామీనిచ్చారు.అనంతరం రిలే నిరాహారదీక్షను విరమించారు.అంతకుముందు దీక్షాదారులకు గ్రామ సర్పంచి నాగాబత్తుల శాంతకుమారి,ఉప సర్పంచి సుంకర పేరయ్యానాయుడు,పాలకవర్గ సభ్యులు సంఘీబావం తెలిపారు.ఈ కార్యక్రమంలో ఏఐసీసీ మెంబరు యార్లగడ్డ రవీంద్ర,ఏపీసీసీ ఉపాధ్యక్షులు ముషిణి రామకృష్ణారావు,ఏపీసీసీ జనరల్ సెక్రటరీలు ఎండీ.ఆరీఫ్,మాచవరపు శివన్నారాయణ,అయితాబత్తుల సుభాషిణి,మండల కార్యదర్శి ఆదుర్తి నారాయణమూర్తి,చిట్టాల జోగేశ్వరరావు,గెడ్డం వెంకటేశ్వరరావు,ముషిణి లక్ష్మణరావు,ఎండీ.ఇస్మాయిల్, కొల్లి సరోజని తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్‌తోనే అభివృద్ధి సాధ్యం

- టిపిసిసి ప్రచార కార్యదర్శి మధుయాష్కిగౌడ్, టిపిసిసి ఉపాధ్యక్షుడు మల్‌రెడ్డి రంగారెడ్డి




సమావేశంలో ప్రసంగిస్తున్న టిపిసిసి ఉపాధ్యక్షుడు మల్‌రెడ్డి రంగారెడ్డి, చిత్రంలో టిపిసిసి ప్రచార కార్యదర్శి మధుయాష్కి తదితరులు

**హైదరాబాద్, నవంబరు 3, ప్రభాతవార్త:** తుర్కయంజాల్ మున్సిపాలిటీ మన్నెగూడ బిఎంఆర్ సార్థ కన్వెన్షన్ హాల్లో మున్సిపాలిటీ వైస్ చైర్‌పర్సన్ గుండ్లపల్లి హరిత ధనరాజ్‌గౌడ్ అధ్యక్షతన ఇబ్రహీంపట్నం నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ విస్తృత సాయి సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా టిపిసిసి ప్రచార కార్యదర్శి మధుయాష్కిగౌడ్, టీపీసీసీ ఉపాధ్యక్షుడు మల్‌రెడ్డి రంగారెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నియోజకవర్గంలో రాష్ట్ర సంక్షేమ అభివృద్ధికి కాంగ్రెస్ పార్టీ కట్టుబడి ఉందని.. ప్రతి ఒక్కరూ చేయి గుర్తుకు ఓటేసి కాంగ్రెస్ పార్టీని అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు. అనంతరం రంగారెడ్డి మాట్లాడుతూ నాడు రూ.400 ఉన్న వంటగ్యాస్ సిలిండర్.. నేడు రూ. 1200కు చేరిందని, దీంతో పేద, మధ్యతరగతి ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆం దోళన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ అధికారంలోకి రాగానే సిలిండర్ను రూ.500కు సరఫరా చేసేందుకు సిద్ధంగా ఉందన్నారు. అలాగే మహిళలు ఒక్క రూపాయి కూడా చెల్లించ కుండా బస్సుల్లో ప్రయాణించే అవకాశం కల్పి స్తుందని, ప్రతీ నెల రూ.2,500 ఆర్థిక సాయం అందజేస్తుందని తెలిపారు. గతంలో 200 ఉన్న పింఛన్లు క్రమంగా రూ.4వేలు పెంచిందని, దానిని రూ.5వేలు అందించేందుకు కాంగ్రెస్ పార్టీ కృషి చేస్తుందని అన్నారు. గతంలో కాం గ్రెస్ పార్టీ ఇచ్చిన పింఛన్లు తప్ప బీఆర్ఎస్ కొత్తగా ఇచ్చిన పింఛన్లు ఏమి లేవని అన్నారు. 200 యూనిట్స్ వరకు ఉచిత కరెంటు అందజేస్తామని, ఇల్లు లేని నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్లు కట్టించి తీరుతామని చెప్పారు. ఇబ్రహీంపట్నం నియోజకవర్గంలో అనేక గ్రామాలు అభివృద్ధికి నోచు కోక సమస్యలతో అల్లాడుతున్నాయని, గతంలో ఇక్కడి గ్రామాలకు కేంద్ర పురస్కా రాలు అందాయని గుర్తు చేశారు. నేడు అదే గ్రామా లలో మౌలిక వసతులైన నీళ్లు, రోడ్లు, డ్రైనేజీ లేవని ఆరోపించారు. నాడు ఇందిరమ్మ పథకం కింద ఇచ్చిన ఇండ్లే తప్ప.. నేడు ఒక్క డబల్ బెడ్ రూమ్ ఇండ్లు పంచిన దాఖలా లు లేవని ఆరోపించారు. నీళ్లు, నిధులు, ఉద్యో గాల కోసం పోరాడిన తెలంగాణ.. కేసీఆర్ కుటుంబ పాలనలో బందీ అయిందని ఆవేదన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పార్టీని, అత్యధిక మెజార్టీ అందిస్తారని ఆశిస్తున్నారన్నారు. ఇక్కడ ప్రజలతో తనకు అనేక సత్సంబంధాలు ఉన్నాయని గుర్తుచేశారు.

# నామినేషన్ వేస్తాం.. మంచి ముహూర్తం చెప్పండి!

## జ్యోతిష్కుల వద్దకు అభ్యర్థుల పరుగు
## 9న దివ్యమైన ముహూర్తం, భారీ సంఖ్యలో నామినేషన్లకు ఏర్పాట్లు

**హైదరాబాద్, నవంబరు 3, ప్రభాతవార్త :** తెలంగాణ అసెంబ్లీ ఎన్నికలలో కీలక ఘట్టానికి తెరలేచింది. నామినేషన్ల దాఖలు ప్రక్రియ శుక్రవారం ప్రారంభమైంది. కేంద్ర ఎన్నికల సంఘం షెడ్యూల్ ప్రకారం నోటిఫికేషన్ విడుదల కావడంతో నామినేషన్ల స్వీకరణ ప్రక్రియ మొదలైంది. అభ్యర్థులు నామినేషన్లు దాఖలు చేసేందుకు ఈనెల 10న చివరి తేదీగా ఎన్నికల సంఘం ప్రకటించడంతో ఆయా పార్టీల అభ్యర్థులు నామినేషన్లు దాఖలు చేసేందుకు సిద్ధమవు తున్నారు. ఇప్పటికే ఆయా పార్టీల నుంచి ఖరారైన అభ్యర్థులు సెంటిమెంట్‌ను సైతం పాలో అవుతున్నారు. మంచి ముహూర్తం చూసుకుని నామినేషన్ వేస్తే తమ గెలుపు ఖాయమనే విశ్వాసంతో ఆ తేదీ కోసం పంతుళ్ల వద్దకు పరుగులు పెడుతున్నారు.
తమకు తెలిసిన పంతుళ్ల వద్దకు వెళ్లి పంచాంగం ప్రకారం తమ పేరు మీద ఏ రోజు ముహూర్త బలం బాగుందో అడిగి తెలుసుకుంటున్నారు. ఎన్నికలలో విజయం సాధించడానికి ఈ వారం రోజుల్లో ఏరోజు ముహూర్తం బాగుందో తెలుసుకోవడానికి జ్యోతిష్యుల వద్దకు క్యూకడుతున్నారు. వారి సలహా మేరకు తిథి, వార, నక్షత్రం వంటివి అన్నీ కలిసే రోజు చూసుకుని ఆ రోజు నామినేషన్ వేయ డానికి అన్ని ఏర్పాట్లు చేసుకుంటున్నారు.
ఈ క్రమంలో ఈ నెల 3, 6, 9 తేదీల్లో ఎక్కువగా ముహూర్తాలు బాగున్నాయని జ్యోతిష్యులు పేర్కొంటున్నారు. మిగతా రోజుల్లోనూ కొంత వరకు బాగున్నప్పటికీ ఈ మూడు రోజుల్లో ముహూర్త బలం విశేషంగా ఉందని చెబుతు న్నారు. ఇందులో భాగంగా నామి నేషన్ల స్వీకరణ తొలి రోజయిన శుక్రవారం కొందరు నామినేషన్లు దాఖ లు చేశారు. 6వ తేదీ ఉదయం 10.40 గంటల నుంచి మధ్యాహ్నం 2.16 వరకు, 7వ తేదీ ఉదయం 11 గంటల నుంచి 3 గంటల వరకు, 8వ తేదీ ఉదయం 10.11 గంటల నుంచి 3.16 గంటల వరకు నామినేషన్ల దాఖలుకు మంచి ముహూర్తాలు ఉన్నట్లు వివరిస్తున్నారు. ఇక 9వ తేదీ, ఏకాదశి, ద్వాదశి రెండు తిథులు ఒకేరోజు వస్తు న్నాయనీ, వర్జ్యం కూడా లేని కారణంగా దివ్యమైన ముహూర్తం ఉందనీ, ఆరోజు ఉదయం 10.30 నుంచి మధ్యాహ్నం 3.16 వరకు నామినేషన్లు దాఖలు చేస్తే అభ్యర్థులకు శుభ ఫలితాలు ఉంటాయని సూచిస్తున్నారు. అలాగే, 10వ తేదీ ఉదయం 9.16 గంటల నుండి మధ్యాహ్నం 2.51 వరకు శుభ ముహూర్తాలు ఉన్నాయని జ్యోతిష్కులు చెబుతున్నారు. దీంతో ఈనెల 9న నామినేషన్లు దాఖలు చేయడానికి పెద్ద ఎత్తున అభ్యర్థులు ఏర్పాట్లు చేసుకుంటున్నట్లు సమాచారం. ఈ ఎన్నికల్లో రెండు అసెంబ్లీ స్థానాల నుంచి పోటీ చేస్తున్న సీఎం కేసీఆర్ సైతం నవంబర్ 9ననే నామినేషన్ వేయనున్నట్లు ఆ పార్టీ వర్గాల సమాచారం. కాగా, నవంబర్ 15వ తేదీ వరకు నామినేషన్ల దాఖలు, పరిశీలన, ఉపసంహరణ ప్రక్రియ పూర్తి కానుంది. నవంబర్ 30న పోలింగ్ జరుగనుంది. డిసెంబర్ 3వ తేదీన అసెంబ్లీ ఎన్నికల ఫలితాలు విడుదల కానున్నాయి.

# కాళేశ్వరంపై సిబిఐతో విచారణ జరిపించాలి

- 3 ప్రాజెక్టులను మరమ్మతు చేయించాలి
- రాష్ట్రపతికి లేఖ రాసిన తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్

**హైదరాబాద్, నవంబరు 3, ప్రభాతవార్త:** కాళేశ్వరం లిఫ్ట్ ఇరిగేషన్ నిర్మాణంలో జరిగిన అక్రమాలను సిబిఐతో విచారణ జరుపాలని భారత రాష్ట్రపతికి కాంగ్రెస్ ఫిర్యాదు చేసింది. మేడిగడ్డ లక్ష్మీబ్యారేజి కుంగుబాటు అన్నారం బుంగ పడటం అంశాలను తెలంగాణ కాంగ్రెస్ ఆందోళన వ్యక్తం చేసింది. కాళేశ్వరంలోని మూడు ప్రాజెక్టుల రిపేర్ కేంద్రం ఆధ్వర్యంలో చేపట్టాలని కోరారు. కేంద్రహోం శాఖ భద్రతపై దృష్టిసారించాలి. ప్రజలను అప్రమత్తం చేయాలని కాంగ్రెస్ కోరింది, ప్రజల భద్రతకు రక్షణ చర్యలు చేపట్టాలని కోరారు. ఏఐసిసి మెంబర్ ఎన్నికల సమన్వయ సంఘం కోఆర్డినేటర్ జి.నిరంజన్ ఫిర్యాదు చేశారు. మేడిగడ్డ ప్రాజెక్టుఏడవ నెంబర్ బ్లాక్‌లో 20నెంబర్ పిల్లరు ఏడు అడుగులు కుంగిపోయిన విషయం ఆయన లేఖలో పేర్కొన్నారు. ఈ ప్రాజెక్టు పునాదుల నుంచి తీసివేసి కొత్తది కట్టాలని నేషనల్ డ్యాం సేఫ్టీ అధికారులు కూడా నివేదించిన నివేదిక కూడా ఆయన ఉదహరించారు. కాళేశ్వరం ప్రాజెక్టులో పరిధిలోని సరస్వతి బ్యారేజికి కూడా బుంగపడిన విషయం ఆయన రాష్ట్రపతికి తెలిపారు. ఈ వ్యవహారంపై సమగ్ర విచారణ జరుపాలని ఆయన కోరారు. ప్రజల ఆర్థిక జీవితంపై కూడా ఈ ప్రాజెక్టు ప్రభావం చూపుతుందని నిరంజన్ తెలిపారు. ప్రాజెక్టు అక్రమాలు బయటకు రావాలంటే సిబిఐతో దర్యాప్తు ద్వారానే తెలుస్తుందని ద్రౌపదిముర్ముకు ఆయన లేఖలో పేర్కొన్నారు.



ఘనంగా నిర్వహించిన రాజశ్యామల యాగంలో పూర్ణాహుతి దృశ్యం

# రాజశ్యామల యాగం పూర్తి

## ఘనగా సాగిన పూర్ణాహుతి
## పాల్గొన్న సిఎం కెసిఆర్ దంపతులు
## తెలంగాణకు మంచి జరగాలని కోరుకున్నామన్న స్వరూపానందేంద్రస్వామి

**మర్కుక్, నవంబరు 3, ప్రభాతవార్త:** ఎర్రవల్లిలోని కెసిఆర్ వ్యవసాయ క్షేత్రంలో విశాఖ శ్రీ శారదాపీఠం చేపట్టిన రాజశ్యామలా సహిత సుబ్రహ్మణ్యేశ్వర యాగం ముగిసింది. వైదిక నియమాలను అనుసరిస్తూ మూడు రోజులపాటు యాగాన్ని నిర్వహించారు. శుక్రవారం మధ్యాహ్నం మహా పూర్ణాహుతితో యాగ క్రతువు పూర్తయ్యింది. తెలంగాణ ప్రజలందరినీ రాజశ్యామల అమ్మవారు అనుగ్రహించాలని ముఖ్యమంత్రి కెసిఆర్ ఈ యాగాన్ని నిర్వహించారని పీఠాధిపతులు స్వరూపానందేంద్ర స్వామి తెలిపారు. తెలంగాణ అభివృద్ధికి కంకణం కట్టుకున్న నాయకుడు కెసిఆర్ అని ప్రశంసించారు. సశాస్త్రీయంగా యాగాన్ని పూర్తి చేశామని స్పష్టం చేశారు. ఈ యాగంతో తెలంగాణలో అద్భుత ఘట్టం ఆవిష్కృతం అవుతుందని చెప్పారు. మహా పూర్ణాహుతి అనంతరం యాగంలో మంత్రించిన జలాలను కెసిఆర్ దంపతులపై చల్లారు. యాగ భస్మాన్ని కెసిఆర్ నుదుట దిద్దారు.

### వేదోక్తంగా మహా పూర్ణాహుతి

యాగశాలలో రాజశ్యామల అమ్మవారు శుక్రవారం నర్తనకాళి అలంకరణలో దర్శనమిచ్చారు. వేకువ జాము నుంచే రాజశ్యామల, సుబ్రహ్మణ్యేశ్వర మూల మంత్రాల హవనం ప్రారంభమైంది. పూర్ణాహుతి ముహూర్తసమయానికి నిర్దిష్ట సంఖ్యలో హవనాలను పూర్తి చేశారు. మహా పూర్ణాహుతిలో కెసిఆర్ దంపతులతోపాటు బంధుమిత్రులు, సన్నిహితులు పాల్గొన్నారు. పూర్ణాహుతిలో వినియోగించే పసుపు, కుంకుమ, సుగంధ ద్రవ్యాలకు పీఠాధిపతులు స్వరూపానందేంద్ర, స్వాత్మానందేంద్ర సమక్షంలో కెసిఆర్ దంపతులు పూజలు చేశారు. అష్టదిక్పాలకులకు అర్ఘ్యం సమర్పించారు.

# వేలమందినిదాటి పరిశోధనలో పురస్కారం




**స్టెమ్ రంగాల్లోకి వేలమంది మహిళలను నడిపి.. ప్రతిష్ఠాత్మక 'విమెన్ ఆఫ్ ఇంపాక్ట్' పురస్కారాన్నీ అందుకున్నారు హిమానీ ఎర్నేని. బయాలజీలో పిహెచ్‌డి అందుకోవాల్సిన ఆమె. కంప్యూటర్స్ వైపు ఎందుకొచ్చారు? ల్యాబ్‌లో పరిశోధనల స్థానంలో స్టాక్ ఎక్స్ఛేంజ్‌లపై ఎలా పనిచేస్తున్నారు? ఆ ప్రయాణం ఆవిడ మాటల్లోనే..**

నాన్నలా డాక్టర్ అవ్వాలనుకున్నా. కానీ కుదరక డిగ్రీలో చేరా. డాక్టర్ అనిపించుకోవాలని బలంగా కోరుకున్నానేమో పిహెచ్‌డి వరకూ వెళ్లా. పెళ్లయ్యి అమెరికా వెళ్లడంతో అదీ పూర్తవలేదు. మాది గుంటూరు జిల్లా తడికెలపూడి. మావారు డాక్టర్ కిరణ్‌కుమార్ అమెరికాలో రిసెర్చర్. దీంతో నేనూ అక్కడ రిసెర్చ్ కొనసాగించొచ్చు అనుకున్నా.కానీ అసాధ్యమని తేలింది. కారణం.. మావారిది బయోకెమిస్ట్రీ. నాదేమో బయాలజీ. మొక్కలపై పరిశోధనలే అరుదక్కడ. ఏడాది ప్రయత్నమే కాదు. చదువే వృథా అయ్యింది అనిపించింది. పోనీ అక్కడ ఆదరణ ఉన్నదే నేర్చుకుందాం అనుకున్నప్పుడు 'ఐటి' కనిపించింది. ఎంఐఎస్ అనే కోర్సులో చేరా. అంటే బయాలజీ నుంచి కంప్యూటర్ ఇంజినీరింగ్ విద్యార్థినయ్యా అన్నమాట.

**తొలి విజయం...** పేరుకు చేరా కానీ ఈ తెల్లవాళ్లతో పోటీపడగలనా అన్న సందేహం. అందుకే అందరూ గంట చదివితే నేను 5 గంటలు కష్టపడేదాన్ని. అదనపు అసైన్‌మెంట్లనీ చేసేదాన్ని. ఎలాగైతేనేం కోర్సు పూర్తయ్యేనాటికి టాపర్‌గా నిలిచా. నేనూ ఎవరికీ తీసిపోనన్న నమ్మకమొచ్చిన సందర్భమది. చదువు పూర్తవుతూనే ఉద్యోగమొచ్చింది. లిన్‌క్లాన్ లీమన్ బ్రదర్స్ వంటి ప్రముఖ సంస్థల్లో వివిధ హోదాల్లో పనిచేశా. అప్పట్లో వాల్ స్ట్రీట్ సంస్థల్లో పనిచేయడం గొప్ప. దానిలో చేరాలని ఎప్పటికప్పుడు నన్ను నేను మెరుగుపరుచుకున్నా. చివరికి 2008లో లీమన్ బ్రదర్స్‌లో చేరడం ద్వారా ఆ కల నెరవేర్చుకోవడమే కాదు.. వైస్ ప్రెసిడెంట్ స్థాయికి ఎదిగా. అదీ అంత సులువుగా కాలేదు. విపరీతమైన పోటీ. అందుకే అదీ నా ప్రయాణంలో పెద్ద విజయమే. ప్రస్తుతం 'ఎకె ౧జీ'లో క్వాలిటీ అస్యూరెన్స్ మేనేజర్‌గా చేస్తున్నా. ట్రేడింగ్ అనగానే బిఎస్ఇ, ఎన్ఎస్ఇ గుర్తొస్తాయి కదా! అలాంటి 40 స్టాక్ ఎక్స్ఛేంజ్‌లను ఒకే వేదికపై తెస్తూ సాఫ్ట్‌వేర్ తయారు చేశాం. దాన్ని ప్రపంచవ్యాప్తంగా ఎన్నో సంస్థలు ఉపయోగిస్తున్నాయి. దాని పనితీరు గమనించుకోవడం, లోపాలు తలెత్తితే సరిచేయడం మా పని.

**వాళ్లకి సాయపడాలని...** 'భలేగా కొత్త కెరియర్‌లో స్థిరపడ్డావ్.. ఉద్యోగంలో చేరిన కొత్తల్లో చాలామంది నుంచి ఈ మాట వినేదాన్ని. అప్పుడే అమెరికా వచ్చాక చదివిన చదువు పనికిరాక ఖాళీగా ఉండిపోయిన మహిళలు చాలామంది ఉన్నారని అర్థమైంది. వాళ్లకు సాయపడాలనుకున్నా. 2004 నుంచి ఆసక్తి ఉన్నవారికి వారాంతాల్లో బోధన ప్రారంభించా. శిక్షణయ్యాక ఉద్యోగాలూ చూపిస్తా. ఇన్నేళ్లలో నేను సాఫ్ట్‌వేర్ రంగంలోకి నడిపిన మహిళలు 3 వేలకు పైమాటే! కెరియర్‌లో పైకి వెళ్లే కొద్దీ మీటింగ్ రూముల్లో, కాన్ఫరెన్సుల్లో ఒక్కదాన్నే మహిళని ఉండేదాన్ని. ఇల్లు, పిల్లల బాధ్యతల కోసం ఆడవాళ్లే కేరియర్ త్యాగం చేస్తున్నారు. తీరా బాధ్యతలు పూర్తయ్యాక వద్దామన్నా వీలుపడదు. లేదా వెనకపడిపోతారు. అలా కాకూడదని ఎవరైనా కొలువు మానేయాలనుకుంటే ప్రత్యామ్నాయాలు చూపుతూ, వీలైనంత సాయమూ చేస్తుంటా. ఓ రోజు 'విమెన్ ఇంపాక్ట్' ప్రతినిధుల నుంచి ఫోనొచ్చింది. అమెరికాలో స్టెమ్ (సైన్స్, టెక్నాలజీ, ఇంజినీరింగ్, మేథ్స్) రంగాల్లో మహిళల ప్రాతినిధ్యాన్ని పెంచుతోన్న వారికి ఏటా పురస్కారాలు అందిస్తుంది సంస్థ. అయితే ఎవరికివారు నామినేట్ చేసుకోలేరు. నన్ను నా విద్యార్థులు చేశారట. విని ఆశ్చర్యపోయా. అదనపు సమాచారం తీసుకున్నాక కాన్ఫరెన్స్‌కి ఆహ్వానించారు. అప్పటికా సంగతే మర్చిపోయాన్నేను. ఎందుకంటే వాళ్ల ఈ ప్రక్రియంతా పూర్తి చేసుకోడానికీ, సమాచారం రూఢీ చేసుకోవడానికీ, వడపోతలకీ రెండేళ్లు పట్టింది మరి. అప్పటికీ అవార్డు దక్కుతుందన్న నమ్మకం లేదు చాలా మంది సీఇఓలే. తీరా నా పేరు పిలవగానే ఆశ్చర్యపోయా 23 ఏళ్ల ప్రయాణం.. నన్ను నిరూపించుకోవాలి, ఇతరులూ నిలదొక్కుకునేలా చేయాలనుకున్నా. కానీ అమెరికా వ్యాప్తంగా వేలమందిని దాటి యాభైమందిలో ఒకరిగా పురస్కారం అందుకోవడం సంతోషమేగా మరి! ❑



మనసు ఆహ్లాదంగా ఉంటేనే మొహం మెరుస్తుంది. అలసట లేని అందం కావాలంటే.. హ్యాండ్స్-ఫ్రీ హెడ్ మసాజర్ మీ ఇంట్లో ఉండాల్సిందే. ఈ ఎలక్ట్రిక్ స్కాల్ఫ్ మసాజర్.. మొత్తం నాలుగు వైబ్రేషన్ మోడ్స్‌తో పని చేస్తుంది. దీన్ని తలకు పెట్టుకుంటే..రక్త ప్రసరణ పెరుగుతుంది. నిద్రలేమి దూరమై.. హాయిగా నిద్రపడుతుంది. అలసట మాయమవుతుంది. ఉద్యోగులు, డ్రైవర్లు, క్రీడాకారులు, వృద్ధులు, అలసటతో ఉన్నవారు కార్మికులు, తలనొప్పి లేదా ఒత్తిడితో బాధపడుతున్న

# ఒత్తిడితో బాధపడేవాళ్లకి ఇన్‌స్టంట్ ..

వాళ్లందరికీ ఇది చాలా ఉపయోగపడుతుంది. యాక్టివ్ మోడ్, రిలాక్స్ మోడ్, బ్యూటీ మోడ్, స్లీప్ **మోడ్ ఇలా..** ప్రతి మోడ్ భిన్నంగా ఉంటుంది. కావల్సిన ఆప్షన్‌ను ఈజీగా ఎంచుకోవచ్చు. చూడటానికి సాలెపురుగులా ఉన్న ఈ మసాజర్ పొడవాటి పది ఫ్లెక్సిబుల్ టూల్స్.. చేతి వేళ్ల మాదిరిగా తలను పట్టి ఉంచుతాయి. లోపలి భాగంలో బాల్స్ లాంటి మెత్తటి నాలుగు టూల్స్ ఉంటాయి. వాటన్నిటి నుంచి తలకు మృదువైన వైబ్రేషన్ లభిస్తుంది. సుమారు 15 నిమిషాలు దీన్ని వాడితే మంచి ఫలితం ఉంటుంది.

**అన్ని తెలిసిన స్టార్టర్స్‌కైనా..** ఆప్షన్స్ పెద్దగా తెలియని పెద్దవాళ్లకూనా దీని వాడడం సులభం. మెషీన్‌ను స్టార్ట్ చేయడానికి లేదా షట్ డౌన్ ఏయడానిక ఇపవర్ బటన్‌ను 3 సెకన్ల పాటు నొక్కి ఉంచాలి. మోడ్ మారడానికి అదే బటన్ ఉపయోగపడుతుంది. హైక్వాలిటీ సిలికాన్‌తో రూపొందిన ఈ డివైజ్ చాలా తేఇకగా.ఎక్కడికైనా తీసుకెళ్లడానికి ఈజీగా ఉంటుంది. డిజైన్‌ను బట్టి దీని దీని దర ఉంటుంది.

## చెలి చిట్కా



ఫ్రిజ్‌లో పెట్టిన పనీర్ గట్టి పడితే.. వేడినీటిలో ఐదు నిమిషాలు ఉంచి తీస్తే సరి.

# చీరెకి జోడీ పెప్లమ్ బ్లౌవుజులు

కుచ్చులతో చిన్నపాటి షర్టులా వచ్చే పెప్లమ్ బ్లౌవుజులు పలాజో, లాంగ్ స్కర్ట్‌లకు భలే నప్పుతాయి కదూ! ఈసారి వంతు చీరలది. వేడుకలేవైనా మన మగువల మనసు మళ్లేది చీర మీదకే! వాటికీ ఆధునిక టచ్ ఇవ్వాలంటే పెప్లమ్ బ్లవుజును ఎంచుకోండి. ప్రీస్టిచ్‌డ్ శారీల నుంచి పట్టు చీరల వరకూ ప్రతిదానికీ కొత్త లుక్ ఇచ్చేస్తున్నాయిలా. అందుకే తారలూ మనసు పారేసుకుంటున్నారు. మరి.. మీ సంగతేంటి?











## ఆరోగ్య భాగ్యం

# పిల్లల్లో దంత సమస్యలు -2



డాక్టర్. కె.ఉమాదేవి, తిరుపతి

**లక్షణాలు** : చిగుళ్ళు, దంతాలు దురద, ఇరిటేషన్‌గా ఉండడం, నోట్లో ఎంగిలి ఎక్కువగా ఊరడం వల్ల నోటి చివర్లు పెదవులు పగిలి, గుల్లలు రావడం ఉంటుంది. నాలుకతో పండ్లని ముందుకు తోయడం, పెదవులు, గోళ్ళు కొరుక్కోవడం, పంటి ఎనామిల్ పోవడం వల్ల ఏదైనా తగిలినా, వేడిగా లేదా చల్లగా ఏదైనా తిన్న, త్రాగినా జివ్వుమని లాగడం, పంటి చిగుళ్ళు దళసరిగా ఉండి దంతం లోపలే ఉండి బైటికి రాక ఇబ్బంది పెట్టడ, నోట్లో బొమ్మల్ని వస్తువుల్ని పెట్టుకోవడంవల్ల నొప్పి చిరాకు, దౌడల్ని కొరుక్కోవడం, నోటిపూత, ఇన్ఫెక్షన్స్ వల్ల వాంతులు, విరేచనాలు, ముఖంవాపు, నొప్పికి చెవుల్నిలాగడం, కొట్టుకోవడం, ఏడ్వడం, జ్వరం, ముఖంపై రాష్ రావడం, దగ్గు, సైనస్ వాపు, చిగుళ్ళవాపు వంటి లక్షణాలుంటాయి.

**కాంప్లికేషన్స్:** ఎత్తు పళ్ళు, వంకర టింకర పళ్ళు, పళ్ళ సంధులు, ఫ్లోరోసిస్, దంతాలు పసుపు వర్ణంగా మారడం, మిక్స్‌డ్ డెంటిషన్, పళ్ళు గారపట్టడం, దౌడ సమస్యలు, పళ్ళు పుచ్చిపోవడం, చిగుళ్లవాపు, రక్తం కారడం, దంతాలు వదులుకావడం వంటి అనేక కాంప్లికేషన్స్ ఏర్పడతాయి.

**జాగ్రత్తలు- చికిత్స:** పాల పళ్ళ సమస్యలున్నప్పుడే డాక్టర్ని సంప్రదించాలి. శుభ్రపర్చిన వేలితో కాని, క్లాత్‌లోకాని చిగుళ్ళని వత్తాలి. నోటిని శుభ్రపర్చాలి. పిల్లలు నోట్లో ఏమి పెట్టుకోకుండా చూడాలి. టీతింగ్ టాయ్స్, శుభ్రపర్చిన బొమ్మలు ఇవ్వాలి. మెత్తని బ్రష్‌తో పద్ధతి ప్రకారం, గుండ్రంగా పైకి క్రిందికి మృదువుగా బ్రష్ చేయాలి. పిల్లలకి 3 సంవత్సరాలు రాగానే ఎలా బ్రష్ చేసుకోవాలో నేర్పించాలి. ఉదయం, సాయంత్రం బ్రష్ చేయించడం, నోరు పుక్కలించడం, చిగుళ్ల మర్దన చేయించాలి. బ్రష్‌ని 2,3 నెలలకోకసారి మార్చాలి. పిల్లలు, టూత్ పేస్ట్ తినకుండా, బ్రష్ కొరక కుండా చూడాలి. స్వీట్స్, చాక్‌లెట్స్, కాండీలు తియ్యని పండ్ల రసాలు, పులుపు పదార్థాలు, జింక్‌ఫుడ్ ఇవ్వరాదు. తగిన పాళ్ళలో పోషకాహారం ఇవ్వాలి. ఆహారంలో కాల్షియం, ఫాస్ఫరస్ ఉండేలా చూడాలి. పళ్ళ సంధులు లేకుండా డెంటల్ స్పేస్ మెయింటెయానర్స్‌ని ఎంచుకోవాలి. ఎత్తు పళ్ళు, ఎగుడు దిగుడు పళ్ళని డెంటల్ క్లిప్స్ ద్వారా సరిదిద్దాలి. యుక్తవయస్సులో హార్మోన్ల లోపం వల్ల వచ్చేదంత సమస్యల్ని సరిదిద్దాలి. 18 సంవత్సరాల తర్వాత సర్జరీ చేయించవచ్చు. అవసరమైతే రూట్‌కెనాల్ థెరపీ చేయించాలి. నోట్లో వ్రేలువేసుకోవడం, గోళ్ళు కొరుక్కోవడం, బాటిల్‌తో పాలు త్రాగించే అలవాట్లని మాన్పించడం మంచిది. పిల్లలకి ఆంటిబయాటిక్స్, టెట్రాసైక్లిన్స్, పెయిన్‌కిల్లర్స్ మందుల్ని ఎక్కువగా ఇవ్వరాదు. దంతాలు సకాలంలో రాకపోయినా డాక్టర్ని సంప్రదించాలి. నోటి పరిశుభ్రత చాలా అవసరం.

**చికిత్స** : కాల్కేరియాఫాస్ 3 ఇన్ టు ముప్పై పండ్లు పుచ్చి ముక్కలు ముక్కలుగా విడిపోవుట వల్ల వచ్చే బాధలకి, రాత్రిళ్ళు వచ్చే పంటి సలుపుకిది మంచి మందు. ప్లాంటాగో 3 ఇన్ టు 30 - పండ్లు తాకిన నొప్పి, వంటి సలుపు వున్న వైపు పడుకున్న ఎక్కువై టైమ్ ప్రకారం నొప్పి రావడం ఉంటుంది. క్రియాసోటమ్ 6-30 - పాల పండ్లు సకాలం కన్నా ముందుగా పసుపు పచ్చగా, నల్లగా అయి ఊడిపోయినప్పుడు, దంతాలు పుచ్చి పోయినప్పుడు ఇది వాడదగ్గ మందు. కాఫీ 12-30: పొడుస్తున్నట్లు నొప్పి నములుతున్నప్పుడు వెచ్చని పానీయాలు త్రాగినప్పుడు ఎక్కువై చన్నీళ్ళు నోట్లో ఉన్నంత వరకు రిలీఫ్‌గా ఉండి నరాల నిస్త్రాణతో బాధపడే వారికిది మంచి మందు. ఇవేగాక స్టాఫిశాగ్రియా, ఆసిడ్‌ఫ్లోర్, స్పైజోలియా కేమొమిల్లా, మెర్క్‌సాల్, మెగ్నీషియా కార్ల్ మందుల్ని వాడాలి. ❑



# ఓట్స్ రోజూ తింటే..



**తగ్గాలనుకునేవారికి సూచించే వాటిలో ఓట్స్ ఒకటి. వీటిని రోజూతినడం వల్ల బరువు అదుపులో ఉండటమే కాదు. ఇంకా ఎన్నో ఆరోగ్య ప్రయోజనాలున్నాయని తెలుసా?**

- వీటిలో ఫైబర్, కార్బోహైడ్రేట్స్ ఎక్కువ.ఇవి త్వరగా అరగవు. దీంతో ఎక్కువ సమయం ఆకలని పించదు. దీంతో త్వరగా బరువు తగ్గుతారు. ఫైబర్ చెడు కొలెస్ట్రాల్‌ని తగ్గించడమే కాదు. రక్తంలో చక్కెర స్థాయులను నిలకడగా ఉంచుతుంది. రక్త పోటునూ దరిచేరనివ్వదు.


బరువు

- పిల్లలు పుట్టాక సహజంగానే మన ఎముకల్లో క్యాల్షియం తగ్గిపోతుంది. దీనిలోని మినరల్స్ ఎముకల ఆరోగ్యానికి సాయపడతాయి. మెనోపాజ్ తర్వాత చాలామంది మహిళ్లో ఎదురయ్యే ఆస్టియోపోరోసిస్‌నూ అడ్డుకుంటుంది.
- అందరూ తిన్నాక తినడం, ఆలస్యంగా పడుకోవడ మనకలవాటే! దీనికితోడు మరుసటిరోజు చేయాల్సిన పనులతో బుర్రంతా నింపేసుకుంటాం. దీంతో గాఢనిద్ర త్వరగా దరిచేరదు. ఉదయానికి నీరసం. అందుకే ఉదయాన్నే ఓట్స్ తీసుకోండి. సత్తువనిస్తుంది. సాయంకాలం స్నాక్స్‌గా తీసుకుంటే. దీనిలోని అమైనోయాసిడ్‌లు, ఇతర న్యూట్రియంట్లు మెలటోనిన్‌ను విడుదలయ్యేఆలా చేస్తాయి. ఇది గాఢనిద్రను అందిస్తుంది. దీనిఓని మినరల్స్ విటమిన్ బి6 ఒత్తిడిని దూరంచేసి, సెరటోనిన్‌ను ప్రేరేపిస్తాయి. దీంతో మనసుకి తేలిక పడ్డ భావన కలుగుతుంది.
- నెలసరి సమయంలో ఉండే కడుపుబ్బరం మలబద్ధకం లాంటి సమస్యలనూ తగ్గిస్తుంది. మెనోపాజ్‌లో నీరసం, భావోద్వేగాల్లో మార్పులు మొదలైన ఎన్నో సమస్యలకూ చెక్ పెడుతుందట. దీన్ని బిస్కెట్, మీల్, వేఫర్.. ఇలా ఏ రూపంలోనైనా తీసుకోవచ్చు. తోడుగా పండ్లు, మల్టీగ్రెయిన్స్, తేనె, పాలు వంటివి జోడించుకుంటే ఆదనపు ప్రయోజనాల్నీ పొందొచ్చు. ❑

# తిరుమల శ్రీనివాసుడు



ఏడు కొండలపై అనంత స్వర్ణమయమైన ఆనందనిలయంలో అఖిలాండ కోటి బ్రహ్మాండ నాయకుడు, ఆదిమధ్యాంతరహితుడు శ్రీ వేంకటేశ్వరుడు కొలువై, కోట్లాది మంది భక్తుల పాలిట కొంగు బంగారంగా కీర్తింపబడుతున్నాడు. తిరుమల శ్రీనివాసుడు ఉత్సవాల దేవుడు. తెల్లవారుఝామున మూడు గంటలకు సుప్రభాత సేవ నుంచి అర్ధరాత్రి 12.30 గంటలు ఏకాంతసేవ వరకు ఎన్నో విశేష ఉత్సవాలు తిరుమలలో శ్రీవారికి నిర్వహిస్తారు. అలవైకుంఠలో సాక్షాత్తు శ్రీమహావిష్ణువే కలియుగంలో శ్రీవేంకటేశ్వర స్వామిగా స్వయంభువుగా ఆవిర్భవించిన దివ్య మనోహర రూపం శ్రీనివాసుడు. ఎంతో దివ్య మనోహర రూపం స్ఫురించే కళ్యాణ చక్రవర్తికి నిత్యమూ సేవలే! కలియుగంలో శ్రీ వెంకటేశ్వ రుడే ప్రత్యక్ష దైవం. భక్తుల ఆర్తితో పలికే దైవం తెలుగువారి ఇలవేల్పు అయిన శ్రీనివాసుడు అనగానే స్వామి కొలువుదిరిన సప్తగిరులు, తిరుమల క్షేత్రం, ఆనంద నిలయం గుర్తుకు వస్తాయి. ఒక్కసారైనా తిరుమల క్షేత్రాన్ని దర్శించుకోవాలనీ, ఆ స్వామిని కన్నులారాచూడాలని అనుకోని భక్తులు ఉండరంటే అతిశయోక్తికాదు. భక్తుల కోరికలను తీర్చడంలో పారిజాతం వంటివాడు. అందరికీ సులభంగా ప్రసన్నుడయ్యే అవతారమూర్తి



శ్రీవేంకటేశ్వరుడు. శ్రీవారిని దర్శించి ఆలయంలో కొద్దిసేపు గడపడం వల్ల మానసిక ప్రశాంతత కలుగుతుందని భక్తుల ప్రగాఢ విశ్వాసం. మానసిక ప్రశాంతతను ప్రసాదించే స్వామివారిని దర్శించిన భక్తులు దివ్యానుభూతులు పొందుతారు. ఆనంద నిలయంలో కొలువై ఉన్న శ్రీ వేంకటేశ్వరుడు కోట్లాది మంది భక్తుల పాలిట ఆపద మొక్కులవాడిగా కీర్తింపబడుతున్నాడు. ఆయన కరుణాకటాక్షాలవల్లే చిన్న గ్రామమైన తిరుపతి నేడు మహానగరంగా రూపుదిద్దుకుంది.

ఆధ్యాత్మికం

# చీజ్ పరోటా



**కావలసినవి :** గోధుమ పిండి- 120 గ్రాములు, ఉప్పు-తగినంత, నూనె-సరిపడా, చీజ్-అరకప్పు, తరిగిన ఉల్లిపాయలు-పావుకప్పు, పచ్చిమిర్చి-రెండు, మిరియాల పొడి-అర టీస్పూన్, గోధుమపిండి-కొద్దిగా (పొడిపిండి అద్దడం కోసం )

**తయారీ విధానం :** ఒక మిక్సింగ్ బౌల్‌లో గోధుమపిండి తీసుకుని అందులో కొద్దిగా నూనె, ఉప్పు వేసి, తగినన్ని నీళ్లు పోసుకుంటూ మెత్తటి మిశ్రమంలా కలుపుకోవాలి. ఈ మిశ్రమాన్ని అరగంట పాటు పక్కన పెట్టుకోవాలి. ఒక ప్లేట్‌లో తురిమిన చీజ్, తరిగిన ఉల్లిపాయలు, పచ్చిమిర్చి, మిరియాల పొడి వేసి కలుపుకొని పక్కన పెట్టుకోవాలి. పిండిలో నుంచి కొద్ది కొద్దిగా మిశ్రమం తీసుకుని రెండు చపాతీల్లా ఒత్తుకోవాలి. ఒక చపాతీపై చీజ్ మిశ్రమం పెట్టాలి. తరువాత దానిపై మరో చపాతీపెట్టి చివర్లు వేళ్లతో ఒత్తాలి. పొడి పిండి అద్దుకుంటూ చపాతీ కర్రతో నెమ్మదిగా ఒత్తుకోవాలి. స్టవ్‌పై పెనం పెట్టి ఈ పరోటాను కాల్చుకోవాలి. కొద్దిగా నూనె వేసుకుంటూ రెండు వైపులా కాల్చుకోవాలి. సాయంత్రం స్నాక్స్ గా ఈ పరోటాలు సర్వ్ చేసుకోవచ్చు. ❑





# నెదర్లాండ్స్‌పై అఫ్ఘాన్ గెలుపు




## 7 వికెట్ల తేడాతో ఘన విజయం

## పాయింట్ల పట్టికలో 5స్థానానికి చేరిక

## పాకిస్థాన్ సెమీస్ ఆశలకు గండి

**లక్నో :** వన్డేవరల్డ్‌కప్‌లో సంచలన ఫలితాలు సాధిస్తున్న అఫ్గానిస్థాన్ క్రికెట్‌జట్టు ఈమెగా టోర్నిలో నాలుగు మ్యాచ్ గెలిచింది. శుక్రవారం లక్నో ఏకనా స్టేడియం వేదికగా నెదర్లాండ్‌తో ముగిసిన 34వ లీగ్ మ్యాచ్‌లో అఫ్ఘాన్ ఆల్‌రౌండ్ ప్రదర్శనతో ఆకట్టుకుని తమ జైత్రయాత్రను కొనసాగించింది. తొలుత నెదర్లాండ్ 179 పరుగులకే కట్టడి చేసిన అఫ్ఘాన్‌జట్టు ..అనంతరం లక్ష్యాన్ని 31.3ఓవర్లలో 3వికెట్లు కోల్పోయి అలవోకగా ఛేదించింది. దీంతో 7వికెట్ల తేడాతో నెదర్లాండ్‌పై విజయం సాధించింది. ఈవిజయంతో అఫ్ఘాన్ ..పాకిస్థాన్ సెమీస్ ఆశలకు గండికొట్టింది. పాయింట్ల పట్టికలో అఫ్ఘానిస్థాన్ జట్టు ..ఆస్ట్రేలియా ,న్యూజిలాండ్‌తో కలిసి (8) పాయింట్లతో సమానంగా ఉండటం విశేషం. కాగా స్వల్పఛేదనలో బరిలోకి దిగిన అఫ్ఘాన్‌జట్టు ఆరో ఓవర్లోనే వికెట్ కోల్పోయింది. ఈటోర్నిలో వరుసగా విఫలమవుతున్న వికెట్ కీపర్ బ్యాటర్ రెహ్మాతుల్లా గుర్బాజ్ (10) మరోసారి నిరాశపరిచాడు. వన్‌డౌన్ వచ్చిన ఇబ్రహీం జద్రాన్ (20) కూడా ఎక్కవ సేపు క్రీజులో నిలవలేదు. 55పరుగులకే రెండు వికెట్లు కోల్పోయినా ఆఫ్ఘాన్ బెదరలేదు. వరల్డ్‌కప్‌లో నిలకడగా ఆడుతున్న రెహ్మత్‌షా ..(54బంతుల్లో 52, 8ఫోర్లు) మరో కీలక ఇన్నింగ్స్ ఆడాడు. కెప్టెన్ హష్మతుల్లా షాహిది (64బంతుల్లో 56 నాటౌట్, 6ఫోర్లు)తో కలిసి మూడో వికెట్‌కు 77 బంతుల్లోనే 74 పరుగులు జోడించాడు. ఈఇద్దరూ ఆఫ్ఘాన్ విజయాన్ని ఖాయం చేశారు. అర్థ సెంచరీ చేశాక రెహ్మాత్ షా నిష్క్రమించినా హష్మతుల్లా ..ఆల్‌రౌండర్ అజ్మతుల్లా ఒమర్ జాయ్ (28బంతుల్లో 31నాటౌట్ )తో కలిసి లాంఛనాన్ని పూర్తి చేశాడు. ఈ ఇరువురూ కలిసి నాలుగో వికెట్ నష్టానికి అజేయంగా 52 పరుగుల జోడించారు.

**పాక్‌కు కష్టమే ..**

నెదర్లాండ్స్‌ను ఓడించిన తర్వాత ప్రస్తుతం పాయింట్ల పట్టికలో అఫ్ఘానిస్థాన్ ..ఏడుమ్యాచ్‌లలో నాలుగు మ్యాచ్‌లు విజయాలు సాధించి 8పాయింటన్లతో ఐదోస్థానంలో ఉంది. మూడు,నాలుగో స్థానాల్లో ఉన్న అసీస్ ,కివీస్ ఖాతాలో కూడా 8పాయింట్లే ఉన్నా నెట్‌రన్‌రేట్ మెరుగ్గా ఉండటంతో ఆరెండు జట్లు టాప్3,4లో నిలిచాయి. అయితే సెమీస్ చేరాలంటే పాకిస్థాన్ తాము తర్వాత ఆడబోయే న్యూజిలాండ్, ఇంగ్లాండ్‌జట్లను ఓడించాలి. అంతేగాక ఆఫ్గానిస్థాన్, న్యూజిలాండ్, ఆస్ట్రేలియాలు తాము తర్వాత ఆడబోయే మ్యాచ్‌లలో ఓడాలి. ఇదే సమయంలో సెమీస్ చేరడానికి ఆఫ్గాన్‌కు అవకాశం ఉంది. ఆజట్టు ఇంకా రెండు మ్యాచ్‌లు ఆడాల్సి ఉంది. ఆస్ట్రేలియా ,సౌతాఫ్రికాతో మ్యాచ్‌లలో కూడా ఇదే జోరు కొనసాగించి విజయాలు సాధిస్తే ఆజట్టు క్రికెట్ చరిత్రలో నూతన అధ్యాయం లిఖించడం పెద్దకష్టమేమీ కాదు.



## కోల్‌కతా చేరుకున్న టీమిండియా

### రేపు దక్షిణాఫ్రికాతో రసవత్తర పోరు

**కోల్‌కతా:** వన్డే ప్రంచకప్‌లో వరుసవిజయాలతో దూసుకుకుపోతున్న టీమిండియా ..మరోరసవత్తర పోరుకు సిద్దమైంది. ఈమెగా టోర్నిలోభాగంగా ఆదివారం కోల్‌కతాలోని ఈడెన్‌గార్డెన్ వేదికగా దక్షిణాఫ్రికాతో భారత్ తలపడనుంది. ఈమ్యాచ్‌కోసం భారత జట్టు శుక్రవారం కోల్‌కతా చేరుకుంది. దీంతో ఎయిర్‌పోర్టువద్ద రోహిత్ సేనకు ఘన స్వాగతం లభించింది. బెంగాల్ గడ్డపై అడుగుపెట్టిన టీమిండియా శనివారం ప్రాక్టీస్ సెషన్‌లో పాల్గొననుంది. కాగా ఇప్పటికే ఈమెగా ఈవెంట్‌లో ఆడిన 7మ్యాచ్‌ల్లోనూ విజయం సాధించిన భారతజట్టు ..సెమీఫైనల్‌లో అడుగు పెట్టింది. భారత్ తన చివరి మ్యాచ్‌లో 302 పరుగుల తేడాతో శ్రీలంకను చిత్తు చేసింది.

## చరిత్ర సృష్టించిన నేపాల్ జట్టు


### 2024 టీ20 వరల్డ్‌కప్‌కు అర్హత

**న్యూఢిల్లీ:** ఓవైపు హోరాహోరిగా వరల్డ్‌కప్ పోరు జరుగుతుంటే ..మరోవైపు నేపాల్ క్రికెట్ జట్టు సంచలనం సృష్టించింది. ప్రపంచకప్‌లో ఆడాలనే తన కలను సాకారం చేసుకుంది. అమెరికా, వెస్టిండిస్‌లు సంయుక్తంగా ఆతిథ్యమివ్వనున్న 2024 టీ20 ప్రపంచకప్ అర్హత సాధించింది. ఈమ్యాచ్‌లో తొలుత బ్యాటింగ్ చేసిన యుఏఈ 134 పరుగులు చేయగా ..నేపాల్ 2 వికెట్లు కోల్పోయి మరో 17బంతులు మిగిలి ఉండగానే లక్ష్యాన్ని ఛేదించింది. నేపాల్ బ్యాటర్లలో అసిఫ్ షేక్ (64నాటౌట్) హాఫ్ సెంచరీ చేయగా..ఆజట్టు కెప్టెన్ రోహిత్ పాడేల్ (34) పర్వాలేదనిపించాడు. మరోమ్యాచ్‌లో బెహ్రాయిన్‌పై 10వికెట్ల తేడాతో విజయం సాధించిన ఒమన్‌సైతం 2024 వరల్డ్‌కప్‌కు అర్హత సాధించింది.

## ఐపిఎల్ 2024 వేలానికి ముహూర్తం ఖరారు

### డిసెంబర్ 19న దుబాయ్ వేదికగా వేలం

**న్యూఢిల్లీ:**ఐపిఎల్ 2024 సీజన్‌కు సంబంధించిన మినీ వేలానికి ముహూర్తం ఖరారైంది. డిసెంబర్ 19న దుబాయ్ వేదికగా క్యాష్‌రిచ్ లీగ్ వేలం జరగనుంది. అదేవిధంగా ఈవెంట్‌లో భాగమయ్యే మొత్తం 10ఐపిఎల్ ప్రాంఛైజీలు తమ రిటైన్ ,విడుదల చేసిన ఆటగాళ్ల జాబితాను నవంబర్ 26 నాటికి ఐపిఎల్ కమిటీకి సమర్పించాలి. కాగా ఐపిఎల్ వేలం భారత్‌లో కాకుండా బయట దేశంలో జరగడం ఇదే తొలిసారి. కాగా ఈసారి వేలం ఒక్కో ప్రాంఛైజీ విలువ రూ.95కోట్లుగా ఉంది. ఇప్పుడు రూ.5కోట్లు పెరిగితే ఒక్కో ప్రాంఛైజీ 100కోట్ల మొత్తాన్ని కలిగి ఉంటుంది.



## పసిపిల్లలు చనిపోతున్నారు.. మౌనమెందుకు?



### ఇజ్రాయెల్ -హామాస్ ఘర్షణపై ఇర్ఫాన్ పఠాన్

**న్యూఢిల్లీ:** ఇజ్రాయెల్ -హామాస్ మధ్య జరగుతున్న భీకర ఘర్షణతో గాజా ప్రాంతంలో అమాక ప్రజల జీవితం ఛిద్రమవుతుంది. చిన్నారులతో సహా వేలల్లో ప్రజలకు ప్రాణాలు కోల్పోతున్నారు. ఈ దాడుల వలన్ల పౌరులు మృతి చెందడాన్ని ప్రపంచ వ్యాప్తంగా ప్రముఖులు ఖండిస్తున్నారు. తాజాగా భారత మాజీ ఆల్‌రౌండర్ ఇర్ఫాన్ పఠాన్ తన అభిప్రాయం వ్యక్తం చేశాడు. " ప్రతిరోజు గాజాలో పదేళ్లలోపు ఎందరో అమాయకపు చిన్నారులు అసలువులు బాస్తున్నారు. ఈసమయంలో ప్రపంచం మౌనం వహిస్తుంది. ఒక క్రీడాకారుడిగా నేను నా గళాన్ని వినిపించగలను. స్పృహ మరిచి చేస్తున్న ఈహత్యలను ఆపేందుకు ప్రపంచ నేతలంతా ఏకం కావడానికి ఇదే సరైన సమయం " అని ఇర్ఫాన్ సామాజిక మాధ్యమాల్లో పోస్టు పెట్టి దాన్ని ఐరాస(యుఎన్)ను ట్యాగ్ చేశారు. ఇదివరకు భారత టెన్నిస్ దిగ్గజం సానియా మీర్జా కూడా గాజాలోని మరణాలపై ఆవేదన వ్యక్తం చేశారు. రాజకీయంగా మీఅభిప్రాయం ఏదైనా సరే..గాజా నీరు, కరెంట్, ఆహారం అందక అల్లాడిపోతున్న ప్రజల పట్ల మానవత్వంతో వ్యవహరించాలని అభ్యర్థించార


# శ్రీలంకలో యుపిఐ సర్వీస్!: నిర్మలా సీతారామన్

**కొలంబో, నవంబరు 3:** శ్రీలంకలో యునిఫైడ్ పేమెంట్స్ ఇంటర్‌ఫేస్ (యుపిఐ) త్వరలో ప్రారంభం అవుతోందని ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్ తెలిపారు. శ్రీలంకలో మూడు రోజుల పర్యటనలో ఉన్న ఆమె, ఒక కార్యక్రమంలో ఈ ప్రకటన చేశారు. భారత్ డిజిటల్ చెల్లింపు ప్రమాణీకరణ యుపిఐ పరిధి విదేశాలలో కూడా నిరంతరం పెరుగుతుండడం విశేషం. అనేక దేశాలు ఈ చెల్లింపు విధానాన్ని అవలంబిస్తున్నాయి. ఇప్పుడు దీనికి త్వరలో శ్రీలంక పేరు కూడా చేరబోతోంది. భారతదేశంతో పాటు మొత్తం ప్రపంచంలో యుపిఐ ఆధిపత్యం చాలా వేగంగా పెరుగుతోంది. ఈ చెల్లింపు వ్యవస్థ భారతదేశంలో గొప్ప విజయాన్ని సాధించిన తర్వాత, ఇప్పుడు పొరుగు దేశం శ్రీలంక కూడా దీనిని అనుసరించబోతోంది. భారతీయ తమిళులు శ్రీలంకకు వచ్చి 200 యేళ్లు పూర్తయిన సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ పాల్గొన్నారు. ఇందులో త్వంలో శ్రీలంకలో యుపిఐని ప్రారంభిస్తామని చెప్పారు. రెండు దేశాల మధ్య పెరుగుతున్న కనెక్టివిటీతో మేము అనేక ఇబ్బందులను అధిగమించి ఉజ్వల భవిష్యత్తును నిర్మించుకోగలుగుతామని తెలిపారు. భారత దేశం శ్రీలంకకు కష్టసమయాల్లో సహాయం చేసిందని, దేశ ఆర్థిక వ్యవస్థను మెరుగుపరచడానికి భారతదేశం 4 బిలియన్ డాలర్ల ప్యాకేజీని ప్రకటించింది. కష్టకాలంలో శ్రీలంకకు ఆర్థిక సాయం అందించిన తొలి దేశం భారతే అని నిర్మలా అన్నారు. భారతదేశంలో యునిఫైడ్ పేమెంట్ ఇంటర్‌ఫేస్ వినియోగం గత కొన్ని సంవత్సరాలుగా వేగంగా పెరిగింది. దీని తర్వాత అనేక ఇతర దేశాలు కూడా ఈ డిజిటల్ చెల్లింపు సాంకేతికతపై తమ ఆసక్తిని చూపించాయి. శ్రీలంకతో పాటు ఫ్రాన్స్, యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్, సింగపూర్, థాయ్‌లాండ్, వియత్నాం వంటి దేశాలు కూడా ఈ టెక్నాలజీని ఆమోదించాయి. ఫిబ్రవరి 2023లో, ఈ చెల్లింపు వ్యవస్థకు సంబంధించిన ఒప్పందంపై సింగపూర్ సంతకం చేసింది. దీని తర్వాత ఇప్పుడు మీరు సింగపూర్ నుంచి భారతదేశానికి క్యూఆర్ కోడ్, మొబైల్ నంబర్ ద్వారా మాత్రమే డబ్బు లావాదేవీలు చేయవచ్చు.




## వాడని ఫోన్ నంబరు 3 నెలల తర్వాతే వేరొకరికి: ట్రాయ్

**న్యూఢిల్లీ, నవంబరు 3:** డీయాక్టివేట్, రద్దు చేసుకున్న మొబైల్ నంబర్లను కనీసం 90 రోజుల తర్వాతే వేరొకరికి కేటాయిస్తామని టెలికం నియంత్రణ సంస్థ ట్రాయ్ సుప్రీంకోర్టుకు తెలిపింది. వ్యక్తుల డేటా గోప్యతను దృష్టిలో పెట్టుకుని కొత్త వ్యక్తులకు నంబర్‌ను కేటాయించే విషయంలో ఈ జాగ్రత్తలు తీసుకుంటున్నట్లు వెల్లడించింది. రద్దైన డీయాక్టివేట్ అయిన నంబర్ల విషయంలో సుప్రీంకోర్టులో దాఖలైన ఓ పిటిషన్‌పై ఈ మేరకు సమాధానం ఇచ్చింది. చాలా మంది తమ ఫోన్ నంబర్లను వినియోగించకుండా వదిలేస్తుంటారు. దీంతో అవి కొన్నాళ్లకు డీయాక్టివేట్ అయిపోతాయి. మరికొందరు ఎక్కువ నంబర్లు ఉన్నప్పుడు నంబర్లను రద్దు చేసుకుంటూ ఉంటారు. ఇలా రద్దైన నంబర్లు కొన్నాళ్ల తర్వాత వేరొకరికి కేటాయిస్తారు. ఇలా చేయడం వల్ల ఆ నంబర్ వాడిన వ్యక్తి డేటా దుర్వినియోగానికి గురయ్యే అవకాశం ఉందంటూ 2021లో సుప్రీంకోర్టులో ఓ రిట్ పిటిషన్ దాఖలైంది. వాట్సప్ అకౌంట్ ఇన్ఫర్మేషన్ సహా వ్యక్తుల పర్సనల్ డేటా ప్రమాదంలో పడే అవకాశం ఉందని పిటిషనర్ పేర్కొన్నారు. ఫోన్ నంబర్ల రీసైక్లింగ్‌పై జస్టిస్ సంజీవ్ ఖన్నా, జస్టిస్ ఎస్వీఎన్ భట్టితో కూడిన ధర్మాసనం విచారణ చేపట్టింది. దీనిపై ట్రాయ్ తన స్పందనను తెలియచేసింది. మునుపటి చందాదారుడి గోప్యతకు భంగం వాటిల్లకుండా ఉండేందుకే 90 రోజుల వ్యవధిని పాటిస్తున్నామని ట్రాయ్ తెలియచేసింది. సబ్‌స్క్రైబర్లు సైతం తన స్పందనను కోర్టుకు తెలియచేసింది. ఇలాంటి సందర్భాల్లో డేటా దుర్వినియోగం కాకుండా చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపింది. అకౌంట్ ఇన్-యాక్టివిటీని తాము పరిశీలిస్తామని, ఒకవేళ 45 రోజుల కంటే ఎక్కువ రోజుల పాటు ఇన్-యాక్టివ్ మోడల్‌లో ఉండి, ఆ తర్వాత కొత్త డివైజ్‌లో యాక్టివేట్ అయితే అందులోని డేటా మొత్తం ఆటోమేటిక్‌గా తొలగిపోతుందని వాట్సప్ పేర్కొంది. దీని వల్ల వ్యక్తుల డేటా అక్రమార్కుల చేతిలో దుర్వినియోగం కాకుండా ఉంటుందని తెలిపింది.



## ఇఎస్ఎఫ్ స్మాల్‌ఫైనాన్స్ బ్యాంకు ఐపిఒ షురూ

**ముంబై, నవంబరు 3:** ఇఎస్ఎఫ్ స్మాల్‌ఫైనాన్స్ బ్యాంకు ఐపిఒ శుక్రవారం సబ్‌స్క్రిప్షన్ కోసం ఓపెన్ అయింది. ఈ ఐపిఒ నవంబరు 7 మంగళవారంతో ముగుస్తుంది. ఇఎస్ఎఫ్ స్మాల్ ఫైనాన్స్ బ్యాంకు ఐపిఒ ప్రైస్ బ్యాండ్ ముఖ విలువ కలిగిన ఒక్కో ఈక్విటీ షేరు ప్రైస్‌ను రూ.57నుంచి రూ.60 వరకు నిర్ణయించారు. ఇఎస్ఎఫ్ స్మాల్‌ఫైనాన్స్ బ్యాంకు లాట్ పరిమాణం 250 ఈక్విటీ షేర్లుగా ఉన్నాయి. ఇఎఫ్ఎఫ్ స్మాల్‌ఫైనాన్స్ బ్యాంకు ఐపిఒ ఇష్యూలో 50శాతం కంటేఎక్కువ షేర్లను క్వాలిఫైడ్ ఇన్‌స్టిట్యూషనల్ కొనుగోలుదారులకు, నాన్ ఇన్‌స్టిట్యూషనల్ ఇన్వెస్టర్లకు 15శాతం, రిటైల్ పెట్టుబడిదారులకు 35శాతం రిజర్వ్ చేసింది. ఎంప్లాయి రిజర్వ్ పోర్షన్‌లో వేలం వేసిన అర్హులైన ఉద్యోగులకు ఒక్కో ఈక్విటీ షేర్‌కి రూ.5 తగ్గింపు అందిస్తారు. నవంబరు 2, గురువారం ఇఎస్ఎఫ్ స్మాల్‌ఫైనాన్స్ బ్యాంకు ఐపిఒ యాంకర్ పెట్టుబడిదారుల నుంచి రూ.135.15 కోట్లను సేకరించింది. ఒక్కో షేరుకు రూ.60 చొప్పున 2,25,24,998 ఈక్విటీ షేర్లను కేటాయించినట్లు కంపెనీ ఎక్ఛేంజీలకు తెలియచేసింది. బిఎన్‌పి పరిబాస్ ఆర్బిట్రేజ్, కాప్తాల్ మారిషస్, ఫౌండర్స్ కలెక్టివ్ ఫండ్, ఎసిఎం గ్లోబల్ విసిసి ఫండ్, కోటక్ మహీంద్రా లైఫ్ ఇన్సూరెన్స్, ఎడెల్వీస్ టోక్యో లైఫ్ ఇన్సూరెన్స్, ఐసిఐసిఐ ప్రుడెన్షియల్ లైఫ్ ఇన్సూరెన్స్, ఎస్‌బిఐ జనరల్ లైఫ్ ఇన్సూరెన్స్, అనంత కేపిటల్ వెంచర్స్, ఆల్కెమ్, విసిసి యాంకర్ పెట్టుబడిదారులుగా ఉన్నారు. ఇఎస్ఎఫ్ బ్యాంకు ఐపిఒలో కంపెనీ రూ.390.7 కోట్ల విలువైన ఈక్విటీ షేర్లను తాజాగా జారీచేసింది. ముగ్గురు షేర్‌హోల్డర్‌ల ద్వారా రూ.72.3కోట్ల విలువైన ఈక్విటీ షేర్ల ఆఫర్-ఫర్-సేల్ (ఓఎఫ్ఎస్) ఉంటుంది. ఐపిఒ నుంచి రూ.463 కోట్లను సమీకరించాలని కంపెనీ యోచిస్తోంది. ఓఎఫ్ఎస్‌లో ప్రమోటర్ ఇఎస్ఎఫ్ ఫైనాన్షియల్ హోల్డింగ్స్ రూ.49.26 కోట్ల విలువైన షేర్లను విక్రయిస్తాయి. అయితే పిఎన్‌బి మెట్‌లైఫ్ ఇండియా ఇన్సూరెన్స్ కంపెనీ, బజాజ్ అలయన్జ్ లైఫ్ ఇన్సూరెన్స్ కంపెనీ రూ.23.04 కోట్ల విలువైన షేర్లను విక్రయంచనున్నాయి.




# వాణిజ్యం

## లాభాల్లో ముగిసిన స్టాక్ మార్కెట్లు

**ముంబై, నవంబరు 3:** దేశీయ స్టాక్ మార్కెట్లు శుక్రవారం లాభాల్లో ముగిసింది. బిఎస్ఇ సెన్సెక్స్ 282 పాయింట్లు లాభపడి 64,363 పాయింట్ల వద్ద నిలిచింది. నిఫ్టీ కూడా 97 పాయింట్లు పెరిగి 19,230 పాయింట్ల వద్ద నిలిచింది. ముడి చమురు అధిక అస్థిరతను చవిచూడడంతో యుఎస్ డాలర్ ఇండెక్స్, బాండ్ ఈల్డ్‌లు రెండింటిలో లాభాలను పరిమితం చేయడంతో అంతర్జాతీయ మార్కెట్లు కోలుకున్నాయి. యుఎస్ ఫెడ్ నుంచి ఎలాంటి కామెంట్స్ రాకపోయేసరికి డాలర్ ఇండెక్స్, యుఎస్ 10 సంవత్సరాల బాండ్ ఈల్డ్‌లు రెండింటిలో లాభాలను పరిమితం చేయడంతో అంతర్జాతీయమార్కెట్లు కోలుకున్నాయి. యుఎస్ ఫెడ్ నుంచి ఎలాంటి కామెంట్స్ రాకపోయేసరికి డాలర్ ఇండెక్స్, డాలర్ ఇండెక్స్ 106మార్కుల దిగువకు పడిపోయింది. యుఎస్ 10 సంవత్సరాల బాండ్ ఈల్డ్‌లు కూడా 4.70శాతం దిగువకు పడిపోయాయి. మరోవైపు బ్యాంకు ఆఫ్ ఇంగ్లండ్ కూడా వడ్డీరేట్లను మార్చలేదు. బిఎస్ఇ 30 ఇండెక్స్‌లో టైటాన్, టెక్ మహీంద్రా, టాటా మోటార్స్, జెఎస్‌డబ్ల్యూ స్టీల్, ఐసిఐసిఐ బ్యాంకు, ఇన్ఫోసిస్, ఎస్‌బిఐ ఎన్, సన్‌ఫార్మా, ఏసియన్ పెయింట్స్, భారతీ ఎయిర్‌టెల్, యాక్సిస్ బ్యాంకు, హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకు, అల్ట్రాటెక్ సిమెంట్, హిందుస్థాన్ యూనిలీవర్, ఐటిసి, పవర్‌గ్రిడ్, విప్రో వంటి షేర్లు లాభాల్లో ముగిసాయి. మహీంద్రా అండ్ మహీంద్రా, రిలయన్స్, ఎల్అండ్‌టి, మారుతి సుజుకి, కోటక్ మహీంద్రా బ్యాంకు, టిసిఎస్, ఎన్‌టిపిసి, హెచ్‌సిఎల్ టెక్నాలజీ, టాటా స్టీల్, బజాజ్ ఫైనాన్స్, నెస్లే ఇండియా, ఇండస్ ఇండ్ బ్యాంకు, బజాజ్ ఫిన్‌సర్వ్ నష్టాల్లో ముగిసాయి. సెప్టెంబరు త్రైమాసికంలో జొమాటో వరుసగా రెండవ త్రైమాసిక నికర లాభం రూ.36 కోట్ల వద్ద నమోదుచేసింది. అదే సమయంలో ఆదాయం 71శాతం పెరిగి రూ.2,848 కోట్లకు చేరుకుంది. ప్రస్తుతం విస్తృత ఇ-కామర్స్ రంగం అధిక ద్రవ్యోల్బణం, మ్యూట్ డిమాండ్ ఒత్తిడితో కొట్టుమిట్టాడుతోంది. గత యేడాది ఇదే త్రైమాసికంలో జొమాటో రూ.302 కోట్ల నికర నష్టాన్ని నమోదు చేయగా, దాని ఆదాయాలు రూ.1,661 కోట్లుగా ఉన్నాయి. శుక్రవారం జొమాటో 9 శాతానికిపైగా పెరిగి రూ.117లకు చేరుకుంది. రిలయన్స్ రిటైల్ వెంచర్స్ లిమిటెడ్ పూర్తి యాజమాన్యంలోని అనుబంధ సంస్థ అయిన రిలయన్స్ బ్యూటీ అండ్ పర్సనల్ కేర్ లిమిటెడ్‌తో అర విండ్ ఫ్యాషన్స్ షేర్ కొనుగోలు ఒప్పందం (ఎస్‌పిఎ) కుదుర్చుకుంది.



## ఏరోస్పేస్, ఈవీ విడిభాగాల ఉత్పత్తిలోకి రేమండ్

**న్యూఢిల్లీ, నవంబరు 3:** ప్రముఖ టెక్స్‌టైల్ వ్యాపార సంస్థ రేమండ్(గ్రూప్ఏరోస్పేస్, డిఫెన్స్, ఎలక్ట్రిక్ వెహికల్స్ విడి భాగాల వ్యాపారంలోకి అడుగుపెట్టనుంది. మైని ప్రెసిషన్ ప్రొడక్ట్ లిమిటెడ్‌లో 59.25 శాతం వాటాను కొనుగోలు చేయడం ద్వారా ఈ వ్యాపారంలోకి ప్రవేశించనుంది. మొత్తం రూ.682కోట్లతో వాటాను కొనుగోలు చేయనుంది. కొంత రుణం, మరికొంత సొంతనిధులను ఇందుకోసం వినియోగించనుంది. ఈ ఆర్థిక సంవత్సరంలో లావాదేవీని పూర్తి చేయనున్నట్లు రేమండ్ గ్రూప్ స్టాక్ ఎక్ఛేంజీకి సమాచారం ఇచ్చింది. ఎంపిపిఎల్‌లో వాటాల కొనుగోలు ద్వారా రేమండ్ గ్రూప్‌నకు ఉన్న ఇంజినీరింగ్ వ్యాపారాన్ని మరింత బలోపేతం చేయడానికి ఉపయోగపడుతుందని రేమండ్ గ్రూప్ భావిస్తోంది. రేమండ్ గ్రూప్‌నకు చెందిన జెకెప్లయిస్ అండ్ ఇంజినీరింగ్ కంపెనీ అనుబంధ సంస్థ అయిన రింగ్ ప్లస్ ఆక్వాలిమిటెడ్ ద్వారా ఈ కొనుగోలు పూర్తి చేయనుంది. కొనుగోలు పూర్తయ్యాక జెకె ఫైల్స్, ఆర్‌పిఎఎల్, ఎంపిపిఎల్ ఒకే గొడుగు కిందకు తీసుకొచ్చి కొత్త సంస్థను ఏర్పాటుచేయాలని రేమండ్ గ్రూప్ భావిస్తోంది. కొత్తగా ఏర్పాటయ్యే కంపెనీలో రేమండ్‌కు 66.3 శాతం వాటా ఉండనుంది. వేగంగా వృద్ధి చెందుతున్న ఏరోస్పేస్, డిఫెన్స్ ఎలక్ట్రిక్ వాహనాల వంటి వ్యాపార విభాగంలో అవకాశాలను అందిపుచ్చుకోవడానికి వీలు పడుతుంది' అని రేమండ్ గ్రూప్ ఛైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్ హరి సింఘానియా తెలిపారు.

## ఆపిల్‌కు భారత్ కీలక మార్కెట్: టిమ్ కుక్

**న్యూయార్క్ నవంబరు 3:** భారత్ మార్కెట్‌ను ఆపిల్ చాలా కీలకంగా భావిస్తోందని ఆపిల్ సిఇఒ టిమ్‌కుక్ పునరుద్ఘాటించారు. తాము ప్రధానంగా దృష్టిసారించిన మార్కెట్లలో ఇదొకటని తెలిపారు. అతిపెద్ద మార్కెట్ అయిన భారత్‌లో తమ వాటా చాలా తక్కువగా ఉందని వెల్లడించారు. తమ కంపెనీ వృద్ధికి ఇక్కడ చాలా అవకాశాలు ఉన్నట్లు పేర్కొన్నారు. సెప్టెంబరుతో ముగిసిన త్రైమాసికంలో భారత్‌లో ఆపిల్ ఆదాయం రికార్డు స్థాయిలో నమోదైనట్లు టిమ్‌కుక్ తెలిపారు. రెండంకెల వృద్ధి నమోదైనట్లు వెల్లడించారు. భారత్‌లో చాలా మంది మధ్యతరగతి ఆదాయ వర్గంలోకి వస్తున్నారని పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో ఆపిల్ ఉత్పత్తుల విక్రయాలు మెరగవుతున్నాయని తెలిపారు. ముంబై, ఢిల్లీలో రిటైల్ స్టోర్లను తెరచిన విషయాన్ని ఈ సందర్భంగా గుర్తుచేశారు. అవి తమ అంచనాల కంటే మెరుగ్గా పనిచేస్తున్నట్లు తెలిపారు. అయితే ఆరంభంలో లభించినంత స్పందన మాత్రం లేదన్నారు. మరోవైపు చైనాలో నమోదైన వృద్ధితో భారత్‌ను పోల్చలేమని, ప్రాంతాన్ని బట్టి పరిస్థితులు మారతాయన్నారు. సెప్టెంబరుతో ముగిసిన త్రైమాసికంలో ఆపిల్ ఆదాయం 89.5 బిలియన్ డాలర్లుగా నమోదైంది. క్రితం యేడాది నమోదైన 89.5 బిలియన్ డాలర్లతో పోలిస్తే ఒక శాతం క్షీణత కనిపించింది. మరోవైపు భారత్‌లో 2022-23 ఆర్థిక సంవత్సరంలో కంపెనీ ఆదాయం 48శాతం పెరిగి రూ.49,322 కోట్లకు చేరినట్లు బిజినెస్ ఇంటెలిజెన్స్ సంస్థ ఇటీవల వెల్లడించింది. మరోవైపు ఐఫోన్ 17 మోడల్‌ను భారత్‌లో అభివృద్ధి చేయడంతో పాటు ఇక్కడే తయారుచేసే అవకాశాలు ఉన్నట్లు తెలుస్తోంది. వచ్చే సంవత్సరం రెండో అర్ధభాగంలో ఈ ఫోన్ల తయారీని ప్రారంభించేందుకు ఆపిల్‌కు కాంట్రాక్టు తయారీ సంస్థలైన ఫాక్స్‌కాన్, పెగట్రాన్, టాటా గ్రూపు కొనుగోలు చేసిన విస్ట్రాన్ సన్నద్ధమయ్యే అవకాశం ఉందని కూడా వెల్లడించింది.



Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.: No.HSD/337/21-22 **Air Surcharge:** Delhi : 40 Ps.